
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
27-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 357, పేజీలు : 10+4 వెల : 6.50

జోడోయాత్రలో రాహుల్ డూప్: అసోం సిఎం

విజయ్ పొలిటికల్ ఎంట్రీ: త్వరలో కొత్త పార్టీ

5లో

# రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం


శుక్రవారం విజయవాడలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## సంక్షేమ లబ్దిదారులకు రూ.1.82లక్షల కోట్లు

### అమ్మఒడి ఖాతాల్లో రూ.19,617కోట్లు

### సామాజిక న్యాయానికి ప్రతీక అంబేద్కర్ విగ్రహం

### రూ.25లక్షలు వరకు ఆరోగ్యశ్రీ ఉచిత సేవలు

### గణతంత్ర వేడుకలో గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక న్యాయం,సాధికారత, పారదర్శకత,అవినీతిలేని పాలన అందించే దిశలో జాతీయ స్థాయిలో ఏపీ ప్రభుత్వం గుర్తింపును పొందిందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉద్ఘాటించారు. మన సర్వ స్వతంత్రదేశంలో ఏపీ అత్యంత అభివృద్ధిని సాధించిందన్నారు. ప్రజలందరికి గణ తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు,భిన్నత్వంలో ఏకత్వం మనదేశ ప్రత్యేకతన్నారు.ప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాల న్నారు. ఐకమత్యం రాష్ట్రం అభివృద్ధికోసం అంతా పనిచేయాలన్నారు. ఎదురైన అడ్డంకుల్ని అధిగమిస్తూ మన లక్ష్యాల్ని చేరుకోవాలన్నారు.గత కొన్నేళ్ళుగా రాష్ట్రం ఒడిదుడుకులను ఎదుర్కొంది. ఆ సమయంలో ధైర్యంగా నిలిచిన అందరికి అభినందనలన్నారు.అన్ని పరిస్థితులను అధిగమించి ఏపీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుందన్నారు. సంక్షేమ పథకాలు అమలులో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందన్నారు.కులమత ప్రాంతాలకు అతీతంగా రాజకీయ వివక్షతకు తావులేకుండా తమ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం అందుతుందన్నారు.రాష్ట్రంలో కేవలం 46 నెలల వ్యవధిలో గ్రామీణ స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు.గ్రామాలన్ని అభ్యున్నతి బాటలో నడుస్తున్నాయన్నారు.తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి సాధించిందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో భారత 75వ గణతంత్ర ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వేడుకగా నిర్వహించింది.ఈ కార్యక్రమాలకు ముందస్తుగా హాజరైన సీఎం జగన్‌కు అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికింది.తరువాత రాజ్‌భవన్ నుంచి నేరుగా ఉత్సవ ప్రాంగణానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కెవి రాజేంద్రనాథ్,ఇతర ఉన్నతాధికారులు జిల్లా కలెక్టరు ఢిల్లీరావు, విజయవాడ పోలీసు కమిషనర్ కాంతి రాణా తాతా, ప్రోటో కాల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యరెడ్డి పలువురు మంత్రులు,ఇతర ప్రముఖులతో కలిసి ఘన స్వాగతం పలికి గణతంత్ర ఉత్సవ వేదికపైకి తీసుకుని వచ్చారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్ని భారత జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి ఆయనకు సహకారంగా నిలిచారు.ముఖ్యమంత్రి జగన్‌తో సహా జాతీయపతకానికి వందనం తెలిపారు.జాతీయ గీతాలాపన చేసారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఉత్సవాలు జరిగే మైదానంలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాల ప్రదర్శన జరిగింది.పత్యేక పుష్పాలంకృత వాహనంలో గవర్నర్ ప్రత్యేక వాహనంలో పోలీసు పెరేడ్‌ను పరిశీలించారు. ఇండియన్ ఆర్మీ,.ఎన్‌సీసీ, తమిళనాడు స్పెషల్‌పోర్సు, గిరిజన,ఇండియన్ రెడ్‌క్రాస్ నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.సీఎం జగన్, ఆయన సతీమణ గ్యాలరీలో ఉండి ఈ కార్యక్రమాలను తిలికించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో నవరత్నాలు ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయన్నారు.పేద,మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను ≫2


శుక్రవారం ఢిల్లీలో జరిగిన 75వ గణతంత్రవేడుకల్లో పాల్గొన్న రాష్టపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ప్రధాని మోడీ

## కర్తవ్యపథ్‌లో గణతంత్ర వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్

**న్యూఢిల్లీ,జనవరి 26:** భారత రిపబ్లిక్ డే వేడుకలు శుక్రవారం దేశమంతా ఘనంగా జరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర ఉత్సవం అంబరాన్నంటింది. కర్తవ్యపథ్‌లో దేశ ప్రథమ మహిళ ద్రౌపదీ ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకలో ఫ్రాన్స్‌అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు తదితరులు హాజరయ్యారు. ఈ ఉదయం జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని మోడీ సందర్శించడంతో ఈ వేడుకలు ప్రారంభ మయ్యాయి. ఆ తరువాత రాష్టపతి ద్రౌపతిముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో రాష్టపతి మళ్లీ ఈ బగ్గీని వినియోగించారు.ఈ తర్వాత శకటాల ప్రదర్శన ప్రారంభమైంది.పరేడ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈసారి జాతీయ మహిళాశక్తితోపాటు ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబేచేలా వేడుకలు నిర్వహించారు.'అవాహన్'తో పరేడ్‌ను మొదలు పెట్టారు.ఇందులో 100 మంది మహిళలు భారతీయ సం గీతాన్ని వినిపించారు.అందులో సంప్రదాయ బ్యాండ్‌కుబదులు శంఖ, నాదస్వరం,నగారాతో ప్రదర్శన ఇచ్చారు.



## అనర్హత పిటిషన్లపై సమాధానం 29లోగా ఇవ్వాలి

### స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** అనర్హత పిటిషన్లపై సమాధానం ఇవ్వడానికి వైకాంగ్రెస్ బహిష్కృత ఎంఎల్‌ఏలు అడిగిన 30 రోజులు గడువు ఇచ్చేందుకు ఏపీ శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారాం నిరాకరించారు.ఈ నెల 29న వారు కచ్చితంగా విచారణకు రావాలని ఆదేశించారు.ఆ మేరకు ఆయన ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖరరెడ్డిలకు నోటీసులు జారీ చేసారు. ఇప్పటికే ఈ ఎంఎల్‌ఏలు తమకు న్యాయసూత్రాలను అనుసరించి నెల నుంచి రెండునెలల గడువు ఇవ్వాలని లేఖ రూపంగా కోరారు. తమకు పంపిన ≫2

## ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీలకు మద్దతు వద్దు

### వైఎస్‌ఆర్‌కు జగన్‌కు ఎంతో తేడా

### ఎన్ని రాజధానులున్నాయో తెలియని దుస్థితి

### గణతంత్రవేడుకల ప్రసంగంలో షర్మిల


శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వైఎస్ షర్మిల

**విజయవాడ,జనవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి:**అన్ని వర్గాల వారి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆయన భారీ విగ్రహాలు పెడితే పేదల ఆకలి తీరదని చెప్పారు.విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జాతీయ పతకాన్ని ఆమె ఆవిష్కరించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైకాపా నేతలు చేస్తున్న విమర్శల పై స్పందించారు.కపట ప్రేమ చూపేవారికి తగిన బుద్ది చెప్పాలన్నారు.రాష్ట్రంలో దళితులపై దాడులు వంద శాతం పెరిగి పోయాయి. దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసినవారిని పక్కన పెట్టుకుంటున్నారు.అంబేద్కర్ గురించి గొప్పగా చెప్పడం కాదు..ఆయన ఆశయాలను అమలు చేయాలి. కొందరు నియంతల్లా మారి రాజ్యంగాన్ని కాలరాస్తున్నారు.ఎస్సీ,ఎస్టీ నిధులు దారి మళ్లించి సొంత అవసరాలకు వాడారు.దళితులపై కపట ప్రేమ చూపేవారికి తగిన బుద్ది చెప్పాలి.ప్రాంతీయ పార్టీలు బడుగు, బలహీ నవర్గాలను సమానంగా చూడటం లేదు.75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీకి ≫2

## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### అంబేద్కర్ స్ఫూర్తితో మరింతముందుకు

### సిఎంవో వద్ద జరిగిన రిపబ్లిక్‌డే వేడుకల్లో సిఎం జగన్



**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందని ఆం ధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు నడిపిస్తున్నట్లు వివరించారు. స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ ఆయన 206అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేసుకున్నామన్నారు.ఆయన రాష్ట్ర ప్రజలకు భారత గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'ఎక్స్'(ట్విటరు) వేదికగాను,ప్రత్యేక సమాచార పత్రంలోను అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పేదవారికి సొంత ఇంటిని కల్పిస్తున్నామన్నారు.మహిళా సాధికారత,ప్రతి ఒక్కరికి విద్య,ఉద్యోగ,ఉపాధిని కల్పించేందుకు పథకాలను అమలు చేస్తున్నామన్నారు.,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ప్రాణవాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు.అది ముమ్మాటికి నిజమన్నారు. మన స్వేచ్ఛాను,రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం చట్టప్రకారం నడుచుకుంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజాస్వామ్యం ప్రకారం వ్యవస్థలు నడుచుకోవాలన్నారు.రాష్ట్ర విభజన గాయాలు మానాలన్నా,అలాంటి గాయాలు మరల తగలకూడదన్నా, రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు సమన్యాయం జరగాలన్నారు. అందుకే వికేంద్రకరణే సరైనదని నిర్ణయించామన్నారు. పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను ఏర్పాటు చేస్తామన్నారు.అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందనా న్నారు.ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజలవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు. అవినీతి లేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. మూడున్నరేళ్లకు ≫2

## వచ్చే 17న జిఎస్‌ఎల్‌వి-ఎఫ్14 ప్రయోగం


శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

### ఈ యేడాది మొత్తం షార్‌లో గగన్‌యాన్ పరిశోధనలు

### రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి ఎస్‌ఎస్‌ఎల్‌వి ప్రయోగం

### శ్రీహరికోటలో మూడవ ప్రయోగ వేదికకు ముమ్మర ప్రయత్నాలు

### షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఫిబ్రవరి 17న జిఎస్‌ఎల్‌వి-ఎఫ్14 రాకెట్‌ను ప్రయోగిస్తున్నట్లు షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన షార్‌లోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సిఐఎస్‌ఎఫ్ దళాలచే గౌరవ వందనం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీహరికోటలో జరుగుతున్న వివిధ అంతరిక్ష కార్యక్రమాల గురించి వివరించారు. ఆ తర్వాత మీడియాతోను మాట్లాడారు. ఫిబ్రవరిలో జరిగే జిఎస్‌ఎల్‌వి-ఎఫ్14 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం ఉంటుందన్నారు. ఈ ఏడాది కనీసం 10 రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గతంలో ప్రకటించినట్లుగా 2024లో గగన్‌యాన్ నామ సంవత్సరంగా వివిధ పరీక్షలు, పరిశోధనలు విరివిగా చేస్తున్నామన్నారు. ప్రైవేటుస్టార్టప్‌లను ఎక్కువగా ఆహ్వానిస్తున్నామని, అందులో భాగంగా షార్ నుంచి అగ్నికుల్ ప్రయోగం త్వరంలోనే ఉంటుందన్నారు. స్కై రూట్ సంస్థ ఇప్పటికే తొలి ప్రైవేటు ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి జరిపి ఉందని, ఆ సంస్థ మరో రాకెట్‌ను కూడా ఇక్కడి ≫2

## వచ్చేది 'జనసేన-టిడిపి' ప్రభుత్వమే

### పొత్తుల్లో ఒక మాట అటుఇటైనా ముందుకు వెళ్దాం

### రాజోలు, రాజానగరం అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు

### దళితులపై దాష్టీకాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన సిఎం జగన్

### రిపబ్లిక్ డే వేడుకల్లో పవన్



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న రోజుల్లో ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సరే., సార్వత్రిక ఎన్నికల తర్వాత జగన్ నడిపించే ఈ ప్రభుత్వం కనబడకూడదని, జగన్ విధానాలు, ధోరణి ప్రజల్ని ఇబ్బందిపెడుతున్నాయని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, శాంతిభద్రతలకు విఘాతం కల్గించారన్నారు. కనీసం విమర్శను కూడా స్వీకరించలేని వ్యక్తి అని అన్నారు. రిపబ్లిక్ వేడుక పురస్కరించుకుని రాజోలు, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేనపార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతున్నట్టు ఆయన ప్రకటించారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో రిపబ్లిక్ వేడకల్లో పవన్ కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనసేన నాయకులు, కార్యకర్తలనుద్దేశించి పవన్ ఆసక్తికర ప్రసంగం చేశారు.. ప్రజాస్వామ్యంలో అభిప్రాయం చెప్పే హక్కు ప్రతిఒక్కరికీ ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వంలో మాట్లాడకూడదు అంటారన్నారు. తిట్లు భరించటం, విమర్శలను స్వీకరించగలగటం నాయకుడి లక్షణం అన్నారు.ఇది రాజరికం కాదని ప్రజాస్వామ్యమన్నారు. జగన్ స్వామం అసలే కాదన్నారు. దాష్టీకం మితిమీరితే ప్రజలు ఎదురుతిరుగుతారని వినాలి, భరించాలి అని అన్నారు. పద్ధతులను మార్చుకోమని ప్రజలు చెబితే విని మార్చుకోవాలన్నారు.

**దళితుడిని చంపి డోర్‌డెలివరీ చేసిన వారిని ఊరేగిస్తారు:** ఒక్క ప్రెస్‌మీట్ పెట్టలేని వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అని అన్నారు. సగటు మహిళ ఒకరు సిఎంను కలవటానికి వస్తే.. నిరసనకారులతో కలిపి అరెరస్టు చేసి హత్యాయత్నం కేసు పెటేశారన్నారు. ఈ ప్రభుత్వంలో జరిగే దాష్టీకాలు ఎలా ఉంటాయంటే.ఒకవైపు అంబేద్కర్ విగ్రహం పెడతారని, మరోవైపు దళిత వ్యక్తి చంపి ఇంటికి ప్యాక్ చేసిన వ్యక్తిని ఊరేగిస్తారన్నారు. చేతలకి మాటలకు పొంతనే ఉండదన్నారు.ఈ ప్రభుత్వంలో దళితులకు సంబంధించిన 23 పథకాలను తీసేశారని అన్నారు. అంబేద్కర్ విగ్రమం పెట్టి దళితుల పథకాలు తీసేయటం వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నించారు.. డాక్టర్ సుధాకర్ కోవిడ్ సమయంలో మాస్కులు లేవని చెప్పినందుకు పిచ్చోడిని చేసి చంపేశారన్నారు. దేశంలోనే దళితులపై అత్యధిక దాడులు జరిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. మద్యపాన నిషేధాన్ని విధిస్తామని అధికారంలోకి వచ్చిన వ్యక్తి మద్యం వ్యాపారి అయిపోయారన్నారు.

**ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి.. అర్థం చేసుకోవాలి:** నిన్న మండపేట నియోజకవర్గం నుంచి కొంతమంది నాయకులు వచ్చి తనను కలిశారని, పొత్తు ధర్మ పాటించకుండా చంద్రబాబు మండపేట అసెంబ్లీసీటును ప్రకటించేశారని బాధపడ్డారన్నార. వారి మాటలతో నేనుఏకీభవించి, ఇలా జరిగి ఉండకూడదని క్షమాపణలు చెప్పానన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, మూడు సార్లుసిఎంగా చేసిననాయకుడు చంద్రబాబు అని అన్నారు. ≫2

## బిజెపితో మళ్లీ నితీష్ టైఅప్

### 28న ముఖ్యమంత్రిగా ప్రమాణం

### బిజెపికి ఇద్దరు డిప్యూటీ సిఎంలు



**పాట్నా, జనవరి 26:** బీహార్‌లో రాజకీయాలు మళ్లీ మారాయి. హటాత్తుగా బిజెపినుంచి వైదొలిగిన బీహార్ సీఎం నితీష్‌కుమార్‌మళ్లీ బిజెపితో చేతులు కలిపి ఏడోసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణంచేయనున్నారు. ఈసారి ఇద్దరు డిప్యూటి సిఎంలకు ఛాన్స్ ఇస్తున్నారు. జెడియు రాజకీయాల పరంగాచూస్తే చిరత్ర విచిత్రంగా మారుతున్నాయి. బిజెపి తనను అవమానిస్తోందంటూ, ముఖ్యమంత్రిగా కేవలం బొమ్మగానే ఉన్నట్లు భావించిన నితీష్ హటాత్తుగా ఆర్జెడితో చేతులు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసారు. ఈసారి కూడా అలాగే ఎలాంటి ఓటింగ్ ఉండదు, ఎలాంటిఎన్నికలు ఉండవు నేరుగా ప్రమాణ స్వీకారంచేయడం మాత్రమేమిగిలి ఉంది. ఈపరిణామాలు ఇండియా కూటమికి భారీ షాక్‌నిచ్చాయి. అసలు కూటమి ఏర్పాటుకు మూల కారకుడు కూడా నితీష్‌కుమార్, ఆయనే స్వయంగా అందరు నాయకులతో కలిసి పర్యటనలుచేసి మంతనాలు జరిపారు. చివరకు ఇండియా కూటమి ఏర్పాటయి సీట్ల పంపకాలవద్దనే ఎవరికివారుగా వ్యవహరించారు. ఈలోపే హటాత్తుగా నితీష్‌కుమార్ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఓవైపు బెంగాల్ దీదీ మమతా బెనర్జీ ఒంటరిగానే వెళతామని చెప్పింది. అలాగే పంజాబ్‌లో ఆప్‌కూడా అదే తీరును ప్రకటించింది. కానీ బీహార్‌లో నితీష్‌కుమార్ మాత్రం ఒక్కసారిగా రాజకీయాలనే తిప్పేసారు. ఆదివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ జెడియు సీఎంగా ప్రమాణం చేయించనున్నారు. అలాగే బిజెపికి ఈసారి ఇద్దరు డిపూనయటి ముఖ్యమంత్రులను కేటాయించారు. అసెంబ్లీ రద్దుకాకుండా, వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగుతున్నప్పటికీ హటాత్తుగా ఈపరిణామాలు ఎవ్వరికీ అంతుబట్టకుండా జరిగిపోయాయి.ఎంపి ఎమ్మెల్యేలు ఉభయులు సమావేశం అయి డీల్‌ను ముగించేసారు. నితీష్‌కుమార్ గవర్నర్ అర్లేకర్‌ను ఈ సాయంత్రమే కలుస్తారు. ఎట్‌హోం ప్రాతిపదికన గవర్నర్ అర్లేకర్ రాజ్‌భవన్‌లో ≫2







శుక్రవారం గణతంత్ర వేడుకల్లో సాయుధ దళాల వందనం స్వీకరిస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, చిత్రంలో సీఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, పెరేడ్‌ను తిలకిస్తున్న సీఎం జగన్, అధికారులు

# రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం

≫ నెరవేరుస్తున్నామన్నారు. డీబీటీ ద్వారా ఇప్పటి వరకు రూ.1.82లక్షల కోట్లను ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల సౌలభ్యం కోసం 10,641 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రూ.3,177 కోట్ల వ్యయంతో నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టిందన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో పనిచేస్తోందన్నారు. విద్య, వైద్య, ఆరోగ్య, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31లక్షల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేసామన్నారు. మొదటి విడతలో 15లక్షలకుపైగా ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. రెండో దశలో పేదలకు ఇళ్ళు అందించే కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులందరికి పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పేదలకు ఇళ్ళపథకంలో భాగంగా రూ.28,084 కోట్లను ఇళ్ళ నిర్మాణం కోసం వెచ్చించామన్నారు. రూ.23,535 కోట్ల విలువైన భూమిని పేదలకు అందించామన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.లక్ష కోట్లకుపైగా 7కోట్ల మందికి పైగా అందించామన్నారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పాస్‌పోర్టుగా ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఇప్పటి వరకు రూ.34,619 కోట్ల వ్యయం చేసిందన్నారు. మనబడి నాడు-నేడు కింద కొత్తగా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించామన్నారు. రాష్ట్రం పెట్టుబడిదారులకు, పర్యాటకులకు అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా ఉండబోతుందన్నారు. భారత రాజ్యాంగకర్త డా.బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డున ఏర్పాటు చేశామన్నారు. జగనన్న అమ్మఒడి పథకం ద్వారా సుమారు 46లక్షలమందికిపైగా తల్లులకు ప్రయోజనం కలిగించామన్నారు. ఈ పథకం ద్వారా1వ తరగతి నుంచి ఇంటర్ చదువుకునే విద్యార్థులున్న తల్లులకు ఏడాది రూ.15వేల చొప్పున రూ.19,617కోట్లు నేరుగా అమ్మఒడి ఖాతాల్లో వేసామన్నారు. మనబడి..నాడు-నేడు కార్యక్రమంలో 45వేల పాఠశాలలు, 471 జూనియర్ కళాశాలలు, 151 డిగ్రీ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లువివరించారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, 55607 అంగన్‌వాడీల అభివృద్ధికి మూడు విడతల్లో రూ.17,805 కోట్లు కేటాయించామన్నారు. కొత్తగా 17వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఐదు వైద్యకళాశాలల్లో తరగతులు జరుగుతున్నాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం మరో ఐదు కళాశాలల్లో తరగతులు ఆరంభమవుతాయన్నారు. సంక్షేమం అందరికి అందాలన్న ఉద్దేశంతో గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జగనన్న విద్యాకానుక ద్వారా విద్యార్థులకు రూ.3700లు ఖరీదు చేసే విద్యాకిట్‌ను ఇస్తున్నామన్నారు. రైతు భరోసా కార్యక్రమం కింద గతంలో ఎన్నడులేని రీతిలో రైతులకు ఏడాదికి రూ.13,500లు పెట్టుబడి సహాయంగా అందజేయడంతో పాటుగా, ఈ వసతిని కౌలు రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. జలయజ్ఞం కార్యక్రమంలో ద్వారా పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. 7.2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు. మూలలంక, మచిలీపట్టణం, రామయపట్టణం పోర్టుల నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానున్నదని తెలిపారు. స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా సందేశాత్మక దిశ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టపరిధిలో పోటు చేసుకునే నేరాలను 21రోజుల లోపు విచారించి, దర్యాప్తు చేసి, శిక్షను విధించడం జరుగుతుందన్నారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వచ్చే అశ్లీలాలపైన కేసుల నమోదవుతాయన్నారు. బాలికలపై జరిగే నేరాల విషయంలోనో పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. విభిన్నజాతులు, భాషలు సంస్కృతులు కలిగిన 1.3బిలియనుల మందిని ఐక్యంగా నిలిపిందన్నారు. పటిష్టమైన రాజ్యాంగం, తనదనగుణంగా సార్వభౌమం ఏర్పర్చాయన్నారు. ఇంతటి ఆదర్శనీయ ప్రజాస్వామిక దేశమైనందునే భారత్ ప్రపంచదేశాలకు ఆదర్శనీయంగా నిలిచిందన్నారు. ప్రతిమనిషి రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులను, స్వేచ్ఛగా వినియోగించుకునే అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మన రాష్ట్రం జాతీయ స్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. ఇతర రాష్ట్రాలను ఆదర్శంగా మన రాష్ట్రం నిలుస్తోందన్నారు. వైఎస్సార్ నవశకం ద్వారా వలంటీర్లతో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దేశచరిత్రలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మాతృభాషకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. తెలుగును పాఠశాల విద్యలో గుణాత్మకంగా మంచి గుర్తింపును ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సార్ క్లినిక్‌లు ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని 138 ఆసుపత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నామన్నారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్యసురక్ష, ఆరోగ్యఆసరా కార్యక్రమాలతో అనుషాంగికతలను సాధించిందన్నారు. వ్యవసాయరంగంలో అనుష్యా అభివృద్ధి చేసిమనీ, ధాన్యం కొనుగోళ్లు చేపట్టామని తెలిపారు. భారీగా వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించామన్నారు. 104,108 సంచార వాహనాలను అధికంగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. పెన్షనర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దాదాపు 66లక్షల మందికి పెన్షన్ కానుకను ఇస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా పలు రంగాల్లో ప్రతిభావంతులకు, ఉద్యోగులకు, పోలీసులకు, ఇతర శాఖ అధికారులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సత్కరించారు. ఈ ఉత్సవాల్లో శాసనమండలి స్పీకరు మోషేనరాజు, శాసనసభ స్పీకరు తమ్మినేని సీతారామ్ పాల్గొన్నారు. రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ప్రదర్శించిన శకటాలలో పాఠశాల విద్యాశాఖ, వైద్యఆరోగ్యశాఖ(ఆరోగ్యశ్రీ) సచివాలయశాఖ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అజయ్‌జైన్, వైశ్రీలక్ష్మి, ప్రవీణ్ ప్రకాశ్‌లు ఈ బహుమతులు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

≫ పైగా పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. బ్రిటిష్ సామ్రాజ్య వాద శక్తులకు వ్యతిరేకంగా భారతదేశం చేసిన అద్భుతమైన పోరాటంలో నాయకత్వం వహిం చిన మన పూర్వీకులు, నాయకులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశాన్ని ఏడు దశాబ్దాల కుపైగా ప్రగతిపథంలో ముందుకు నడిపే దిశలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉపకరిస్తోం దన్నారు. ఇప్పటికి రాజ్యాంగం మనకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు. పేదరికం లేని ఒక వ్యవస్థను నిర్మించే క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పేదలకు నాణ్యమైన ఆహారంతో పాటు వారికి మంచి ఆర్థిక చేయూతతో పాటుగా సొంత ఇంటి సదుపాయాన్ని కల్పిస్తోందన్నారు. పేదల విద్యార్థులకు అత్యున్నత విద్యను అందిస్తోం దన్నారు. వైద్యరంగంలో వినూత్న మార్పులు చేస్తోందన్నారు. పేదవారికి ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తరించిం దన్నారు. ఆరోగ్యఆసరా ద్వారా దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తోందన్నారు. గ్రామ సచివాలయాల్లో 560లకుపైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు. ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు. ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు. ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు. మేనిఫెస్టోను తాము బైబిల్, ఖురాన్, గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు కృషి అపూర్వమన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు. సేవలను విస్తృతం చేసామన్నారు. రూ.1000నుంచి ఆరోగ్యశ్రీ సేవలు వర్తించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను రూ.25లక్షల వరకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. జగనన్నఆరోగ్య సురక్ష మంచి ఫలితాలను సాధిస్తున్నాయన్నారు. ఒక అడుగు ముందుకు వేసి, దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మ పురస్కారాలను అందుకున్న రాష్ట్రంలో వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి సీఎం జగన్ అభినందనలు తెలిపారు. విజయవాడలో జరిగిన గణతంత్ర దినోత్సవాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్న సందర్భంలో రాష్ట్రాభివృద్ధిని వివరించే ప్రత్యేక శకటాలను తిలకించారు. ఉత్సవాలు ఆద్యంతం ఆయన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న అధికారులను అభినందించారు.

# ప్రత్యేక హోదా ఇవ్వని పార్టీలకు మద్దతు వద్దు

≫ ప్రత్యేకహోదా ఇవ్వని పార్టీలకు మద్దతు తెలపబోమని ప్రజలు ప్రమాణం చేయాలి. ఎవరూ కితాబు ఇవ్వకపోతే నా విలువ ఎక్కువ కాదు.. తక్కువా కాదు. నేను వైఎస్ఆర్ కుమార్తెను అయినప్పుడు వైఎస్ షర్మిల కాకుండా ఎలా ఉంటాను. నా కుమారుడికి వైఎస్ షర్మిల కాకుండా ఎలా ఉంటాను. నాకుమారుడికి వైఎస్ రాజా రెడ్డి అను పేరు పెట్టుకున్నా నాకు చాలా దగ్గర మనిషి కొండా రాఘవరెడ్డి కూడా నేను అడిగి పాదయాత్ర చేశానని మాట్లాడారు. మీ ఆరోపణలు నిజం కాదని నేను ప్రమాణం చేయగలను. మీరు చేయగలరా.. అక్రమంగా సంపాదించు కోవడానికి నాభర్తతో జగన్ వద్దకు వెళ్లానని అభాండాలు వేస్తున్నారు. ఇవాళ్టి వరకూ ఏదీ ఆశించి నా అన్న వద్దకు వెళ్లలేదు. దానికి సాక్ష్యం మా అమ్మే. మీకు దమ్ముంటే మా అమ్మను అడగండి అని షర్మిల వ్యాఖ్యానించారు. వైఎస్సార్ కి జగన్ కి ఆకాశం, భూమికి ఉన్నత తేడా ఉంది. వైఎస్సార్ హయాంలో రైతు రారాజు ఎన్నో పథకాలు పెట్టాడు. ఇప్పుడు జగన్ అన్న హయాంలో వ్యవసాయం అంటే దండుగ. పంట వేసుకోవడం దండుగ అన్నట్లు తయారయ్యింది. ప్రభుత్వం ఉచితంగా చదివిస్తుంది అని వైఎస్సార్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పెట్టారు. ఇపునపడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పత్తాకు లేదు. ఆంధ్రలో 19 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఉద్యోగాలు లేక రోడ్లపై తిరుగుతున్నారు. ఇక ప్రత్యేక హోదాపై బాబు, జగన్ అన్న మాట్లాడింది లేదు. బీజేపి తో దోస్తీ కోసం బాబు, జగన్ అన్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టారు. హోదా గురించి రాగం పాడి, నిరాహార దీక్షలు చేసినా వాళ్ళు బీజేపీ కి బానిసగా మారారు. 25 మంది ఎంపీలు ఇస్తే హోదా తెస్తా అన్నారు. నిజమే అనుకొని అధికారం ఇస్తే ఒక్కరోజు హోదా పై మాట్లాడింది లేదు. హోదా కాదు కదా కనీసం ప్రత్యేక ప్యాకేజీ కూడా లేదు. ఒకరు ఒక రాజధాని, మరొకరు మూడు రాజధానులు. ఇప్పుడు మనకు ఎన్ని రాజధానులు ఉన్నాయో అర్థం కాని పరిస్థితి .పోలవరం లేదు హోదా లేదు రాజధాని లేదు ఉన్న వన్నీ అప్పులు కనీసం విజయవాడ కో విశాఖ కో మెట్రో రైల్ కూడా లేదు ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు. ఈ 5 ఏళ్లలో రాష్ట్రానికి ఏం సాధించారు అంటే గుండు సున్నా. స్వలాభం కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. బీజేపీ కి బి టీమ్ లా మారారు ఒక్క సీట్ లేని బీజేపీ రాష్ట్రాన్ని శాసిస్తుంది. వీళ్ళు బానిసలు కాదు కట్టు బానిసలు. వీళ్ళు బానిసలు అయ్యింది చాలక రాష్ట్ర ప్రజలను బానిసలు చేయాలని చూస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే వీళ్ళతో కాదు. రాష్ట్రంలో కేంద్రం కాంగ్రెస్ అధికారంలో వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. పోలవరం పూర్తి చేయాలి అంటే కాంగ్రెస్ రావాలి హోదా కోసం ఇప్పటికే రాహుల్ గాంధీ తొలి సంతకం హామీ ఇచ్చారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్తాం. పులి కడుపున పులే పుడుతుంది. నేను వైఎస్సార్ రక్తం, ఎవరు అవునన్నా, కాదన్నా నేను వైఎస్ షర్మిలా రెడ్డి, వైఎస్సార్‌ను అభిమానించే వాళ్ళు ఆయన ఆశయాలను కూడా కాపాడాలి. విమర్శ చేయడం నా ఉద్దేశ్యం కాదు. వైఎస్సార్ పాలనకు, జగన్ అన్న గారి పాలనకు చాలా వ్యత్యాసం ఉంది. వైఎస్సార్ జలయజ్ఞం పై ఎంతో దృష్టి పెట్టారు. వైఎస్సార్ కాలంలో బడ్జెట్‌లో దాదాపు 15 శాతం నిధులు కేటాయించారు. అందుకే ఆనాడు ప్రాజెక్ట్ లు నిజ రూపం దాల్చాయి వైఎస్సార్ హయాంలో పోలవరం పనులు 32 శాతం పనులు పూరినత చేశారు. రైట్ కెనాల్ మొత్తం పూర్తి చేశారు. 5 వేలకోట్లు ఖర్చు చేశారు. వైఎస్సార్ మరణం తర్వాత ప్రాజెక్ట్ పక్కన పడింది. చంద్రబాబు వచ్చినా జగన్ అన్న గారు వచ్చినా ప్రాజెక్ట్ ముందుకు కదలలేదు .వైఎస్సార్ 17శాతం నిధులు కేటాయిస్తే జగన్ అన్న గారు కేవలం 2.5శాతం ఖర్చు పెట్టారు. వైఎస్సార్ పాలనకు, జగన్ అన్న పాలనకు పొంతనా లేదు. పోలికా లేదు కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీయస్‌సియస్ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డిఈ ఘనసమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నేతలు, గిడుగు రుద్ర రాజు, పల్లం రాజు, కొప్పుల రాజు, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# వచ్చేది 'జనసేన-టిడిపి' ప్రభుత్వమే

≫ ఆయనకు ప్రత్యేక పరిస్థితులు ఉండి ఉంటాయన్నారు. గటుక్కున ఒక మాట అనేలా చేస్తుందన్నారు. అది మనం అర్థం చేసుకోవాలన్నారు.. అయితే క్షేత్రస్థాయి పరిస్థిఉతలు ఉండి ఉంటాయన్నారు.. మొన్నటికి మొన్న లోకేష్ మా నాన్నగారే సిఎం అని మాట్లాడారని, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని నేను పెద్ద మనసుతో స్పందించలేదన్నారు. వాళ్ల పొత్తు ధర్మం మర్చిపోయి మాట్లాడుతున్నారు.. మీరుకూడ మాట్లాడొచ్చు కదా.. అని కొంతమంది మాట్లాడుతున్నారని, పొత్తును ఇబ్బందికి గురిచేసేలా మాట్లాడటం చాలా తేలిక అని.. నిలబెట్టటం చాలా కష్టం అని అన్నారు.

**జగన్ సొంత చెల్లినే వదల్లేదు:** జనసే ఎందుకు సింగిల్‌గా వెళ్లకూడదు అన్న ప్రశ్న కొంతమంది నుంచి తలెత్తిందని, మనం బలాన్ని ఇచ్చేవాళ్లమవుతున్నాం.. తీసుకునేవాళ్ల అవటం లేదని, 53 స్థానాలు తీసుకోవాలి.,70 స్థానాలు తీసుకోవాలని కొంత మంది చెప్పారన్నారు.. ఇవాళ నాకు సలహాలు చెప్పేవారు 2019 సార్వత్రి ఎనినకల్లో 153 స్థానాల్లో జనసేన అభ్యర్థులను బరిలో నిలిపితే కనీసం 30-40 స్థానాల్లో గెలిపించలేకపోయారన్నారు. కనీసం నన్ను కూడ గెలిపించలేకపోయారన్నారు. ఆ రోజు గెలిపించి ఉంటే ఈరోజు మాట్లాడటానికి సంపూర్ణంగా హక్కు ఉండేదన్నారు.. మనం ఒంటరిగా వెళ్తే కచ్చితంగా కొన్ని సీట్లు సాధిస్తామని, ప్రభుత్వంలో అడుగుపెడతామో లేదో తెలియదు.. జగన్ అనే వ్యక్తి సొంత చెల్లినే వదలని వారని, మనల్ని ఎలా వదులుతారని అనానరు. ఈ సందర్భంగా వైకాపా నాయకులకు కూడ నా సలహా ఇస్తున్నానని, ఊరంతా శత్రువుల్ని పెట్టుకున్న నాయకుడి వెంట మీరు నడుస్తున్నారని, వైకాపా నాయకులు జాగ్రత్త పడాలన్నారు. రేపుమీకు కష్టం వసేనత మళ్లీ పవన్‌కళ్యాణ్ దగ్గరకేరావాలని గుర్తుపెట్టుకోండి అని అన్నారు. కక్షపూరితంగా ఉంటే సమాజం విడిపోతుదని, అందుకే నన్ను తిట్టినా భరించి ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రజలు బాగుండాలని, కక్షలు పెట్టుకుంటే విధ్వంసం తప్ప నిర్మాణం ఉండదన్న ఉద్దేశ్యంతోనే అన్నింటినీ భరిస్తానని అన్నారు.

**రాష్ట్ర భవిష్యత్తే ఇరు పార్టీల ఉమ్మడి కార్యాచరణ:** టిడిపితో పొత్తు విషయానికొస్తే ఒక్క మాట ఎక్కువ , తక్కువ ఉండవచ్చున్నారు. పైస్థాయి నాయకులు మాట్లాడే మాటల వల్ల కిందిస్థాయిలో కొంచెం ఇబ్బందికర పరిస్థితులు ఉండొచ్చున్నారు.. పొత్తులో కొన్ని ఆటుపోట్లు తప్పవన్నారు. భరించాలని అన్నారు. మనందరికీ కావాల్సింది ప్రజా సంక్షేమం అన్నారు. ప్రజలకు ఎలాంటి భవిషనయత్ చూపాలన్నదే ఉమ్మడి కార్యాచరణగా ఉంటుందన్నారు.. ఉమ్మడి రాజకీయ కార్యాచర;ణలో స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్ల వరకు జనసేన మూడోవంతఉ సీట్లు తీసుకుంటుందన్నారు.. కనీసం మూడోవంతు మనం వార్డు మెంబర్లుగా ఉండాలనానరు. అన్నింటినీ ముందుకు తీసుకువెళ్తామన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో వారు రెండు సీట్లు ప్రకటించారు. రిపబ్లిక్ డే రోజున ప్రత్యేక పరిస్థితుల్లో నేను కూడా రెండు సీట్లు ప్రకటిస్తున్నానని అన్నారు. రిపబ్లిక్ డే రోజు 'ఆర్' బాగుంది అన్పించిందని, అందుకే రాజోలు, రాజానగరం సీట్లు నేను ప్రకటిస్తున్నానని పవన్ కరతాళ ధ్వనుల మధ్య అన్నారు.. జనసేన-టిడిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ ఇస్తాయని నమ్ముతున్నానని, ఈ పర్యాయం నన్ను నమ్మండి.. వ్యూహం నాకు వదిలేయండి అని పేర్కొన్నారు.

# వచ్చే 17న జిఎస్ఎల్వి-ఎఫ్14 ప్రయోగం

≫ నుంచి ప్రయోగిస్తోందన్నారు. షార్‌లో వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాలు ఏర్పాటవుతున్నాయని, దీనిద్వారా ఈ ప్రాంతం అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడుతున్నట్లు చెప్పారు.

**రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి..** శ్రీహరికోటకు ప్రత్యామ్నాయంగా భావిస్తున్న తమిళనాడుకు చెందిన కులశేఖర పట్టణంలో మరో రాకెట్ ప్రయోగ వేదికను రెండేళ్లకు అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు షార్ డైరెక్టర్ రాజరాజన్ చెప్పారు. అక్కడి నుంచి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మొదటిగా ప్రయోగిస్తామన్నారు. ఇప్పటికే ప్రయోగ వేదిక పనులు జరుగుతున్నట్లు ఆయన చెబుతూ భవిష్యత్‌లో కేవలం ఎస్ఎస్ఎల్వి వంటి చిన్నతరహా రాకెట్లు మాత్రమే కాకుండా భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలను కూడా కులశేఖరపట్టణం నుంచి ప్రయోగిస్తామని తెల్చారు. శ్రీహరికోటలోను ఎక్కువ రాకెట్ ప్రయోగాలు జరపడానికి మూడవ ప్రయోగ వేదికను సిద్ధం చేస్తున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిందని ఆయన అన్నారు. చంద్రయాన్-4 ఉపగ్రహాన్ని కూడా ఇస్రో షార్ నుంచి ప్రయోగించనుందని రాజరాజన్ చెప్పారు. అయితే బెంగళూరు శాటిలైట్ సెంటర్‌లో ఈ ఉపగ్రహ తయారీపూర్తయిన తర్వాత ప్రయోగ సమయం నిర్ధారణ అవుతుందన్నారు. గగన్‌యాన్‌కు సంబంధించి క్రూ మాడ్యూల్ తరహా ప్రయోగాలు, టెస్ట్ వెహికల్ ప్రయోగాలు శ్రీహరికోట నుంచి ముందస్తుగా జరిపి మానవ రహిత ప్రయోగం విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత మానవ సహిత గగన్ యాన్ ఉంటుందని చెప్పారు. ఈలోగానే అంతరిక్షంలో ఇస్రోకు సంబంధించిన స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటివి పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంఎస్ఐ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

# బిజెపితో మళ్లీ నితీష్ టైఅప్

≫ తేనీటి విందును ఏర్పాటుచేస్తారు. ఈపరిణామాల్లో కీలక మిత్రపక్షం అయిన ఆర్జేడినుంచి ఏ ఒక్కరు కూడా నితీష్‌కుమార్‌తో లేరు. ఈనెల 28వ తేదీ జనతాదళ్‌యునైటెడ్ బాస్ నితీష్‌కుమార్ తన అన్ని కార్యనరకమాలను రద్దుచేసుకున్నారు. 2022లో బిజెపినుంచి ఆర్జేడికి వెళ్లడంద్వారా ఆయనకు పల్టూ కుమార్ అన్న నిక్‌నేమ్‌కూడాపెట్టారు. 2017నాటి విధేయతకు చెక్‌పెట్టి ఆర్జేడితో చేతులు కలిపి 2022లో ముఖ్యమంత్రిగా వచ్చారు. అందరూ అనుకున్నట్లుగానే మళ్లీ ఎన్డీయేలోకి నితీష్‌కుమార్ వచ్చేస్తారన్నది నిజమయింది. ఇపుడు అసెంబ్లీ స్పీకర్‌ను నామినేట్‌చేయడం, కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ప్రతి నలుగురు ఎమ్మెల్యేల్లో ఒకరికి మంత్రిపదవి వారిలో కొందరు బిజెపి ఎమ్మెల్యేలకు స్థానం కల్పించాలని నిర్ణయించారు. నితీష్‌కుమార్‌రాకపై బిజెపి వర్గీయులు నితీష్ ఘర్‌వాపసీ అని సంభోదిస్తున్నారు. అలాగే లోక్‌సభ స్థానాల్లో తగ్గింపు లేకుండాచూస్తారు. 2019 లో పార్టీ 17 స్థానాల్లో పోటీ చేసి 16స్థానాలు గెలిచింది. ఈసారి 12నుంచి 15 స్థానాలే ఇస్తారని అంచనా. మిగిలినస్థానాల్లో ఎన్డీయే మిత్రపక్షాలకు స్థానం కల్పిస్తారు. ఇటీవలే గత ప్రభుత్వంలోని మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ ఇప్పటికీ తలుపులు మూసుకోలేదన్న వ్యాఖ్యలు నేటి పరిణామాలకు సంకేతాలిచ్చాయి. సాధ్యాసాధ్యాలకు రాజకీయాలు ఒకక్రీడలు వంటవిని ఏదైనా జరగవచ్చని మోడీ అన్నారు. గడచిని 11 ఏళ్లలో నితీష్‌కుమార్ బిజెపితో తిరిగి సమన్వయం చేసుకోవడం వెనుక ఆయన పార్టీ పరంగా విఫలం కావడమేనని తెలుస్తోంది. బిజెపికి సానుకూలంగా ఇపుడు రాష్ట్రాన్ని మారుస్తున్నారని ఇండియా మిత్రులు చేస్తున్న వ్యాఖ్యలకు నితీష్ ధోరణులు బలాన్ని చేకూర్చాయి. మాజీ సిఎం జితన్‌రామ్ మాంఝీ ఆయన పార్టీ హిందూస్థాన్ ఆవామ్ మోర్చా జెడియు మిత్రపక్షమే. ఇపుడు రాష్ట్రప్రభుత్వంలో భాగం అవుతోంది. అధ్యక్షుడు మాంఝీ మాట్లాడుతూ ఇండియా కూటమినుంచి నితీష్ వచ్చేస్తారని తానెప్పుడో చెప్పానని ప్రకటించారు. ఈ ఆకస్మిక టైఅప్‌పై ఆర్జేడి అధినేత డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌మాట్లాడుతూ బిజెపి భయాందోళనలు తెలుస్తున్నాయని అన్నారు. దీనికితోడు ఇటీవలికాలంలో జెడియు ఎమ్మెల్యేల్లో అత్యధికభాగం తరచూ తేజస్విని కలుస్తుండటంపై నితీష్‌కు భయం పట్టుకుందని ఆర్జేడీ వర్గాలుచెపతున్నాయి. అందువల్లనే అధ్యక్షుడిని హటాత్తుగా తొలగించి తానే అధ్యక్షుడుగా ప్రకటించుకున్నారని, ఇపుడు అధికార మార్పిడి కూడా ఇందులోభాగమేనని ఆర్జేడి సీనియర్లు వాదిస్తున్నారు. ఇప్పటికే నితీష్‌కుమార్‌పై జెడియునేతలు సంజయ్‌ఝా, అశోక్‌చౌదరిలు బిజెపితో టైఅప్ చేసుకోవాలని ఒత్తిడి పెంచారు. జూనియర్ హోంమంత్రి నిత్యానంద్ రాయ్‌కూడా మాంఝీతో సంప్రదింపులు జరిపి ఆయన్ను సర్దుబాటుచేసారు. అయితే ఇండియా కూటమిలోని నాయకులు మాత్రం ఇప్పటికీ నితీష్‌పట్ల ఆశావహదృక్పథంతోనే ఉన్నారు. నితీష్ కూటమిలో భాగస్వామిగానే ఉంటారని బిజెపిని బయటకు పంపించేయాలని చెప్పిన ఆయనపై మాకు నమ్మకం ఉందని ప్రకటించారు. ఆర్జేడి ప్రతినిధి శక్తియాదవ్‌మాట్లాడుతూ ఈ టైఅప్ బిజెపి భయాన్ని తెలియచేస్తోందని చెప్పారు. ముందు రాహుల్‌చేపట్టిన జోడోయ ఆత్రలో పాల్గొనేది లేనిదీ కూడా స్పష్టంచేయలేదు. ఈ ఆకస్మికపరిణామాలకు ముఖ్యకారణం ఆర్జేడీతో వచ్చిన భేదాలేనని తెలుస్తోంది. లాలూ యాదవ్‌కుమార్తె రోహిణి ఆచార్య సోషల్‌మీడియా పోస్టులు, ఇండియా కూటమితో తెగతెంపులుచేసుకోవాలనుకకుంటున్నట్లు వచ్చిన ప్రచారం, పైగా నితీష్‌పేరును గవర్నర్; పిఎం అభ్యర్థిగా కూడా నరపకటించకపోవడం వంటి అంశాలే నితీష్‌కుమార్ అధికార మార్పిడికి దారితీసాయని చెపుతున్నారు.



తేనీటి విందులో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాగూర్

# రాజ్‌భవన్‌లో తేనీటి విందునిచ్చిన గవర్నర్

**విజయవాడ.జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ గవర ్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సీఎం జగన్‌తో సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అల్పాహార, తేనీటి విందును ఇచ్చారు. శుక్రవారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నం జస్టిస్ అబ్దుల్ నజీర్ దంపతులు సాధారంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్, మంత్రి, జోగిరమేష్,, మంత్రి రోజా ,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎంపీ కేశినేని నాని, ఎంఎల్‌ఏలు మల్లాది విష్ణు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ కస్తూరి బాయ్, డీడీ స్వర్ణలత, ప్రెస్ అకాడమీ కార్యదర్శి తిలక్, తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి, అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయ బాబు. రాష్ట్ర జాతీయ మీడియా సలహాదారులు దేవులపల్లి అమర్, హైకోర్టు న్యాయమూర్తులు, వివిధ హోదాల పోలీసు అధికారులు పలువురు అధికార, అనాధికార ప్రతినిధులు, క్రీడాకారులు ఏ.ఈ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి .సీఎం జగన్ దంపతులను, చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్‌లతో కొద్ది సేపు ముచ్చటించారు.

# అనర్హత పిటిషన్లపై సమాధానం 29లోగా ఇవ్వాలి: స్పీకర్ తమ్మినేని

≫ నోటీసుతో జత పర్చిన న్యూస్ క్లిపింగ్స్‌లు నిజమైనవో, మార్ఫింగ్ చేసినవో నిర్ధారించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. 30 రోజుల సమయం కుదరదని స్పీకరు స్పష్టం చేసారు.

నోటీసులతో పాటు పేపర్, మీడియా క్లిప్పింగ్‌లను ఎమ్మెల్యేల వాట్సాప్ కు పంపామని స్పీకరు కార్యాలయం తెలిపింది. మొత్తం టీడీపీ, జనసేన ఎంఎంఎల్‌తో కలిపి 9 మందికి స్పీకరు అనర్హత పిటిషన్లపై విచారణకు రావాలని ఆదేశించారు. అయితే పై నలుగురు రోజులు గడువు కోరగా స్పీకరు అంగీకరించలేదు.

## వారం - వర్జ్యం

తేది : 27-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ రా.3.37, ఆశ్లేష మ.1.00
వ.రా.2.26-4.13
దు.ఉ.6.49-8.22, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.40-8.25
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణాలు చేస్తారు.

**వృషభం :** వాక్చాతుర్యంతో ఎన్నో పనులను సానుకూల పరచుకుంటారు. దైవదర్శనం.

**మిథునం :** శారీరక రుగ్మత మానసిక కష్టానికి కారణం అవుతుంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వద్దు.

**కర్కాటకం :** మీ శక్తికి మించి ఒకానొక వ్యక్తిని ఆదుకుంటారు. ఊరట చెందుతారు.

**సింహం :** అకారణ కలహాలను ఆదిలోనే తుంచి వేయండి. మంచి రోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కన్య :** జీవితభాగస్వామి సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వస్తు కొనుగోలు

**తుల :** ఎంతోకాలంగా మీలో ఉన్న ఒక కోరిక ఈ రోజు నెరవేరుతుంది. రుణాలు చేస్తారు.

**వృశ్చికం :** సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్వల్పల ధనలాభం

**ధనుస్సు :** ఆర్థిక పురోగతి సాధించడానికి చేసే శ్రమ ఫలిస్తుంది. మద్యవర్తిత్వం వద్దు.

**మకరం :** నిష్కారణమైన విమర్శలు, అపవాదులు తప్పక పోవచ్చు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఉచిత సలహాలు ఇచ్చేవారు తారసపడతారు. స్థాయి తక్కువ వ్యక్తులతోటి పోరాడవలసి వస్తుంది.

**మీనం :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మహిళలు, అణగారిన వర్గాలకు న్యాయ సేవల్లో ప్రాధాన్యం

## హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్



**విజయవాడ, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి** :ప్రపంచంలోనే అత్యంత ప్రమాణాలతో కూడిన న్యాయవ్యవస్థ మనదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు.రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రజలకు వేగవంతంగా న్యాయాన్ని అందించేందుకు కృషి చేయడం జరుగుతోందన్నారు.రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు)లో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కనించారు.. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ పికె మిశ్రా మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలు, చిన్నారులు వంటి వారికి న్యాయ సేవలు అందించడం ప్రాధాన్యతగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సామాన్యునికి న్యాయ సేవలను సకాలంలో అందించేందుకు వీలుగా న్యాయ స్థానాలు విశేష చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు.న్యాయవ్యవస్థ పేదలకు అండగా ఉంటుందన్నారు.రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులన్నిటి రూల్ ఆఫ్‌లా పరిరక్షిస్తోందని గుర్తు చేసారు.రాజ్యాంగం ద్వారా అందించిన హక్కుల్లో అతివి ముఖ్యమైంది ఓటు హక్కు అన్నారు.విద్యాహక్కు కనీసవేతన హక్కు వంటి వివిధ హక్కులను రాజ్యాంగం కల్పించిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.హైకోర్టు అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్,హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఘంటా రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వర్ల రామయ్యను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మందకృష్ణ మాదిగకు చంద్రబాబు నాయుడికి కలిసి కొన్ని అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నేతల టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్యను టిడిపి జాతీయ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణ పంపిన లేఖను వర్ల రామయ్యకు అందజేశారు. ఈవిషయాన్ని చంద్రబాబు దృష్టికి తప్పక తీసుకెళ్తానని వర్ల రామయ్య ఎమ్మార్పీఎస్ ప్రతినిధులకు తెలిపారు.

## జనసేన కేంద్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుక



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జనసేన పార్టీకేంద్రకార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరంచి వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. రాష్ట్రప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీచైర్మన్ నాదెండ్ల మనోహర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షుడు పాల్గొన్నారు.

# ప్రజాతంత్ర భారతావనికి వందనం

## - రైల్వేలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రైల్వేలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా డివిజన్ సాధించిన అభివృద్దిని వివరిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, జనవరి 26 ప్రభాతవార్త** భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. డిఆర్ఎం వినీత్ సింగ్ త్రివర్ణ పతాక ఆవిష్కరణ గావించి, జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ సిబ్బందికి పంపిన సందేశాన్ని, డివిజన్ సాధజంచిన పురోగతిని వివరించారు. అనంతరం రైల్వే రక్షక దళం, భారత స్కౌట్స్, గైడ్స్, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డివిజనల్ సెక్యురిటీ కమాండెంట్ టి.మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాతవతి గజలక్ష్మి , ఎఎస్‌సి బిఎన్ మిశ్రా, ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు అక్కిరెడ్డి, గంగరాజు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, మంగాచార్యులు, మనోజ్, శ్రావణ్ కుమార్, వైపి సింగ్, చంద్రశేఖర్, రైల్వేలోని అన్ని విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులతో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక రైల్వే జంక్షన్ కేంద్రంలో స్టేషన్ మేనేజర్ జార్జ్ డానియల్, డీ జిల్ షెడ్‌లో జరిగిన కార్యక్రమంలో సీసనియర్ డిఎంఇ మంగాచార్యులు, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతీ గజలక్ష్మి, రైల్వే ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావు, విద్యుత్ లోకోషెడ్‌లో సీనియర్ డిఇఇ సుదర్శన్‌రెడ్డి, రైల్వే ఇన్స్‌ట్యూట్‌లో కార్యదర్శి మల్లిఖార్జున, రైల్వే కార్మిక సంఘాల కార్యాలయాల్లో విజయ్‌కుమార్, ప్రభాకర్, సాయిబాబా రైల్వేలోని గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పోలీసు జిల్లా కేంద్రంలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి పతాక ఆవిష్కరణ గావించి పోలీసు సమర్పించిన గౌరవ వందనంఆన్ని స్వీకరించారు. నేరాల కట్టడికి పోలీసులు కనబరుస్తున్న నిబద్ధతను ప్రశం సించారు. ఈసందర్భంగా నేర పరిశోధనలో, నేరా లను కట్టడి చేయడంలో తన ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ సేవా పతకం సాధించిన గుంతకల్లు ఐఆర్‌పి నా గేష్‌బాబుతోపాటు, పలువురికి ఎస్పీ చౌడేశ్వరి ఉత్తమ సేవా పతకాలను, నగదు బహుమతులను ప్రదానం చేశారు.

# భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం

## - చట్టబద్ధంగా సవరణలు చేసుకుంటూ భావితరాలను అందించాలి

## - గణతంత్ర వేడుకల్లో విజయసాయిరెడ్డి



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు, చేర్పులు చేసుకోవటం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవటానికి ఆస్కారం ఏర్పడిందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైకాపా పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.. విజయసాయిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయనమాట్లాడారు.స్వాతంత్ర్య సమరయోధులు, మేధావులు అంబేద్కర్ లాంటి మహనీయుల మార్గదర్శకత్వంలో రూపొందిన రాజ్యాంగం మన భారత రాజ్యాంగమని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత నాటి నుంచి ఇప్పటికీ మార్గదర్శకంగా నిలబడి ఉందన్నారు.. తర్వాత కాలక్రమేణా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా మార్పులు, చేర్పులు సవరణలు చేసుకోవటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవటానికి ఆస్కారం ఏర్పడిందన్నారు.. భారత రాజ్యాంగం ఒక పవిత్రమైన గ్రంథం అని, దాన్ని అంత పటిష్టంగా రూపొందించారని అన్నారు. అందుకే ఈరోజుకూడా దేశ సమగ్రతకు భంగం ఏమాత్రం కలగకుండా కొనసాగుతోందని తెలిపారు.. దేశంలో ఏ రాజకీయ పార్టీ, ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ఎటువంటి దుష్టశక్తులు, శత్రువులు ఎవరూ ఏమీ చేయలేని విధంగా మన రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు జరుగుతోందని అన్నారు. ఎన్నికల ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఏర్పడాలన్న విధానానికి ప్రతిపదికగా ఈ రాజ్యాంగాన్ని రూపొందించటం జరిగిందని పేర్కొన్నారు.. మన రాజ్యాంగం వల్ల స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్యలు లేకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరుగుతూ ప్రభుత్వాలు మారుతున్నాయని అన్నారు. ఎంతటి కుటుంబాలైనా, ఎంతటి కుటుంబమనా ఏకపక్షానికి అవకాశం లేకుండా ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా చట్టసభలకు వెళ్లేవిధంఆ రాజ్యాంగ వ్యవస్థ రూపొందించటం అభిలషనీయమని పేర్కొన్నారు.. మన పక్కదేశం పాకిస్థాన్‌తో పోల్చిచూస్తే మన రాజ్యాంగం గొప్పదనం ఎటువంటిదో అర్ధమవుతుందని అన్నారు.రాజ్యాంగాన్ని రూపొందించిన స్వాతంత్ర్య సమరమోధులు,నాయకులు, మేధావులు, బిఆర్ అంబేద్కర్ లాంటివారు మనకి మార్గదర్శకులుగా వీరంతా, చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు... ఈ రాజ్యాంగాన్ని అవసరమైన విధంగా మార్పులు, చేరుపలు చేసుకుంటూ దాన్నిచట్టబద్ధంగా సవరణలు చేసుకుంటూ భావితరాలకు ఈ రాజ్యాంగానిన అందించాలన్న అంశాన్ని గుర్తుపెట్టుకుని అన్ని రాజకీయపార్టీలు కూడ నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, రామచంద్రారెడ్డి, పార్టీ అధికార ప్రతినిధులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రవిచంద్రరెడ్డి, అంకంరెడ్డి నారాయణమూర్తి, కాకుమాను రాజశేఖర్, పలువురుకార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# భారతపౌరులకు అత్యంత ప్రాధాన్యమైన రోజు

## - టిడిపి కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో అచ్చెన్నాయుడు



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం టిడిపి జాతీయ కేంద్ర కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. పార్టీ నేతలు అశోక్‌బాబు, టిడి జనార్ధన్, వర్ల రామయ్య, మొహమ్మద్ నసీర్, పీతలసుజాత, గురజాల మాల్యాద్రి, కోవెలమూడి నాని, గురుమూర్తి, ఏవీ రమణ, బుచ్చిరామ్ ప్రసాద్, నసీర్, దారపనేని నరేంద్ర, అఃల్, హాసన్ బాషా, శంకర్‌నాయుడు,పేరయ్య, వల్లూరి చిన్ని కిరణ్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడారు.భారత దేశానికి భారత పౌరులకు అత్యంత ప్రాధాన్యమైన రోజని అన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చాక మనకు మనం స్వయం పరిపాలనను ప్రారంభించుకున్న రోజని అన్నారు. నాడు ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన వ్యక్తి అత్యంత పేదరికం అనుభవించిన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ రచన చేపట్టాల్సిందిగా అభ్యర్థించారని అన్నారు.. నాడు దేశంలో ఉన్న నాటి పరిస్థితులతోపాటు అన్నివర్గాలు, కులాలు, మతాలు, ప్రాంతాలతోపాటు భిన్నభాషలు,విభిన్న సంస్కృతులన్ని ప్రతిబింబించేలా, దేశంలో సుపరిపాలన సాగేలా రాజ్యాంగాన్ని లిఃంచాలని కోరారని చాలా మంది పెద్దలు అనేక సందర్భాల్లోచెప్పారని అన్నారు. రాజ్యాంగం చెడ్డదైనా దాన్ని అమలుచేసే వ్యక్తి మంచివాడయితే రాజ్యాంగం, పరిపాలన చక్కగాముందుకు సాగుతాయని, రాజ్యాంగం ఎంత మంచిదైనా పాలించేవాడు దుర్మార్గుడు అయితే దానికి ఏమాత్రం విలువ ఉండదని కూడ చెప్పారన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో రెండో విధానమే అమలవుతోందని అనాననరు.. రాష్ట్రంలో ఎక్కడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావటం లేదన్నారు. తనకు తాను తయారుచేసుకున్న రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు.. దీంతో రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు పడుతున్నాని చెప్పారు. ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో మరలా అంబేద్కర్ రాజ్యాంగం ఎలాంటి అరమరికలు లేకుండా అమలు కావాలన్నా, స్వేఛ్ఛా స్వాతంత్ర్యంతోపాటు పౌరులు వాక్‌స్వాతంత్ర్యం పొందాలన్నా , ప్రజలంతా దుర్మార్గుడైన



## సమస్యను జటిలం చేసి పేదలను బలిచేయొద్దు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేతపై సర్కారుకు లోకేష్ విజ్ఞప్తి

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అస్తవ్యస్థ పాలనతో ఖజానా ఖాళీచేసిన జగన్‌మోహన్‌రెడ్డి 'ఆరోగ్యశ్రీ' నెట్‌వర్క్ హాస్పిటల్స్‌కు దాదాపు రూ.1200 కోట్ల బకాయిలు పెట్టటంతోరాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. సిఎం సొంత జిల్లా కడపలో సైతం ఆసుపత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయటంతో పేదోళ్ల వైద్యం గాలిలో దీపంలా మారిందన్నారు. బకాయిలు విడుదల చేసి సమసనయను పరిష్కరించటంలో చొరవచూపని ప్రభుత్వం.. ఆసుపత్రులను డీలిస్టు చేస్తూ బెదిరింపులకు దిగటందారుణమన్నారు.. అత్యవసర వైద్యసేవల విషయంలోప్రభుత్వ నిర్లక్ష్యానికి అమాయకులను బలిపశువులుగా మార్చొదన్నారు. లక్షలాది పేదల ప్రాణాలతో కూడుకున్న ఆరోగ్య సేవల విషయంలో మొండివైఖరి విడనాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.



## సమసమాజ స్థాపనకు పునరంకితం కావాలి

### -ఉండవల్లిలో గణతంత్ర వేడుకలో చంద్రబాబు పిలుపు

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అంబేద్కర్ వంటి మహనీయుల ఆదర్శాల నుంచి, ఆకాంక్షల నుంచి ఊపిరి పోసుకున్న రాజ్యాంగం అమలు ద్వారా మనం సాధించిన సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక పురోగతిని దేశ ప్రజలు ఇవాళ సగర్వంగా గుర్తుచేసుకుంటున్నారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశ ప్రజలందికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు అని తెలిపారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లి లోని ఆయన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళలర్పించారు. గణతంత్ర శుభవేళ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు, సమసమాజ నిర్మాణానికి, పేదరిక వ్యవస్థ నిర్మూలనకు పునరంకితమవుదామని చంద్రబాబు పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా చంద్రబాబు మిఠాయిలు పంచి భద్రతా సిబ్బందికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబుతో భద్రతాసిబ్బంది కలిసి గ్రూప్‌ఫొటోలు దిగారు.

## వెంకయ్యనాయుడు, చిరంజీవిలకు సిఎం జగన్ అభినందనలు

### - రాష్ట్రానికి గర్వకారణమన్న సమాచార మంత్రి వేణు

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ వెంకయ్యనాయుడుగారికి, సినీ నటుడు శ్రీ చిరంజీవి గారికి దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక అవార్డుల్లో ఒకటైన పద్మవిభూషణ్ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. వారికి తన అభినందనలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో పద్మ అవార్డులను దక్కించుకున్న వారికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి గారికి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారికి శుభాకాంక్షలు తెలియ చేసిన మంనరతి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ. మన తెలుగు జాతి ఔనత్యాని దేశమంతటా తెలియచేసిన మన దేశ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు, మన తెలుగు చలనచిత్ర పరిశ్రమలో అక్కినేని నాగేశ్వర రావు గారి తరువాత చిరంజీవి గారు అత్యున్నతమైన పద్మవిభూషణ్ అవార్డులను దక్కించుకోండం చాలా సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ బిసీ సంక్షేమశాఖ, సమాచార మరియు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలియచేసారు. సినీపరిశ్రమకు మూడు దశాబ్దాలకు పైగా సేవలందిస్తున్న చిరంజీవ గారు, స్వర్ణభారత్ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## ఆకట్టుకున్న ఎస్వీ సంగీత నృత్యకళాశాల విద్యార్థుల ప్రదర్శన




**తిరుమల.జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జరిగిన గణతంత్రదినోత్సవ వేడుకల్లో నిఘాభద్రత విభాగంకు చెందిన జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రూప్‌డ్రిల్, పేలుడుపదార్థాలను ,మాదక ద్రవ్యాలను గుర్తించడం, సైలెంట్ డ్రిల్, ఫైర్‌జంప్, వస్తువులను జాగ్రత్తగా కాపాడటం పరారవుతున్న సంఘవిద్రోహులను గుర్తించి పట్టుకోవడం తదితర ప్రదర్శనలను జాగిలాలు ఇచ్చాయి. డాగ్‌స్క్వాడ్ ఇన్‌ఛార్జి రమణ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన జరిగింది. లీలా,ఇందు, గంగా,టైగర్, హని జాగిలాలు ఎంతో ఉత్సాహంగా ప్రదర్శనలో పాల్గొని ప్రతిభను చాటాయి. గణతంత్రవేడుకల్లో భాగంగా టిటిడి భద్రత సిబ్బంది కవాతు ఆకట్టుకుంది. ఎస్వీ సంగీత నృత్యకళాశాల విద్యార్థులు సంఘటన మహాయజ్ఞం కీర్తనను సుమధురంగా ఆలపించారు. అనంతరం విధుల్లో ఉత్తమ సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన 39మంది అధికారులు, 264మంది ఉద్యోగులకు, స్విమ్స్‌లో ఇద్దరికి, ఎస్వీబిసిలో 7మంది ఉద్యోగులకు ఐదుగ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ బాలిరెడ్డి, ఏవిఎస్ఒ సతీష్‌కుమార్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాలుగున్నరేళ్లలో విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు

### - ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు,

### - గణతంత్రదినోత్సవ వేడుకల్లో టిటిడి ఛైర్మన్, ఇఒ

**తిరుపతి.జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన హిందూ ధార్మికసంస్థ టిటిడి ఆధ్వర్యంలో నాలుగున్నరేళ్ళలో విస్తృతంగా ధార్మిక కార్యక్రమాలు నిర్వహించామని, ఆలయాల నిర్మాణం చేపట్టామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. టిటిడి ఆధ్వర్యంలో తొలిసారిగా దక్షిణభారతదేశంలోనే అత్యాధునిక వైద్యసదుపాయాలతో ప్రారంభించిన పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా గుండె శస్త్రచికిత్సలు,గుండె మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. 75వ గణతంత్రదినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం పెరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమానికి టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ముఖ్యఅతిధిగా, అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సమావేశాన్నుద్దేశించి ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్రదినోత్సవంగా 1950 జనవరి 26నుండి జరుపుకుంటున్నామన్నారు. దేశస్వాతంత్ర్యం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన మహనీయులందరినీ ఈ పర్వదినాన స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం టిటిడి అందిస్తున్న సేవలు, భక్తులకు సౌకర్యాల కల్పన, ఆలయంలో విశేష ఉత్సవాలు, భక్తులకు దర్శనం,వసతి, కోటి హనుమాన్‌చాలీసా పారాయణం, గోవిందకోటి, అఖండపారాయణాలు, శ్రీనివాసదివ్యానుగ్రహహోమం, భక్తుల భద్రత, భక్తులకు పేలింక్ ఎస్ఎంఎస్ సేవలు, గదుల కాషన్‌డిపాజిట్ రీఫండ్, శ్రీవాణి ట్రస్ట్ సేవలు, ఆలయాల నిర్మాణం తదితర వాటిపై వివరించారు. విద్యాసంస్థలు, గోసంరక్షణకు పెద్దపీట, టిటిడి ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు ఫిబ్రవరి నెలాఖరులోపు ఇళ్ళస్థలాలు తదితర విషయాలను ఇఒ వెల్లడించారు. అనంతరం చక్కటి పరేడ్ ఏర్పాటుచేసిన భద్రత విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ బాలిరెడ్డి, ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ ,ఉద్యోగులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయజెండాను ఆవిష్కరించి, భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు.






బిల్డింగ్ ఇనస్పెక్టర్ వసీం బేగ్‌కు ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న దృశ్యం

## మున్సిపల్ ఉద్యోగుల కృషి వల్లే బెజవాడకు అవార్డు

### కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 26,ప్రభాతవార్త** ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిల్డింగ్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వసీం బేగ్‌కు మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసాపత్రాన్ని అందచేశారు. శక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను ఆయన ప్రతిభా పురస్కారాలతో సన్మానించారు. ఈయనతో పాటు చీఫ్ సిటీ ప్లానర్ జి.వరప్రసాద్,టిపిఒ రమణారెడ్డిలకు కూడ ఈ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు నిబద్ధతతో చేస్తే ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలందుతాయన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు చేసిన కృషి వల్లే దేశంలో బెజవాడ మున్సిపాలిటీకి మంచి గౌరవం దక్కిందని, దీనికి పాటుపడిన ప్రతి ఉద్యోగికి శుభాకాంక్షలు తెలియచేస్తున్నామన్నారు. కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,డిసిపి జుబిన్ రాయ్,ఎసిపి మోహన్‌బాబు, జగదీష్, సూపరింటెండెంట్ జాన్ ప్రసాద్,ఉద్యోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో జామియా కమిటి ముస్లింల నిరసన ర్యాలీ




**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో షాదీఖానా నిర్మాణ పనుల నిలిపివేతను తెలుగుదేశం పార్టీ వారే కారకులని, కోర్టులో కేసువేసి అడ్డుకున్నారని ఆరోపిస్తూ శుక్రవారం జామియా కమిటి ముస్లింలు పురవీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సహకారంతో రూ.75 లక్షల నిధులతో షాదీఖానా నిర్మాణ పనులు జరుగుతుండగా ఓర్వలేని కొందరు టిడిపి వారు కోట్టులో కేసువేశారని, కోర్టు ఉత్తర్వులతో పనులు నిలిపివేయించారని నిందించారు. ఈనిర్మాణం పూర్తిఅయితే ఉదయభానుకు మంచిపేరు వస్తుందని కోర్టులో కేసువేసి అడ్డుకున్నారని విచారం వ్యక్తంచేశారు. షాదీఖానా నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

వార్త

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# భారతావనిలో పౌష్టికాహారలేమి!

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికీ దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో చెబుతున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభై శాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఆరేడుశాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఈ భూమ్మీద పుట్టినవారు ఎవరికైనా జీవించేహక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యత వహించాల్సింది పాలకపెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యత రాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతేపోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంత మందికి అందిస్తున్నారు? అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పోషకాహార లోపం పెచ్చరిల్లిపోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం2021లో పౌష్టికాహారలోపంతో బాధపడేవారి సంఖ్య దాదాపు ఎనభై కోట్లకుపైగా ఉంది. 2014తో పోలిస్తే 30శాతం అధికం. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. 2019-20 మధ్య కాలంలో 30శాతం, భారత్‌లో 16శాతం, పాకిస్థాన్‌లో 17శాతం ప్రజలు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెప్తున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని(ఐసిడీఎ) ప్రవేశపెట్టింది. ప్రధాన మంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. అయినా భారత్‌లో పోషకాహారలోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022లో ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107వస్థానంలో ఉంది. ఈ పౌష్టికాహారలోపం కారణంగా, ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు 30 శాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగినబరువు ఉండడం లేదు. 32శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసోం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు 15యేళ్ల బాలికల నుండి 50యేళ్ల లోపు ఉన్న మహిళల్లో దాదాపు 57శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. 80శాతానికిపైగా సూక్ష్మపోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తామని ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు 3వేల 354 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా సంతృప్తికలిగించే విధంగా కనిపిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్ద కాలంగా ఆహారధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం చూసుకున్నా లక్షల కోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండు పుటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరోకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో సమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్ర శిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నది. ఆ నివేదికను పట్టించుకునేవారే లేరు. ఇవి పాలకులకు తెలియంది కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోని లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాలను చేరుకోగలుగుతాం.

వేలాది వ్యర్థమైన మాటల కన్నా విన్నంతనే శాంతిని కాంతిని ప్రసాదించే సార్థకమైన మాట ఒక్కటి చాలు.



గౌతమబుద్ధుడు

సంపద ఉప్పు నీటి లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణలో రాష్ట్రంలో సమ్మక్క, సారక్క మహా జాతర రెండుసంవత్సరాలకుఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మరో రెండు నెలల్లో ఈ జాతర ప్రారంభం కానుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. మనరాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను కేటాయించింది. కానీ ఇంకాపనులు ముందుకు సాగడంలేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతులులాంటి పనులుపూర్తి కావాల్సి ఉంది.

-ఎం.రవళి, ఇప్పగూడెం, జనగామ జిల్లా

### పుస్తక పఠనం అవసరం

పుస్తకం హస్త భూషణం అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానదీపంతో జీవితంలో వెలుగు నింపేది చదువుమాత్రమే. దానికి మన ముందుతరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించి శ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తక రూపంలో ఇంతకు మునుపు ఎన్నోపురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంలో చాలా వరకు మూతపడ్డాయి. టెక్నాలజీ పెరిగిన కారణంగాను, ఆసక్తి లోపించడం వల్ల పుస్తక పఠనం తగ్గిపోయింది. కారణంగా ఎన్నోప్రాపంచిక విషయాలకు మనం దూరంగా జరిగిపోవడం వల్ల వితండ వాదాలకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండాపోతుంది.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు

రాష్ట్రంలో మహిళలకు ఆర్.టి.సి బస్‌లలో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించింది. కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ పథకాన్ని పేద, మధ్య తరగతి మహిళలకు మాత్రమే వర్తింప చేయాలి. గవర్నమెంట్ ఉద్యోగాలు చేసే మహిళలకు ఈ పథకం అవసరంలేదు. అంతేకాక పనిపాటలేకుండా తిరిగే మహిళల సంఖ్య ఎక్కువైపోతుంది. దీంతో విద్యార్థులకు, ఉద్యోగం చేసేవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

-కె.రామచంద్రరావు, నల్గొండ జిల్లా

### ఉచితాలు వద్దు..

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు. అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వ్యవసాయదారులకు వడ్డీ లేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి. ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

### భారత్ న్యాయ యాత్ర

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో మారు భారతదేశ యాత్రకు సిద్ధమయ్యారు. ఇదివరకు భారత్ జోడో యాత్ర పేరుతో దక్షిణాది నుంచి ఉత్తరాదికి దాదాపు 4500 కిలో మీటర్లు పాదయాత్ర జరిపారు. దాదాపు ఐదు నెలలపాటు జరిగిన పాదయాత్రలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ యాత్ర దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు భారత న్యాయ యాత్ర పేరుతో ఉత్తరాది నుంచి పశ్చిమం వరకు మణిపూర్ నుంచి ముంబై వరకుదాకా 6,200కిలోమీటర్లు యాత్రకు సిద్ధమయ్యారు. మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల్లో భారత న్యాయ యాత్ర సాగనుంది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం కానుంది. గత పదేళ్లుగా అధికారంలో లేనందున ప్రజలను కలవడానికి యాత్ర ఎంతో ఉపయోగపడుతుంది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలి

చాలాచోట్ల గ్రామాలకు, అనుబంధ గ్రామాలు ఏవైతే ఉన్నాయో, ఆ గ్రామాలను గ్రామ పంచాయతీలు చేయాలని చాలా మంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు కావడం వల్ల తమ గ్రామానికే నిధులు వస్తాయి. అలాగే రేషన్ పంపిణీ, పెన్షన్ పంపిణీ జరుగుతుంది. గ్రామాలలో నిధులతో సిసిరోడ్లు నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ లాంటివి బాగుపడతాయి. కనుక గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.

-అస్లాం షరీఫ్, జోగులాంబ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అవినీతిరహిత సమాజం సాధ్యమేనా?

**ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో ఉన్న ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోని ఎసిబిని కానీ, అటు కేంద్రపరిధిలోని సిబిఐ దాడులు అంటే పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతో ఇంతో భయభక్తులు ఉండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకు వెళితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు కూడా లేకుండాపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

ఒర్లిఒర్లివారుపోతారు, వండుకతిని మనం పోదాం అన్నట్టుగాఉంది అవినీతిపరులైన అధికారుల వ్యవహారశైలి. ఒకపక్క అవినీతి ఎక్కడ ఏరూపంలో ఉన్నా కూకటి వేళ్లతో పెకిలించి వేస్తామని పాలకులు అరిచికేకలు పెడుతున్నా అవినీతి అధికారులు అవేమీ పట్టించుకోవడంలేదు. అవినీతి యధేచ్ఛగా విజృంభించిపోతున్నది. పరాకాష్టకు చేరుకొంటున్నదని చెప్పొచ్చు. ఇంకొకపక్క అవినీతి అధికారులను వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన అక్రమాస్తులపై దాడులు చేసి సీజ్ చేస్తున్నారు. కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇది ఆగడంలేదు. తాజాగా హైదరాబాద్ రేరా కార్యదర్శిగా, మెట్రోరైలు ప్రణాళిక విభాగం అధికారిగా ద్విపాత్రాభినయం చేస్తున్న శివబాలకృష్ణ ఇంట్లో, ఆయన సమీప బంధువుల ఇళ్లలో ఏకకాలంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు జరిపిన దాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాదాపు కోటి రూపాయలకుపైగా నగదు, కళ్లుచెదిరే ప్యాకింగ్‌లలో భద్రతపరిచిన బంగారు ఆభరణాలు, దాదాపు యాభైకిపైగా అత్యంత ఖరీదైన గడియారాలు, నలభై వరకు లాప్‌టాప్‌లు, ఐఫోన్‌లతో పాటు వివిధ బ్యాంకుల్లో కోట్లరూపాయల డిపాజిట్లు, విల్లాలు, ప్లాట్లు, భూముల పత్రాలు ఇలాంటివి ఎన్నో వెలుగు చూశాయి. బుధవారం తెల్లవారుజాము నుంచి దాదాపు పద్నాలుగు బృందాలు మొదలుపెట్టిన ఈసోదాలు గురువారం కూడా కొనసాగాయి. ఇప్పటివరకు మార్కెట్ విలువ ప్రకారం వందకోట్ల రూపాయలకుపైగా విలువైన ఆదాయానికి మించిన ఆస్తులు కనుగొన్నారు. ఇంట్లోని బీరువాలోనే ఐదువందలు, రెండువందలు, వంద రూపాయల నోట్ల కట్టలు పెద్దఎత్తున లభించడంతో వాటిని లెక్కించేందుకుకౌంటింగ్ మిషన్‌లు తెప్పించారు. ఆయన ఒక్కరే ఈ వ్యవహారాన్ని ఇంతకాలం ఎలా నడిపారు? ఇంత భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతుంటే పర్యవేక్షించాల్సిన పైఅధికారులు ఏం చేశారు? అందులో వారికి కూడా భాగస్వామ్యం ఉందా? ఆ పైవారికి కూడా ముడుపులు అందుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో కీలక పాత్ర వహించిన ఒక సీనియర్ అధికారి ఆయనకు సన్నిహితంగా ఉండడంతో ఆయన పేరుతో కూడా పెద్దఎత్తున లంచాలు వసూలు చేసేవారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు, సీనియర్ అధికారులు అందరూ కొలువుదీరి ఉన్నచోటే ఈ పరిస్థితి. ఇదేకాదు మొన్న ఆమధ్య కోటి రూపాయల లంచం తీసుకుంటూ పట్టుబడిన ఒక తహసీల్దారు జైలులోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగోతరగతి ఉద్యోగి ఒకరు వందకోట్ల రూపాయలకుపైగా ఆదాయానికి మించిన ఆస్తులతో పట్టుబడ్డాడు. ఇలా చెప్పుకుంటూపోతే ముఖ్యంగా భూముల విలువలు పెరిగిన తర్వాత అంతకు పదిరెట్లస్థాయిలో లంచాలు కూడా పెరిగిపోయాయి. ఎక్కడ పట్టుకున్నా, దాడులు చేసినా లక్షలు, కోట్లు దొరుకుతున్నాయి. ఈ దాడులు కానీ, జైళ్లు కానీ, చట్టాలు కానీ ఈ అవినీతి అధికారుల అక్రమాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్నాయి. అవినీతికి పాల్పడేవారి సంఖ్య దేశవ్యాప్తంగా చూస్తే కోట్ల సంఖ్యలో ఉండొచ్చు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని నేతలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, చివరకు ప్రధాన మంత్రితోసహా అందరూ పదేపదే హెచ్చరిస్తూనే ఉంటారు. అవినీతిని నిర్మూలించే విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి బాహాటంగానే ప్రకటించారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారీ అవినీతి దేశానికి పెనుసవాలు విసురుతుందని, చెదపురుగులా పట్టి తొలిచేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర

## ఒక్క మాట

మోడీ పలు సందర్భాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న ఆ మధ్య నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ విజిలెన్స్ యాంటి కరప్షన్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ వారసత్వంగా మారిన కుంభకోణాలు, అవినీతి కొన్ని రాష్ట్రాల రాజకీయాల సంస్కృతిలో అంతర్భాగం అయిపోయాయని అక్రమాలకు పాల్పడినవారికి సరైనశిక్షలు పడకపోతే వచ్చేతరంమరింతగా రెచ్చిపోతుందని ఆయన హెచ్చరించారు. ఆయనే కాదు లాల్ బహదూర్‌శాస్త్రి, గుల్జారీలాల్‌నంద తదితర జాతీయ నాయకులు ఎందరో అవినీతిజిడ్డు తమకు ఏమాత్రం అంటకుండా ఎంతో ఆదర్శంగా ఉంటూ అవినీతిని నియంత్రించేందుకు తమవంతు కృషిచేశారని చెప్పొచ్చు. అయితే అవినీతిముందు వారు ఓడిపోయారని చెప్పలేం కానీ విజయం మాత్రం సాధించలేకపోయారు. ఫలితంగా పొగమంచులా విస్తరించిపోయింది. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అవినీతి కూడా అదేస్థాయిలో చొచ్చుకుపోతున్నది. గతంలో లేదనికాదు. ఇప్పుడది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దూపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బంధిపోటు దొంగలు కూడా దోపిడీకిదోపిడీకి కొంత వ్యవధి ఇస్తుంటారు. కానీ కొందరు అధికారులు ఆ సమయం కూడా ఇవ్వడం లేదు. అవినీతి రకరకాలుగా ఉంటుంది. అందులో ఒక రకం మూడోమనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడోనేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సందర్భాలను, వదంతులను, ఆరోపణలను, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి వనరుల తాహతులను బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే తప్ప ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్టు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి కొంత కష్టపడాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి పటిష్టమైన వ్యూహాలతో వలపన్ని వెలికి తీస్తున్నారు. మరొక అవినీతి బాహాటంగా ప్రజలందరి ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పట్టించుకోకపోతే అది సమాజానికి తూట్లు పొడుస్తుంది. ప్రస్తుతం లక్షలాది రూపాయల లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధికశాతం అధికారులు రెవెన్యూ, మున్సిపల్ తదితర ప్రభుత్వ శాఖలు ప్రజలతో నేరుగా సంబంధాలు ఉండేవే. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న శాఖల్లో ఉన్న ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడం లేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. ఇటు రాష్ట్రాల్లోని ఎసిబిని కానీ, అటు కేంద్ర పరిధిలోని సిబిఐ దాడులు అంటే పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో అంతోఇంతో భయభక్తులు ఉండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకువెళితే సమాజంలో విలువ ఉండదని జంకుబిడియం ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. అవినీతిపరులకు వత్తాసుపలికే రాజకీయ నాయకులు కూడా లేకుండాపోలేదు. కొందరు వీరికి రక్షకులుగా నిలబడుతున్నారు. వీగిపోతున్న కేసులు ఇందుకు బలంచేకూరుస్తున్నాయి. పట్టుబడిన కేసులు ఏమవుతున్నాయి? న్యాయస్థానంలో రుజువుకాక శిక్షల నుంచి తప్పించుకొని నిర్దోషులుగా బయటపడి ఇంట్లో కూర్చొని జీతాలు మొత్తం ఎలా తీసుకోగలుగుతున్నారు? ఈ కేసుల వెనుక ఏం జరుగుతున్నది? యేళ్ల తరబడి విచారణలో ఎందుకు జాప్యం జరుగుతున్నది. ఎన్ని కేసుల్లో శిక్షలు పడుతున్నాయి? తదితర విషయాలు పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఎసిబికి చిక్కిన కేసుల్లో నుంచి బయటపడడమే కాదు కొందరు దర్జాగా ప్రమోషన్లు పొందుతున్నారు. ఈ దాడులు కానీ, చట్టాలు కానీ ఏమీ చేయలేకపోతున్నాయనేది ఎన్నోసార్లు బయటపడింది. ఇదే అవినీతి విస్తరించడానికి ప్రధాన కారణమవుతున్నది. దీనికి రాజకీయ అవినీతి తోడవుతున్నది. ఉన్నత స్థాయిలో అవినీతిని నియంత్రించకుండా కిందిస్థాయిలో దాడులు చేయడంవల్ల పెద్ద ప్రయోజనాలు కన్పించడంలేదు. గతంలో రాజకీయ అవినీతిని నిరోధించేందుకు వెనుకాడబోమనే సంకేతాలు ఇచ్చేందుకు ఒక ముఖ్యమంత్రి తన క్యాబినెట్‌లోని ఒక మంత్రికే లంచం ఇప్పించి పట్టించి ఇంటికి పంపారు. అప్పట్లో అది సంచలనం సృష్టించింది. ఏది ఏమైనా అవినీతిని నియంత్రించకుండా ఆశించిన మేరకు అభివృద్ధి సాధించడం అసాధ్యం. కానీ అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించివేయడం అంత సులభంకాదు. దానికి ఎంతో ధైర్యం త్రికరణశుద్ధి వీటన్నింటిని మించి రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోగల్గిన గుండె కావాలి. ●

# యుద్ధాలు అన్ని అనర్థాలకు మూలం

కనుమ ఎల్లారెడ్డి

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి పిలుపు చాలా వింతగా ఉంది. హింస వద్దు అని చెబుతూనే ఉన్నారు. బాగానే ఉంది. మరి దాదాపు రెండు సంవత్సరాలుగా సాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధంలో ఎందరో సైనికులు, సామాన్య పౌరులు మరణించారు. యుద్ధాన్ని నివారించి ఉంటే నిజంగానే గుటేర్రస్‌ను పలువురు కొనియాడేవారు. ఆ అవకాశం ఆయనకు లేదు. ఇప్పటికే పశ్చిమ ఆసియా నిప్పుల కుంపటిలా ఉంది. గాజాలో దీన పరిస్థితులు పొడుచూపిస్తున్నాయి. ఈ దిశలో ఆయన పిలుపు, గాజాలో జరుగుతున్న మరణకాండ భద్రతా సమితి ముందు ఉంచారు. ఇజ్రాయెల్ దేశం అటు పాలస్తీనా, ఇటు లెబనాన్‌పై దాడులు చేస్తోంది. లెబనాన్‌పై దాడి ఎందుకు? ఇజ్రాయెల్ దాడిని ఖండించాలి. ఇప్పటికే నిత్యం పాలస్తీనీయులు ప్రాణాలుకోల్పోతున్నారు. ఆర్థిక వ్యవస్థ పతనమైంది. పాలస్తీనా పన్నులు, ఆదాయంలో అధిక వాటా ఇజ్రాయెల్‌కే వస్తోంది. ఫలితంగా పాలస్తీనాలో నిరుద్యోగం, పేదరికం పెరిగింది. అందుకే ఘర్షణాత్మక ధోరణి పెరిగింది. ఇటువంటి ప్రమాదకర పరిస్థితులు నివారించాలి. ఈ స్థితిలో గుటేర్రస్ పిలుపు ఇవ్వడం సహేతుకమే అయినా ఎక్కడాశాంతి లేకపోవడం దురదృష్టకరం. ఐక్యరాజ్యసమితి పుట్టిందే శాంతి కొరకు. విశ్వంలో ఎక్కడా ఏ దేశం కూడా యుద్ధ వాతావరణం సృష్టించకూడదు. కాని అందుకు విరుద్ధంగా జరుగుతోంది. నిత్యం పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోతున్నారు. దాడులు చేయడం ఇజ్రాయెల్ ఆపటం లేదు. మరో వంక ఉక్రెయిన్, రష్యా భీకర పోరాటం సాగిస్తూనే ఉన్నాయి. ఏ దేశంది పై చేయో అర్థం కాని దిశలో ఉంది. ఒక్కోసారి ఉక్రెయిన్‌ది పై చేయి అయితే మరోసారి రష్యాది పైచేయిగా ఉంటోంది. వీరి యుద్ధమే ప్రస్తుత సమస్యగా ఉంటే, తాజాగా ఇజ్రాయెల్ చేసే దాడులు కలవరపెడుతున్నాయి. శాంతి సాధించాలి అన్న గుటేర్రస్ పిలుపు నీటి మూటగానే మిగిలింది. ఇది ఆయనతో తేలే విషయం కాదు. అగ్రరాజ్యం నిబద్ధతతో రంగంలోకి దిగితే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ గాజాపై చేసేదాడులు. ఇంకా ప్రపంచంలో అక్కడక్కడ జరిగే అశాంతి సంఘటనలు ఆగుతాయి. అయితే ఇక్కడ దేశాలు మా అంతరంగిక విషయాలపై జోక్యం చేసుకోకూడదు అంటాయి. అందుకే అమెరికా రంగంలోకి దిగకుండా ఐక్యరాజ్యసమితిని రంగంలోకి దింపాలి. సమితి కార్యదర్శి మాట వినని దేశానికి ఏ దేశం మద్దతు పలకకూడదు. ఎటువంటి సహాయ, సహకారం ఇవ్వకూడదు. ఇది కచ్చితంగా చేస్తే దేశాలు దారిలోకి వస్తాయి. ఐక్యరాజ్య సమితి బలహీనంగా ఉన్నందున ఇన్ని ఘోరాలు జరుగుతున్నాయి. కార్యదర్శి మాటకు తిరుగు ఉండకూడదు. శాంతిని నెలకొల్పడమే ఆయన విధి. ఆయన మాటకు విలువ లేకుండాపోతే ఐక్యరాజ్యసమితి ఎందుకు? దానికి కార్యదర్శి ఎందుకు? కార్యదర్శి చెప్పే మాటలు బాగానే ఉంటాయి. కాని ఆచరణలో ఎక్కడా అమలు కావడంలేదు. విశ్వం అంతా బిక్కు, బిక్కుమనే ఉంటోంది. ఏ దేశం ఎప్పుడు దాడిచేస్తుందో, ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో తెలీదు. ఈదిశలో మనకు ముస్సోలిని మాటలు 'అంతర్జాతీయ కులపిచ్చివాడు కనే కల' అనే మాటలు గుర్తుకు వస్తున్నాయి. అంటే ప్రతి దేశం ఇతర దేశాలను ఆక్రమించుకోవాలనే ప్రగాఢ కోరిక ఉంది. ముస్సోలిని మాటలు అక్షరసత్యం. నేడు అదే కనపడుతోంది. అంతా అశాంతే. ఇక ఎక్కడ ప్రశాంతత. ఇది ప్రశ్నగానే మిగిలిపోతుంది. దేశాలు, నాయకులు విజ్ఞతతో ఆలోచించాలి. యుద్ధాలు అన్ని అనార్థలకు మూలం అనే విషయాన్ని గ్రహించాలి. విశ్వశాంతి కొరకు ప్రతి చిన్న, చితక, పెద్ద దేశాలు ముందుకు రావాలి. ఈ దేశాలతో పాటే నాయకులు, దేశ పౌరులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు గళమెత్తితే శాంతి యావత్ ప్రపంచ శాంతిబాటలో పయనిస్తుంది. ఫలితంగా ప్రతిదేశం ప్రతిపౌరుడు సంతోషిస్తాడు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితికి ఎనలేని జవసత్వాలు సమకూరుతాయి. ప్రపంచ శాంతే మనమందరం కోరుకుందాం. ●

# ఆర్థిక, సామాజిక అసమానతలు తొలిగేదెలా?

మేకిరి దామోదర్

భారత ప్రజానీకం ఎవరిని నమ్మాలి. మానవ జీవన ప్రస్థానమంతా నమ్మకం మీదనే ఆధారపడి ఉంటుంది. అది మన కుటుంబవ్యవస్థ, వృత్తి, ఉద్యోగాలు వాణిజ్యం, పరిపాలన, అనుబంధాలు ఏమైనా నమ్మకం మీదనే ఆధారపడి ఉంది. నమ్మకం అమ్మకమైతే పతనమే. మనిషి నమ్మి మోసపోతే కలిగే బాధ అనుభవించే వాడికే తెలుస్తుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు పాలకులను నమ్మి ఓటేసి అధికార పీఠాన్ని అప్పగిస్తే? ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మనదేశంలో విలాసవంతమైన జీవితాల్లో నాయకులు, ధనికులు బీజీబీజీగా ఉన్నారు. జీవన భారం భరించలేక కడుపులు మాడ్చుకుంటూ పేదరికం కబంధహస్తాల్లో పేదలు నలిగిపోతున్నారు. వీరికి నిలువ నీడ లేదు. పూట గడవడం లేదు. దేశంలో అప్పులు పెరిగిపోతున్నాయి. ధనవంతుల ఆస్తులూ పెరిగిపోతున్నాయి. మరి ఎక్కడికిపోతుంది దేశ సంపద. స్వాతంత్ర్యం తరువాత ప్రజాపాలనలో దేశ సంపద ఎవరిపాలైందో ప్రభుత్వ గణాంకాలే రూఢీ చేస్తున్నాయి. ప్రజలకు సేవ చేస్తామని పాలనాపగ్గాలు చేపట్టిన వారు దేశంలో నింగి నుండి నేల వరకు అన్నింటిటోకున కార్పొరేట్, పారిశ్రామికులను కారుచౌకగా అమ్మేస్తున్నారు. మరోవైపు వారికి రాయితీలు, పన్నులు మినహాయింపులు, ఇస్తూ, ఆర్థిక ఎదుగుదలకు మనం ఎంచుకున్న పాలకులే తోడ్పడుతున్నారు. ఓటేసిన ప్రజల బాగోగులు విస్మరిస్తున్నారు. అలా దేశంలో గుప్పెడు మంది చేతిలో జాతి సంపద చేరడం అభివృద్ధి అని చెప్పడం ఈ నాయకులకుభావ్యమా! ఇది ఉంటే గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో దేశంలో పేదరికంలో ఎలాంటి మార్పులేదు. అంతేకాదు భారతదేశంలో పేదరికం తగ్గలేదని ప్రపంచ బ్యాంక్ తాజా నివేదిక చెప్పింది. ఇలా కేంద్ర ప్రభుత్వం తను అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా వాస్తవాలను కప్పి పెడుతుంది. అధికారిక సమాచారాన్ని తారుమారు చేస్తుంది. గణాంకాలను రాజకీయ ఆయుధాలుగా, ఓటు బ్యాంకుగా మార్చుకుంటూ ఎన్నికల ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తుంది. ఒకప్పుడు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టిన జాతీయ గణాంకాల వ్యవస్థ ఇప్పుడు ప్రభుత్వ చర్యల కారణంగా బలహీనపడి, విశ్వసనీయతను కోల్పోతున్నది. ఇలాంటి చర్యల మూలంగా వాస్తవాలు మరుగున పడుతున్నాయి. సర్వేల ఫలితాలు అటకెక్కుతున్నాయి. ఇలా అయితే వాస్తవాలు ప్రజలకు తెలిసేదేలా? ఇప్పుడు మన దేశంలో సాధారణ ఎన్నికలకు చేరువవుతున్న వేళ చివరి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల చివరినుంచి



పదిరోజుల పాటు జరగ బోతున్నాయి. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశాల అనంతరం ఏక్షణమైనా ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కావున కేంద్ర ప్రభుత్వం ఇంకొన్ని ఓటు బ్యాంకు కీలక నిర్ణయాలు తీసుకోవచ్చనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, నల్లధనం తెస్తామని ఉన్న కరెన్సీని రద్దుచేసి ఆ తర్వాత రిజర్వ్ బ్యాంక్ వేదికగా ధనికులకు పక్షపాతం వహిస్తూ దేశాన్ని అప్పుల పాలు చేసింది. బుల్లెట్ ట్రైన్ చూపిస్తూ, రైల్వేలనే అమ్మేసింది. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉద్యోగాలే లేకుండా చేశారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ అని విద్యను ప్రభుత్వం ఆధీనంలో లేకుండా అమ్మేస్తూ, అశాస్త్రీయతను పెంచి పోషించారు. ఉపాధిలేమి, నిరుద్యోగం, రైతు ఆత్మహత్యలు, అధిక ద్రవ్యోల్బణం, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటివాటిపై పన్నులతో పాటు ఆకాశాన్నితాకుతుంటే, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల కారణంగా ప్రజల పరిస్థితి ఇప్పుడు 'మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా' మారింది. కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో పేద, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడుతున్నారు. తాజాగా బిల్కిస్ బానో కేసులో సుప్రీం కోర్టు తీర్పు గుజరాత్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తప్పు పట్టిన తీరు ఇలాంటి పరిస్థితుల నుండి దేశ ప్రజలను దృష్టి మళ్లించడానికి మత రాజకీయాలను, భావోద్వేగాలను రెచ్చగొట్టి రాబోవు ఎన్నికల్లో లబ్ధికోసం ఓటు బ్యాంకు విన్యాసాలకు పూనుకుంటున్నారు. భారత రాజ్యాంగం మేరకు ప్రజలకు మత స్వేచ్ఛ ఉంది, కానీ ప్రభుత్వానికి లేదనే వాస్తవాన్ని గ్రహించాలి. ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటున్న రాజకీయ పార్టీకి, ప్రజల మత విశ్వాసాలకు సాధనంగా మారడాన్ని అనుమతించకూడదని స్పష్టం చేయాలి. ఇక పౌరులు ఎన్నికలు సమీపిస్తున్న వేళ సంక్లిష్ట భావోద్వేగ పరిస్థితులను విచక్షణతో ఆలోచిస్తూ ఎన్నికల్లో ఓటుకోసం వచ్చిన వారిని నిలదీయాలి. సార్వత్రిక ఎన్నికల ముందు ఓటర్లు ప్రభుత్వాన్ని నిలదీసేలా అవగాహన పెంచుకోవాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించారా! ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం ఏం చేసింది, చేస్తుంది? ప్రజలకు వైద్యం, ఆరోగ్యం, విద్య అందుబాటులో ఉంచేందుకు ఏం చేస్తుంది? ఇలా ప్రజల జీవన వికాసానికి, అభివృద్ధికి తోడ్పడే అంశాలను పక్కన పెట్టే ద్వంద్వ విధానాలను గురించి ప్రజలు విజ్ఞతతో అర్థం చేసుకోవాలి. పాలకులకు ప్రజల జీవన స్థితిగతులపై కనీస పరిజ్ఞానం ఉండి తీరాలి. ఎందుకంటే వారి జీవితాలను బాగు చేయాలంటే అవగాహన అవసరం. ప్రజలు ఎలా జీవిస్తున్నారు, వారు ఏం పని చేస్తున్నారు. ఎంత ఆర్జిస్తున్నారు. ఆదాయం- సంపదల్లో, సామాజిక లింగ పరమైన అసమానతలు, కనీస సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? విద్యా నైపుణ్యాలు ఏస్థాయిలో ఉన్నాయి వంటివాటిని ప్రభుత్వం వాస్తవాలు తెలియ జేయకుండా, వీటిపై దృష్టిసారించకుండా రెచ్చగొడుతూ మతాలకు రాజకీయ రంగు పులమడం ఎంతమాత్రం క్షేమం కాదు. ●



# గుర్రపు బగ్గీలో ఇరుదేశాధినేతలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఈ రోజు జనవరి 26న భారత రిపబ్లిక్ డే వేడుకలు దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ యేడాది భారత గణతంత్ర ఉత్సవాలకు విశిష్ట అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ విచ్చేశారు. కాగా మేక్రాన్ రాష్ట్రపతి భవన్ నుంచి భారత ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ముతో కలిసి ఓ ప్రత్యేక గుర్రపు బగ్గీలో రిపబ్లిక్ డే పరేడ్‌కు వేదికగా నిలిచిన కర్తవ్యపథ్‌కు తరలివచ్చారు. ఆరు గుర్రాలు పూన్చిన ఈ వాహనం వెనుక ఎంతో చరిత్ర ఉంది. సాధారణంగా రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరయ్యే విదేశీ అతిథులకు సాయుధ లియోసిన్ వాహనంలో తీసుకువస్తారు. అయితే సుదీర్ఘ విరామం తర్వాత ఈ గుర్రపు బగ్గీని వినియోగించారు. ఇది బ్రిటిష్ పాలన నాటి వాహనం. అప్పట్లో దీంట్లో వైస్రాయ్ ప్రయాణించేవారు. అతి ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల్లోనే దీన్ని ఉపయోగించేవారు.అయితే స్వాతంత్ర్యం వచ్చాక దేశ విభజన జరగడం తెలిసిందే. భారత్, పాకిస్తాన్ విడిపోయే సమయంలో ఈ విలాసవంతమైన గుర్రపు బగ్గీ ఎవరికి దక్కాలన్న దానిపై పేచీ వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇరు దేశాల అంగీకారంతో టాస్ వేశారు. భారత్ తరపున కల్నల్ ఠాకూర్ గోవింద్ సింగ్, పాకిస్తాన్ తరఫున సైన్యాధికారి సహబ్ జాదా యాకూబ్ ఖాన్ టాస్‌లో పాల్గొన్నారు. అయితే ఆ నాణెం భారత్‌కు అనుకూలంగా పడడంతో అరుదైన వాహనం భారత్ సొంతమైంది. దీన్ని కొన్నాళ్ల పాటు రాష్ట్రపతి వినియోగించారు. పార్లమెంటులో పదవి ప్రమాణ స్వీకారం కోసం రాష్ట్రపతి భవన్‌నుంచి పార్లమెంట్‌కు వెళ్లేటప్పుడు ఉపయోగించారు. రిపబ్లిక్ డే ఉత్సవాల ముగింపు కార్యక్రమం బీటింగ్ ద రిట్రీట్ లోనూ ఇది దేశాధ్యక్షుడి వాహనంగా వినుతికెక్కింది. మళ్లీ 2014లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ బీటింగ్ ద రిట్రీట్ కార్యక్రమానికి హాజరవుతూ దీంట్లోనే ప్రయాణించారు.



# గణతంత్ర పేరేడ్‌ను నడిపించిన నారీమణులు

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత పరేడ్‌లో నారీ శక్తి వెల్లివిరిసింది. జాతీయ మహిళా శక్తికి ప్రతీకంగా ఈసారి ప్రజాస్వామిక విలువలు ప్రతిబింబించేలా ఈసారి పరేడ్ ను నిర్వహించారు. చరిత్రలోతొలిసారిగా త్రివిధ దళాలకు సైనికుల స్థానంలో నారీమణులు.మన సైనిక అమేయశక్తిని చాటా చెప్పారు.దేశభద్రతలో నారీ శక్తిని వీక్షించి భారతీయులు ఉప్పొంగి పోయారు. నాలుగు ఎంఐ-17వి హెలికాప్టర్లు ధ్వజ ఆకృతిలో విన్యాసాలు ప్రదర్శించాయి. ఈ సారి పరేడ్‌లో 90మంది సభ్యుల ఫ్రాన్స్ దళం కూడా పాల్గొంది. ఫ్రెంచ్ దళం ప్రదర్శన సమయంలో రఫేల్ యుద్ధవిమానాలు గగనతలంలో విన్యాసాలు చేశారు.మహిళా అధికారులు దీప్తి, రాణా, ప్రియాంకసేవ్‌దా, ఆయుధ లోకేషన్ గుర్తింపు రాడార్,పినాక రాకెట్ వ్యవస్థలకు నేతృత్వం వహించారు.చరిత్రలో తొలిసారి అందరూ మహిళలే సభ్యులుగా ఉన్న త్రివిధ దళాలు పాల్గొన్నాయి. అగ్నివీరులు కూడా ఉన్నారు. ఆత్మనిర్భర్ నారీశక్తి థీమ్ నేపథ్యంతో ఆకట్టుకుంది. ఎయిర్‌ఫోర్స్ మార్చ్‌కి స్క్వాడ్రన్ లీడర్లు రశ్మిఠాకూర్, సుమితా,యాదవ్,ప్రతితి అహ్లువాలియా, ఫ్లైట్ లెఫ్టినెంట్ కీర్తి రోహైల్ నేతృత్వం వహించారు. 260 మంది సీఆర్పీ,బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ మహిళా సైనికులు 'నారీశక్తి' పేరుతో విన్యాసాలు చేశారు. 300 ఏళ్ల శాపర్స్ రెజిమెంట్ చరిత్రలో పురుషులే ఉన్న బృందానికి ఒక మహిళ నాయకత్వం వహించారు. 31ఏళ్ల మేజర్ దివ్యత్యాగికి ఈ అవకాశం దక్కింది. ఈ ఏడాది ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కారాలు అందుకు 19 మంది పరేడ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 16శకటాలు పరేడ్ లో పాల్గొన్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ శకటాలున్నాయి. వీటితోపాటు సాముజిక, ఆర్థిక,శాస్త్రసాంకేతిక రంగానికి చెందిన మహిళలు ప్రదర్శించిన 10శకటాలు ఆకట్టుకున్నాయి.



# భారత్ విద్యార్థులకు మేక్రాన్ గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత విద్యార్థులకు 2030 నాటికి దాదాపు 30 వేలమంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ ప్రకటించారు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. మరింత ఎక్కువ మంది భారత విద్యార్థులు ఫ్రాన్స్‌లో చదువుకునేలా దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. 2030 నాటికి దాదాపు 30వేల మంది విద్యార్థులను ఆహ్వానించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. భారత విద్యార్థులకు ఫ్రాన్స్ ఏవిధంగా తోడ్పాటునందించనుందో మెక్రాన్ వివరించారు. ఫ్రెంచ్ మాట్లాడలేని విద్యార్థులకోసం విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేకంగా అంతర్జాతీయ తరగతులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివిధ సంస్థ భాగస్వామ్యంతో ఒక నెట్‌వర్క్‌ను సృష్టిస్తామని వివరించారు. ఫ్రాన్స్‌లో చదివిన పూర్వవిద్యార్థులకు వీసా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. ఫ్రాన్స్‌లో చదివిన భారత విద్యార్థులకు వీసా ప్రక్రియ క్రమబద్ధీకరించబడుతుందని మెక్రాన్ వెల్లడించారు.

భారత్‌లో రెండు రోజుల పర్యటన నిమిత్తం మెక్రాన్ ప్రత్యేక విమానంలో జైపూర్ నగరానికి చేరుకున్నారు.జైపూర్ శివారులోని ఆమెర్‌కోటను మెక్రాన్ సందర్శించారు. ప్రధాని మోదీ ఆయనకు రామమందిర నమూనాను కొనుగోలు చేసి బహుకరించారు. నేతలిద్దరు సాహూ చాయ్ వాలా వద్ద మసాలా టీ సేవిస్తూ కబుర్లు చెప్పుకున్నారు. తర్వాత ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు.

# భారత్‌తో ఆటలొద్దు..పశ్చిమ దేశాలకు పుతిన్ హెచ్చరిక

**మాస్కో, జనవరి 26:** భారత్ అనుసరిస్తోన్న విదేశీ విధానంపై ప్రశంసలు కురిపించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలా పాటించడం నేటి ప్రపంచంలో అంతసులభం కాదన్నారు.ఆ దేశ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు బయట ఆటలు ఆడే ప్రయత్నాలకు భవిష్యత్తు ఉండదన్నారు. 'రష్యన్ స్టూడెంట్ డే' సందర్భంగా కాలినింగ్రాడ్ ప్రాంతంలోని యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించిన పుతిన్ ప్రధాని మోదీని మరోసారి ప్రశంసించారు. స్వతంత్ర విదేశీ విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. నేటి ప్రపంచంలో అది అంత తేలికగా కాదు. సుమారు 150 కోట్ల జనాభా కలిగిన భారతదేశం ఆ హక్కు ఉంది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న దేశాల్లో భారత్ ఒకటి. అది కూడా ప్రస్తుత ప్రధాని మోదీ నాయకత్వం వల్లే ఆయన



సామర్థ్యం వల్లనే భారత్ ఇంతటి వేగం పుంజుకుంది. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా మోదీ నిర్ణయాలు తీసుకుంటారని ఊహించడం అసాధ్యం. ఈ క్రమంలో భారత్ ఆ దేశ నాయకత్వంపై రష్యా ఆధారపడవచ్చు అని పుతిన్ పేర్కొన్నారు. భారత్‌లో రాజకీయ పలుకుబడి కోసం ఆటలాడవద్దని బయటిశక్తులను హెచ్చరించిన ఆయన అటువంటి ప్రయత్నాలకు భవిష్యత్తు ఉండదన్నారు.భారత్‌కు గొప్ప సంస్కృతి ఉంది. వైవిధ్యంతో పాటు ఎంతో ఆసక్తిగా ఉంటుంది. జాతీయ టీవీ ఛానళ్లలో భారతీయ సినిమాలను ప్రసారం చేసే అతికొద్ది దేశాల్లోన రష్యా ఒకటి . ఇలా మరే దేశం చేస్తుందని అనుకోవడంలేదు. నరేంద్ర మోదీ నాయకత్వంలో మొదలైన మేక్ ఇండియా కార్యక్రమాన్ని రష్యాతోపాటు ఎన్నో దేశాలు విన్నాయి. ఈ ప్రణాళికలన్నింటినీ ఆచరణలోపెట్టేందుకు భారత భాగస్వామ్యంతో కలిసి ప్రయత్నిస్తున్నాం. 23 బిలియన్ డాలర్లతో రష్యాకు చెందిన రోజ్ నెఫ్ట్, ఒడమరు శుద్ధి కర్మాగారం కొనుగోలు, గ్యాస్ స్టేషన్లు, పోర్టులు తదితర రంగాలోలన పెట్టుబడులను ఆయన ప్రస్తావించారు.

# హౌతీలను కట్టడిచేయాల్సిందే

## ఇరాన్‌ను హెచ్చరించిన చైనా

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఎర్రసముద్రంలో నౌకలపై దాడులు జరుగుతోన్న వేళ.. హౌతీలను నిలువరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు కొంతకాలంగా నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. ఎర్రసముద్రంలో ఈ దాడుల్ని నిలువరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. చైనా ప్రయోజనాలకు ఏ విధంగా నైనా హాని కలిగితే.. ఆ ప్రభావం టెహ్రాన్‌తో ఉన్న వ్యాపార సంబంధాలపై పడుతుంది. అందుకే సమయమనం పాటించాలని హౌతీలకు చెప్పండి అని డ్రాగన్ చెప్పినట్లు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థతులు కొనసాగుతోన్న వేళ.. నౌకలపై వరుస దాడులు చోటు చేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్‌కు వెళ్తే, అక్కడి నుంచి వచ్చే నౌకలు, లేదా ఇజ్రాయెల్‌తో సంబంధమున్న నౌకలను తాము లక్ష్యంగా చేసుకుంటున్నట్లు హౌతీ రెబల్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌కు వస్తున్న ఓ నౌకను హైజాక్ చేయడంతో పాటు భారత్‌లో తయారైన జెట్ ఇంధనాన్ని తీసుకెళ్తోన్న ఆర్డ్‌మోర్ అనే నౌకపైనా దాడికి యత్నించారు.పశ్చిమాసియా, ఐరోపా మధ్య ఉన్న కీలక వాణిజ్య మార్గంలో ఎర్రసముద్రం ఉంది. అంతర్జాతీయ సాగర వాణిజయంలో 12 శాతం ఈ మార్గం ద్వారానే సాగుతుంది. చమురు, సహజవాయువు, ఆహార ధాన్యాల నుంచి బొమ్మలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల వరకూ అనేకం రవాణా అవుతుంటాయి. ఎర్రసముద్రంలో ఉద్రిక్తతలు తారకస్థాయికి చేరడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఫలితంగా ప్రపంచంలోని అతి పెద్ద షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గాన్ని వీడుతున్నాయి. ఈ సమయంలో చైనానుంచి హెచ్చరిక వచ్చింది. టెహ్రాన్‌తో తమ సంబంధాలు ఎలా ప్రభావితమవుతాయనే దానిపై చైనా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఇరాన్ వర్గాలు తెలిపాయి. దశాబ్ద కాలంగా ఆ దేశానికి డ్రాగన్ అతి పెద్ద భాగస్వామిగా ఉంది. గత ఏడాది ఆ దేశముడి చమురు ఎగుమతుల్లో 90శాతానికి పైగా చూనా కొనుగోలు చేసింది.

# దౌత్యపరమైన వివాదాల్లోనూ 'రిపబ్లిక్‌డే' శుభాకాంక్షలు చెప్పిన కెనడా

**న్యూఢిల్లీ, జనవరి 26:** భారత్ విషంలో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ నెపథ్యంలో కెనడా భారత్‌కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పింది. రిపబ్లిక్ డే వేడుకుల ఘనంగా జరుగుతున్న వేళ ప్రపంచదేశాలు శుభాకాంక్షలు చెప్తున్నాయి. కెనాడా కూడా విషెస్ చెప్పింది. 'భారత్‌కు గణతంత్ర శుభాకాంక్షలు' అంటూ ఢిల్లీలోని హైకమిషనర్ కార్యాలయం హిందీ, ఇంగ్లీష్‌లో పోస్టు పెట్టింది. ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ఎజెంట్ల పాత్ర ఉందంటూ కెనడా ప్రధాని ట్రూడో చేసిన ఆరోపణలతో సంబంధాలు దెబ్బతిన్నాయి. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్‌పేరు చేర్చి న



ట్రూడో ప్రభుత్వం ఈ ఉద్రిక్తలకు మరింత ఆజ్యం పోసింది. అమెరికా, అస్ట్రేలియా, రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాల నుంచి మనకు రిపబ్లిక్ డే సందేశాలు అందాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఈ వేడు కలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# ప్రపంచంలోనే తొలిసారి మరణశిక్షకు నెట్రోజన్ గ్యాస్!



**న్యూఢిల్లీ, జనవరి 26:** తొలిసారి స్వచ్ఛమైన నెట్రోజన్ గ్యాస్ వినియోగించిం ఓ ఖైదీకి అమెరికాలో మరణశిక్ష అమలు చేశారు.1988లో ఓ మతాధికారి భార్య ఎలిజబెత్ సెనెట్‌ను హత్య చేసిన కేసులో కెన్నెత్ స్మిత్(58)కు దీనిని అమలు చేశారు. మరణశిక్షకు ముందు స్మిత్ మాట్లాడుతూ నేడు అలబామా మానవ్వాన్ని ఒక అడుగు వెనక్కితీసుకెళుతోంది.నాకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాల్లుఅని పేర్కొన్నారు. తర్వాత అతడికి అధికారులు మాస్కులు బిగించారు. దాని నుంచి నైట్రోజన్ గ్యాస్ పంపించడం మొదలు పెట్టారు. దాదాపు ఏడు నిమిషాల్లో అతడిశిక్ష అమలు పూర్తయిందని అధికారులు వెల్లడించారు. అతడి మరణాఇన్న అలబామా గవర్నర్ ధ్రువీకరించారు.ఎవ్యవస్థలో లోపాలను వాడుకుని దాదాపు 30ఏళ్లపాటు తప్పించుకున్నాడు. చివరికి తన నేరానిక బాధ్యత వహించాడు అని వ్యాఖ్యానించారు. డెత్‌పెనాల్టీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ప్రకారం ప్రపంచంలో స్వచ్ఛమైన నెట్రోజన్ గ్యాస్ వాడి మరణశిక్ష అట్మోర్‌లోని హోల్మన్ కరెక్షన్ ఫెసిలిటీకి తీసుకెళ్లారు. అలబామాలోని కొల్బెర్ట్ కౌంటీలో ఛార్లెస్ సెనెట్ అనే ఫాస్టర్ భారీగా అప్పులు చేశాడు. ఈ నేథ్యంలో భార్య ఎలిజబెత్ చనిపోతే ఆమె పేరిట బీమా సొమ్ము దక్కించు కోవాలని భావించి చంపేందుకు గ్రే విలియమ్‌స అనే వ్యక్తికి కాంట్రాక్ట్ ఇచ్చాడు. 1.000 డాలర్ల చొప్పున సుపారీ ఇచ్చి కెన్నెత్ స్మిత్,జాన్‌ఫ్రాస్ట్ పార్కును పురమాయించాడు. వారు 1988లో మార్చిలో ఎలిజమెత్‌ను హత్య చేశారు. ఈకేసులో పోలీసులు భర్త ఛార్లెస్‌ను అనుమానించి విచా రించారు. దర్యాప్తు అధికారుల బృందం నోటి నుంచి హంతకుల పేర్లు బయటకు వచ్చసరికి తాను దొరికి పోయినట్లు భావించాడు. విచారణ అనంతర చర్చికి వెళ్లి అక్కడ తనకుటుంబాన్ని కలుసుకున్నారు. నేరం చేసినట్లు వారికి చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎలిజబెత్ మరణించిన ఎనిమిదిరోజు ఈ ఘటన జరిగింది. దంపతుల మృతేదహాలను ఒకే చోట సమాధి చేశారు.గ్రేవిలియమ్స్ జీవితఖైదు విధించగా జైలో మరణించారు. హంతకుల్లో ఒకడైన జాన్‌ఫ్రాస్ట్‌కు 2010 మరణశిక్ష అమలు చేశారు.

మరో నిందితుడు స్మిత్ మాత్రం తాను దాడిలో పాల్గొనలేదని న్యాయ పోరాటం చేశారు. చివరికి దోషిగా తేలాడు. 2022లో విషపూరిత ఇంజెక్షన్ ఇచ్చి మరణ శిక్షను అమలు చేయాలని కోర్టు నిర్ణయించింది.డెత్ వారెంట్ ముగిసిపోయింది. చివరిక ఎన్నడూ పరీక్షించన మరణశిక్ష విధానాన్ని ప్రయోగించాలని న్యాయమూర్తి సూచించగా తాజాగా అమలు జరిగింది.

# శబరిమల యాత్రికులకు ఉచిత బస్సు

## కేరళకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**తిరువనంతపురం, జనవరి 26:** అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల వచ్చే భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించేందుకు అనుమతి వ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో విశ్వహిందూ పరిషత్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను విచారణకు చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కేరళ ప్రభుత్వానికి నోటీసు జారీచేసింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశించింది. గత యేడాది విహెచ్‌పి ఇటువంటి పిటిషన్‌ను దాఖలు చేయగా కేరళ హైకోర్టు కొట్టివేసింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నడుపుతున్న బస్సులు సరిపోవడం లేదని, దీంతో భక్తులు అధిక సమయం నిరీక్షించాల్సి వస్తోందని విహెచ్‌పి వాదిస్తోంది. అందువల్ల ఉచితంగా బస్సులు నడపటానికి అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. విహెచ్‌పి తరఫున వాదనలు వినిపించిన సీనియర్ లాయర్ వి. చితంబరేష్ భక్తులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని భావిస్తున్నట్లు తెలిపారు. నీలక్కల్, పంబా మార్గంలో కాదా? అని ధర్మాసనం



ప్రశ్నించగా ఈ మార్గాన్ని దేవస్వం నిర్వహిస్తోందని, తమ పథకం ఆ మార్గంలో కాదని సీనియర్ న్యాయవాది చెప్పారు. శబరిమల దిగువన ఉన్న పంబ వరకు యాత్రతికులను ప్రైవేట్ వాహనాల్లో వెళ్లేందుకు ఇప్పటి వరకు అనుమతించాలని తెలిపారు. కొండలమీదుగా మరో 4 కి.మీ. నడుచుకుంటూ అయ్యప్ప సన్నిధానానికి చేరుకోవచ్చు. అయితే కొవిడ్ కారణంగా నీలక్కల్ వద్ద పంబకు 22 కిలోమీటర్ల ముందే ప్రైవేట్ వాహనాల ప్రవేశాన్ని నిలిపివేశారు. నీలక్కల్ నుంచి పంబకు వెళ్లేందుకు యాత్రికులు కెఎస్ ఆర్‌టిసి బస్సులపైనే ఆధారపడాల్సి వస్తోంది. కెఎస్ఆర్‌టిసి ఛార్జీలు, పండుగ ఛార్జీలను ఎక్కువగా వసూలు చేస్తోంది. నీలక్కల్‌లోని డిపోలో యాత్రికులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. సుదీర్ఘ నిరీక్షణ కారణంగా ఈ సీజన్‌లో కొండపైకి వెళ్లే మార్గంలో ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోయింది అని ధర్మాసనానికి వివరించారు. ప్రతిపాదిత ఉచిత సర్వీస్ బస్సు మధ్యలో ఆగదు లేదా పంబ వద్ద పార్కింగ్ ఉండదని చెప్పారు. అయితే దీనికి కేరళ హైకోర్టు అనుమతి నిరాకరించింది. కాంట్రాక్ట్ క్యారేజికి ప్రత్యేక అనుమతి ఇవ్వడం కారిడార్ పరిమితితో స్టేజ్ క్యారేజ్‌తో సమానమని అభిప్రాయపడింది.

# విజయ్ పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం


## అతి త్వరలో కొత్త పార్టీ ప్రకటన



**చెన్నై, జనవరి 26:** తమిళ నటుడు, ఇళయ దళ పతి విజయ్ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ, కొత్త పార్టీకి ఏర్పాటు చేయబోతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిపై ఆయన కూడా ఎప్పుడూ నోరు మెదపలేదు. అయితే తాజాగా మరోసారి ఈ అంశం చర్చనీయాం శమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విజయ్ రాజకీయ రంగ ప్రవేశానికి రంగం సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది. ఇందులో భాగంగానే త్వరలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు చెన్నైలోని పనయూర్‌లో గల కార్యాలయంలో విజయ్ మక్కల్ ఇయక్కం నిర్వాహకులతో విజయ్ సమావేశం నిర్వహించారు. చెన్నై, కోవై, తిరుచ్చి, మధురై సహా అన్ని జిల్లాల నుంచి 150 మంది నిర్వాహకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో గతానికి భిన్నంగా రాజకీయాలపై చర్చించిన విజయ్ కొత్త పార్టీపై తుది నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విజయ్ నిర్ణయంతో సభ్యులు రాజకీయ పార్టీ కోసం దరఖాస్తు కూడా చేసుకున్నట్లు తమిళ రాజకీయాల్లో టాక్ వినిపిస్తోంది. మరో నెల రోజుల్లోనే విజయ్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలిసింది. ప్రకటన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలా? లేకపోతే ఏ పార్టీకైనా మద్దతు ఇవ్వాలా? అన్నది అప్పుడు నిర్ణయి స్తారని టాక్. ప్రస్తుతం ఈ వార్త తమిళనాట హాట్ టాపిక్‌గా మారింది.

# భారత్ జోడో యాత్రలో రాహుల్‌కు డూప్‌ను ఉపయోగిస్తున్నారు

## అసోం సిఎం సంచలన ఆరోపణలు



**దిస్పూర్, జనవరి 26:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర ఈశాన్య రాష్ట్రాల్లో కొనసాగుతోంది. అయితే అసోంలో యాత్ర సందర్భంగా అక్కడి బిజెపి ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి మధ్య ఉద్రిక్త పూరిత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సంచలన ఆరోపణలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్ గాంధీకి డూప్ ని వినియోగిస్తున్నారన్నారు. రాహుల్ చాలా వరకు తన బస్సులోనే ఉంటాడని కొందరు కాంగ్రెస్ నేతలు నాతో చెప్పారు. మరి యాత్రలో రాహుల్‌లా కనిపించే వ్యక్తి ఎవరు? అని సిఎం హిమంత బిశ్వశర్మ ప్రశ్నించారు. బస్సులో కూర్చుని రాహుల్, టీ ఇతర చిరుతిండ్లను ఆస్వాదిస్తున్నట్లుంది అని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నగరానికి చెందిన రాకేశ్ కుశ్వాలా కాస్త రాహుల్ గాంధీని తలపించేలా ఉంటారు. రాకేశ్‌కుశ్వాలా కూడా రాహుల్ చేపట్టిన భారత్ జోడోన్యాయ్ యాత్రలో పాల్గొంటున్నారు. కుశ్వాలా స్పందిస్తూ దేశ ప్రజలు తనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చడం సంతోషం కలిగిస్తోందని అన్నారు.

# ఐసిజె ఆదేశిస్తే కాల్పుల విరమణకు కట్టుబడతాం : హామాస్

**ది హేగ్, జనవరి 26:** ఐరాస అత్యున్నత న్యాయస్థానం (ఇంటర్నేషనల్ కోర్టు ఆఫ్ జస్టిస్) ఐసిజె ఆదేశిస్తే ఇజ్రాయెల్‌తో యుద్ధంలో కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటామని హమాస్ గురువారం ప్రకటించింది. అయితే, ఇజ్రాయెల్ సైతం దాన్ని అమలు చేయాలని షరతు విధించింది. ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనీయులను విడుదల చేస్తే తమ వద్ద బందీలను విడిచిపెడతామని చెప్పింది. గాజాస్ట్రిప్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దిగ్బంధనానికి ముగింపు పలకాలని కోరింది. ఈ భూభాగంలోకి మానవతా సహాయం, పునర్నిర్మాణ సామగ్రిని అనుమతించాలని విన్నవించింది. గాజాలో ఇజ్రాయెల్ మానవ హననానికి (యుద్ధ నేరం) పాల్పడుతోందంటూ దక్షిణాఫ్రికా చేసిన ఫిర్యాదుపై విచారణ జరిపిన ఐసిజె శుక్రవారం తీర్పు



వెలువరించనుంది. అయితే ఈ కేసు తేలడానికి యేళ్లు పట్టే అవకాశం ఉన్నందున కనీసం ఇజ్రాయెల్ దాడులను వెంటనే ఆపేలా ఆదేశాలివ్వాలని దక్షిణాఫ్రికా కోరుతోంది. గాజాలో హమాస్‌పై ఇజ్రాయెల్ సైనికచర్య భారీ ప్రాణ నష్టానికి దారి తీస్తోందని, దానిని ఆపేందుకు మధ్యంతర ఉత్తర్వులైనా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఐక్యరాజ్య సమితిని, అంతర్జాతీయ సంస్థలను ఇజ్రాయెల్ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. తాజా మానవ హనన ఫిర్యాదుపై ఆ దేశం ఇప్పటికే తీవ్రంగా స్పందించింది. దక్షిణాఫ్రికా కేసుకు లీగల్ ఫౌండేషన్ లేదని స్పష్టం చేసింది. ఆ దేశం రాజకీయ ఉద్దేశాలతో కేసు వేసిందని పేర్కొంది. ఐసిజె ఆదేశాలకు తాము కట్టుబడి ఉండబోమని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే స్పష్టం చేశారు. తమను ఎవరూ ఆపలేరని.. హమాస్‌ను అంత మొందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు.

# నరక ప్రాయంగా గాజా: డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్!



**జెనీవా,జనవరి 26:** గాజాలో ప్రస్తుత పరిస్థితులను గుర్తుచేసుకుంటూ డబ్ల్యూ హెచ్‌వో డైరెక్టర్ జనరల్‌టెడ్రోస్ అథనామ్ భావోద్వేగానిక గురయ్యారు. ఇజ్రాయెల్-పాలస్తీనా వివాదానికి శాశ్వత పరిపరిష్కారాన్ని వెతకాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ అన్నారు. గాజలో ప్రస్తుతం పరిస్థితులు నరకప్రాయంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలిన డబ్యూలహెచ్ఓ పాలక మండలి సమావేశంలో అన్నారు. ఇథియోపియాకు చెందిన టెడ్రస్ చిన్నతనంలో స్వయంగా యుద్ధ పరిణామాలను చవిచూశారు. 1998-2000 మధ్య ఎరిత్రియాతో సరిహద్దు యుద్ధం సమయంలో ఆయన పిల్లలూ బంకర్లలో తలదాచుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గాజాలోనెలకొన్న పరిస్థితులను వివరిస్తూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు.ఎ ఘర్షణలు, ద్వేషం, ఆవేదన, విధ్వంసం తప్ప..యుద్ధం ఎలాంటి పరిష్కారం ఇవ్వదని నా సొంత అనుభవంతో చెబుతున్నా. అందుకే శాంతియుతంగా రాజకీయంగా ఈ వివాదాన్ని పరిష్క రించుకుందాం. పరిసిథతి ఇలాగే కొనసాగితే గాజలో ఆకలి,వ్యాధులతో మరింత మంది చని పోతారుఅని టెడ్రోస్ అన్నారు. టెడ్రోస్ వ్యాఖ్యలు నాయకత్వ వైఫల్యానికి నిదర్శనమని ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి మీరవ్ ఐలాన్ షహార్ దుయ్య బట్టారు.

# అయోధ్య బాలక్‌రామ్‌కు 45 రోజులపాటు 100 మంది కళాకారులతో 'రాగసేవ'

**లక్నో, జనవరి 26 :** అయోధ్య రామమందిరంలో ఇటీవల బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ క్రమంలోనే ఆల యంలో శ్రీరాముడికి అంకితమిస్తూ 45 రోజు లపాటు భక్తి సంగీత ఉత్సవాన్ని నిర్వహిం చనున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. 100 మందికిపైగా కళాకారులు ఈ వేడుకలో పాల్గొని శ్రీరామ రాగ సేవ' అందించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఈ సంగీత కార్య క్రమం మార్చి 10వరకు కొనసాగుతుం దన్నారు. దేశంలోని వివిధప్రాంతాలు, కళా సంప్రదాయాలకు చెందిన 100 మందికిపైగా ప్రసిద్ధ కళాకారులు రాముడి పాదాల చెంత 'రాగ సేవ' అందిస్తారు' అని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. హేమామాలిని, అనూప్ జలోటా, అనురాధ పౌడ్వాల్, మాలిని అవస్థీ, సోనాల్ మాన్‌సింగ్, సురేశ్ వాడ్కర్, పద్మా సుబ్ర హ్మణ్యం తదితరులు ఇందులో పాల్గొంటారని చెప్పారు.

# అసెంబ్లీ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం



గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న స్పీకర్ తమ్మినేని

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** రాజ్యాంగాన్ని అనుసరించి భారత ప్రజాస్వామిక వ్యవస్థ ముందుకు సాగుతుందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సితారాం అన్నారు. ఎవ్వరికి తలవంచని దేశంగా ప్రపంచంలో భారత్ ఎదుగుతుందన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో జాతీయ స్థాయిలో సమర్ధవంతంగా నిలిచిందన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా నివాళులర్పించారు. తదుపరి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ విద్యా, వైద్య, వ్యవసాయం, పారిశ్రామికరంగాల్లో గణనీయ ప్రగతి సాధించిందన్నారు. సీఎం జగన్ జనసంక్షేమం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఆ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ డా పిపిపికె రామాచార్యులు, ఉప కార్యదర్శులు సుబ్బరాజు, చీఫ్ మార్షల్ డి ఏడుకొండల రెడ్డి, లీగల్ అడ్వయిజర్ ఎం చంద్రశేఖర్, ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిల వ్యాఖ్యలకు చంద్రబాబుకి సంబంధమేమిటి?

## - బాబాయ్ హత్య తర్వాత తల్లి, చెల్లితో జగన్‌కు దూరం పెరిగింది నిజం కాదా?:టిడిపి సీనియర్ నేత నక్కా ఆనంద్‌బాబు



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ తరపున రాజకీయ పోరాటం చేస్తుంటే సజ్జల, వైకాపా నేతలు ఆమెను తెదేపా అధినేత చంద్రబాబే జగన్‌పైకి ప్రయోగించారని చెప్పటం చూస్తుంటే వాళ్లకు పూర్తిగా మతిపోయిందనే సందేహం కలుగుతోందని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు.. సిఎంకు, ఆయన చెల్లి, తల్లికి మధ్య ఉన్న విభేధాలకు మా నాయకుడు చంద్రబాబుకు సంబంధం ఏంటో వారే చెప్పాలని అన్నారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు.. ఇంటిగుట్టు రచ్చకు ఎక్కకుండా చూసుకోవాల్సినవారు అది చేయకుండా ఆయినదానికీ, కానిదానికి చంద్రబాబుపై నిందలేయటం ఏంటని ప్రశ్నించారు.. నేను జగనన్న వదిలిన బాణాన్ని అంటూ జగన్‌జైలులో ఉన్నపుడు 2014 ఎన్నికలకు ముందు షర్మిల పాదయాత్ర చేశారన్నారు. 2019 ఎనినకలకు ముందు రాష్ట్రమంతా తిరిఇ జగన్‌ను గెలిపించండి.. అని ప్రచారం చేశారని గుర్తుచేశారు. షర్మిల, తల్లి విజయమ్మ, భర్త అనిల్‌కూడ బైబిల్ చేతపట్టుకుని మరీ జగన్‌రెడ్డికోసం ప్రచారం చేశారన్నారు.. అంత చేసిన షర్మిలను ఎందుకు పక్కన పెట్టారో, ఆఖరికి సొంతతల్లిని కూడ ఎందుకు వదిలేశారో జగన్‌రెడ్డి చెప్పాలన్నారు.. షర్మిల ఏ ఎంపిస్థానం అడిగారో? లేక ఏం ఆస్తులు అడిగారో? మాఎలా తెలుస్తుంది? అన్నీ తెలిసిన జగనే నోరువిప్పాలన్నారు. తన ఇంట్లో జరిగిన విషయాలకు మమ్మల్ని సమాధానం చెప్పండి.. అనటానికి సజ్జలకు, వైకాపా నేతలకు సిగ్గుందా? అని అన్నారు. కుటుంబాలను చీల్చేది, కుటుంబసభునయల మధ్య తగాదాలు పెట్టేది జగన్‌రెడ్డి అతని పరివారమే అన్నారు. నందమూరి ఉమామహేశ్వరి అనారోగ్యంతో చనిపోతే, ఆమె మరణాన్ని తన రాజకీయ దుష్ప్రచారాలకు వాడుకుంది వైకాపా కాదా? అని ప్రశ్నించారు.. పిచ్చిరాతలతో నాడు కుటుంబ సభ్యుల మధ్య గొడవలు పెట్టే ప్రయత్నం చేసింది మీరుకాదా? అని ప్రశ్నించారు.. సొంత బాబాయ్ ఏమన్నారో జగన్‌కు తెలియదా అని అన్నారు..సిఎం అయ్యాక కడప ఎంపి స్థానం తనతల్లి విజయమ్మకో, షర్మిలకో ఇవ్వాలని జగన్ బాబాయ్ అనుకున్నారని, ఆయన ఆలోచనకు విరుద్ధంగా జగన్ ఆ సీటును తన భార్య తరపు వ్యక్తి అయిన అవినాష్‌రెడ్డికి ఇచ్చారన్నారు. అపుడే వైకాపా గౌరవాధ్యక్షురాలిగా ఉన్న తన తల్లి విజయమ్మను జగన్ ఇంటినుంచి వెళ్లగొట్టారన్నారు.. జగన్ కుటుంబంలో అపుడే కుంపటి మొదలైందన్నారు. బాబాయ్ హత్య తర్వాత తల్లితో, చెల్లితోజగన్‌రెడ్డికి దూరం పెరిగిందన్నారు. ఇవన్నీ జగన్‌రెడ్డికి తెలిసినంతగా ఎవరికీ తెలియవన్నారు. ఎన్నికలకు ముందు కోడికత్తి కేసుతో సానుభూతి డ్రామాలాడి సిఎం అయిన జగన్‌రెడ్డి ఇపుడు కుటుంబాల మధ్య చిచ్చుపెడుతున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.. తన చెల్లితో తాను మాట్లాడితే సమస్యలు పరిష్కారమవుతాయని జగన్‌కూడ తెలుసు అని అన్నారు. ఆ పనిచేయకుండా చంద్రబాబు చేయిస్తున్నారని అనటం జగన్‌రెడ్డి చౌకబారు రాజకీయాలకు నిదర్శనమని ఆనంద్‌బాబు వ్యాఖ్యానించారు.. జగన్‌రెడ్డి డ్రామాలు ఇపుడు ప్రజలకు బాగా అర్ధమయ్యాయని, ఇలాంటి వేషాలుఎన్ని వేసినా ప్రజలు ఆయన్ని నమ్మరని అన్నారు. షర్మిల కూడా గుర్రాని, గాడిదను ఒకే గాటిన కట్టి మాట్లాడుతున్నారని అన్నారు. అభివృద్ధి చేసిన చంద్రబాబుని, అవినీతిపరుడైన జగన్‌రెడ్డి ఒకటే అంటే ఎలా అని అన్నారు. ప్రత్యేక హోదా కోసం టిడిపి చేసిన పోరాటం ఏపార్టీ చేయలేదని షర్మిల తెలుసుకోవాలన్నారు. దీక్షచేపట్టి చంద్రబాబు ఢిల్లీ పెద్దలను ఎదిరించారని గుర్తుచేశారు. ఆఖరికి టిడిపి ఎంపీలతో, కేబినేట్‌లోఉన్న మంత్రులతో కూడ రాజీనామాలు చేయించారని అన్నారు.

# వినియోగదారుల సేవలకోసం వాట్సాప్,చాట్‌బాట్

## -ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు




**తిరుపతి,జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్‌పిడిసిఎల్) పరిధిలోని వినియోగదారులకు మెరుగైనసేవలందించేందుకు సంస్థ వాట్సాప్, చాట్బోట్, రైతునేస్తం సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విద్యుత్‌దారులు టోల్‌ఫ్రీనంబర్ 1912, 18004251553333కు కాల్‌చేయడం ,9133331912 నంబర్‌కు వాట్సాప్‌ఛాట్, చాట్బోట్ సేవలద్వారా విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సంస్థ పరిధిలోని ఆరుజిల్లాల్లో 11.90లక్షల మంది రైతులకు పగటిపూట 9గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో 78,515 వ్యవసాయ సర్వీసులను మంజూరుచేశామన్నారు. శుక్రవారం గణతంత్రదినోత్సవం పురస్కరించుకుని తిరుపతిలోని ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో త్రివర్ణపతాకాన్ని సిఎండి సంతోష్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు సంస్థ ఉద్యోగులు సమిష్టి కృషితో అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా సంస్థ ఇటీవల జాతీయ స్థాయిలో ‘ఎ”గ్రేడ్ రేటింగ్ అందుకోవడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రప్రభుత్వం సబ్సిడీకి సంబంధించి గత ఆర్థిక సంవత్సరానికి గాను 5,342కోట్ల రూపాయలను, అలాగే ఏప్రిల్ 2023 నుండి డిసెంబర్ వరకు 4,503కోట్ల రూపాయలను విడుదల చేయడం ద్వారా సంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించిందని తెలిపారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా నూతన అప్లికేషన్లు ఆవిష్కరించారు. ఏపిఎస్‌పిడిసిఎల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం రూపొందించిన సర్టిఫికెట్ ఆఫ్ ట్రాన్సఫర్ ఆఫ్ చార్జ్(సిటిసి), ఎల్‌టి మీటర్ మేనేజ్‌మెంట్ యాప్, వెండార్ యాప్‌లను సిఎండి సంతోషరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్), ఐటి కె. శివప్రసాదరెడ్డి ,డైరెక్టర్లు విఎన్ బాబు, ఎన్‌విఎస్ సుబ్బరాజు, సిజిఎంలు, ఇన్వెస్టివ్ టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అత్యుత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులను అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందజేశారు.

# వివాదాస్పదంగా మారిన శ్రీకాళహస్తి తెప్పోత్సవం

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాణ కాలం నాటి ఆచార వ్యవహారాలకు నేటి ఆచరణకు కొన్ని వ్యాత్యాసాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే గతంలో ఆలయంలో ఏవైనా వివాదాలు చోటు చేసుకున్నపుడు వివరణను కంచిపీఠంను సంప్రదించే వారు. నేడు ఆ వాతావరణం లేదు. ఇక ఆలయానికి సంబందించిన ఆచార వ్యవహారాలకు సంబంధించి సీనియర్లు గతించారు. దిశ దెశ నిర్దేశం చేసే వారు లేదు. దాంతో ఆలయంలో రోజుకొక వివాదం చోటు చేసుకుంటుంటే అధికారులు, పాలకులు మౌనంగా భరిస్తున్నారు. ముఖ్యంగా ఆలయంలోని సంప్రదాయాలు, కట్టడాలకు సంబంధించి కొన్ని వివాదాలు చోటుచేసకుంటున్నాయి. ప్రస్తుతం కొత్తగా ‘స్వామి వారి తెప్పొత్సవం’ చర్చనీయాంశంగా మారింది.

**తెప్పొత్సవం ఎన్నిసార్లు చేయవచ్చు?** సాధారణంగా ఒక పుణ్యక్షేత్రంలో స్వామి అమ్మవార్ల తెప్పొత్సవం ఎన్ని సార్లు చేయవచ్చునసేది నేడు చర్చనీయాంశంగా మారింది. అయితే స్థానికంగా ఉన్న సీనియర్లు ఒక సారి మాత్రమే చేయాలని చెబుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని తెప్పొత్సవం మహాశివరాత్రి పర్వదినాల్లో శివరాత్రి పర్వదినం మరుసటి రోజు ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పొత్సవం నిర్వహిస్తున్నారు. అయితే శ్రీకాళహస్తి ధార్మిక మండలి సభ్యులు కొందరు ‘శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో తై అమావాస్య సందర్భంగా భరద్వాజ తీర్థంలో తెప్పొత్సవం’ నిర్వహించాలని కోరారు. దీనిపై ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్‌ను వివరణ కోరారు.

**పురాతన కాలంలో తైఅమావాస్య రోజునే తెప్పాత్సవం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన కాలం నాటి నుంచి తైఅమావాస్యకే తెప్పొత్సవం నిర్వహించేవారని తెలుస్తోంది. 1904లో తమిళ కవి వెంకటరామన్ అయ్యర్ రాసిన ‘తిరుకాళత్తి పురాణం’ అనే గ్రంధంలో 1854లో భరద్వాజతీర్థంలో తైఅమావాస్య సందర్భంగా ‘తెప్పొత్సవం’ నిర్వహించినట్లు పేర్కొన్నారు. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయం 1959లో ముంద్రించిన శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికల్లో తెప్పొత్సవం ఉన్నట్లు పేర్కొనలేదు. అయితే ఎప్పటి నుంచి మహాశివరాత్రిలో తెప్పొత్సవం నిర్వహిస్తున్నారు? ఎందుకు ఇక్కడ నిర్వహిస్తున్నారు? అనేది ఎవ్వరూ సమాధానం చెప్పలేక పోతున్నారు. ఆగమశాస్త్రం ప్రకారం ఏడాదిలో ఒక సారి మాత్రమే నీళ్లలో స్వామి అమ్మవార్లను విహరింపజేయాలని పేర్కొన్నట్లు చెబుతున్నారు.

**భరద్వాజతీర్థంలో ఎందుకు మానేశారు?** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కైలాసగిరి పర్వత పంక్తుల్లో భరద్వాజ మహర్షి తపస్సు చేసుకొనుటకు స్నానమాచరించటానికి ఓ కొలను ఏర్పాటు చేసుకున్నారు. దానినే భరద్వాజ తీర్థం అంటారు. పూర్వ కాలం తై అమావాస్యకు ఇక్కడ ఘనంగా తెప్పొత్సవం నిర్వహించే వారని తెలుస్తోంది. అయితే ఒక ఏడాది తెప్పొత్సవంలో అపశృతి చోటు చేసుకొని తెప్పలు విరిగి ఉత్సవ విగ్రహాలతో పాటు జనం మునిగిపోయి ముగ్గురు చనిపోయారని అయితే ఉత్సవర్లను మాత్రం బయటకు తీసుకొని ఆలయానికి చేర్చినట్లు అప్పటి నుంచి అక్కడ మానేసినట్లు కొందరు చెబుతున్నారు. అయితే భక్తుల మనోభావాలకు అనుగుణంగా 1960-1970 మధ్య కాలం నుంచి శివరాత్రి సందర్భంగా ప్రవేశ పెట్టి ఉండవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

**ప్రధానార్చకుని వివరణ:** శ్రీకాళహస్తి ధార్మిక పరిషత్ ఇచ్చిన అభ్యర్థన మేరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులకు తెలిపారు. అధికారులు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ అభిప్రాయాన్ని కోరారు. అర్చసంప్రదాయం మేరకు తై అమావాస్యకే తెప్పొత్సవం నిర్వహించాల్సి ఉందని అయితే స్థానికంగా మహాశివరాత్రికి నిర్వహిస్తున్నారంటే గతంలో చోటు చేసుకున్న సంఘటనలు కావచ్చు అని పేర్కొంటూ సంప్రదాయం ప్రకారం తై అమావాస్యకే నిర్వహించాలి.

కానీ భక్తుల మనోభావాల మేరకు శివరాత్రికి నిర్వహిస్తున్నారంటే పాలకులు, అధికారుల ఇష్టం అని పేర్కొంటూ శుక్రవారం వివరణ ఇచ్చారు. మరి ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. తై అమావాస్య ఫిబ్రవరి 9న జగనుంది.

# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలనసాగుతోంది :

## కౌన్సిల్ చైర్మన్ మోషేన్ రాజు



**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత రాజ్యాంగ స్పూరినతకి అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు పేర్కొన్నారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర శాసనమండలిప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రజలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 300 ఏళ్ళ పాటు బ్రిటీష్ వలస పానలకు చరమ గీతం పలికి సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా ప్రకటించబడిన శుభదినం నేడని అన్నారు. నేడు పరిపాలన ఇంత సాఫీగా సాగుతోందంటే అందుకు మన రాజ్యాంగం దాని స్పూరేనత కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో రాజ్యాంగ స్పూర్తికి అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే దిశలో పాలన సాగడం చాలా ఆనందంగా ఉందని చైర్మన్ మోషేన్ రాజు అన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగిన మన దేశంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలను కల్పించి పాలన సాగించడం ప్రజాస్వామ్య స్పూర్తికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు పలు సంక్షేమ పథకాలు అమలుతో పాటు విద్యా, వైద్య పరమైన సౌకర్యాలు పూరినత స్థాయిలో అందించడం నిజమైన ప్రజాస్వామ్య స్పూర్తికి నిలువెత్తు నిదర్శనమన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేళ విజయవాడలో రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ వారి 206 అడుగుల ఎత్తుతో కూడిన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి శాసన మండలి అధ్యక్షులు మోషేన్ రాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ డా పిపిపికె రామాచార్యులు, ఉప కార్యదర్శులు విజయరాజు, సుబ్బరాజు, చీఫ్ మార్షల్ ఎ మురళి, లీగల్ అడ్వయిజర్, ఎం చంద్రశేఖర్, ఇతర అధికారులు ఉద్యోగులు, ఎస్పిఎఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెనికలపాటి వెంకటరమణకు రాష్ట్రపతి పతకం

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నిమాపక శాఖలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను కేంద్ర ప్రభుత్వము రిపబ్లిక్ డే దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి అత్యున్నత పురస్కారం అయిన ప్రెసిడెంట్ ఫైర్ సర్వీస్ మెరిటేరియస్ మెడల్‌ను ఈ సంవత్సరము గాను డైరక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ పెనికలపాటి వెంకటరమణకు ప్రకటించింది.

# నేడు దేవులపల్లి మూడుదారులు ఆవిష్కరణ

**విజయవాడ,జనవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ రచించిను మూడు దారులు” పుస్తకావిష్కరణ సభ విజయవాడ హోటల్ ఐలాపురం సమావేశ ప్రాంగణంలో ఈ నెల27న ఉదయం 11,30గంటల ప్రాంతంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యుడు ఉండవల్లి అరుణ్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరవుతారు. సీనియర్ పాత్రికేయుడు కెబిజి తిలక్ అధ్యక్షతన జరిగే ఈ సభలో విశ్రాంత ఐఏఎస్, లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. జయప్రకాశ్ నారాయణ్ పుస్తకావిష్కరణ చేస్తారు.

# ధార్మిక దివ్యక్షేత్రంలో 75వ గణతంత్రదినోత్సవ వేడుకలు

## వాడ వాడలా ఎగిరిన మువ్వనెల జెండా

**శ్రీకాళహస్తి,జనవరి 26 ప్రభాతవార్త** ధార్మిక దివ్యక్షేత్రం, పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి గురువారం 75వ గణ తంత్రదినోత్సవ వేడుకలతో కళ కళ లాడింది. వాడ వాడల్లో మువ్వనెల జెండా రెప రెప లాడింది. దేవాలయం, మసీదులు, చర్చిల్లో గణ తంత్ర దినోత్సవ వేడుకల్ని నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని ద స్కూల్ ఆవరణలో శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మెన్ సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లోనూ, బిక్షాల గాలిగోపురం సమీపంలోని గాంధీజీ విగ్రహం వద్ద, వైకాపా పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి వందన స్వీకారం చేసారు. ఎంఎల్‌ఏ మాట్లాడుతూ నాడు మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లౌకిక రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. ఆయన అందించిన రాజ్యాంగం మేరకు మనం పరిపాలించుకుంటూ ముందుకు వెళుతున్నామని వివరించారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించుటకు ప్రయత్ని స్తున్నామని వివరించారు. శ్రీకాళహస్తి, శ్రీకాళహస్తీశ్వ రాలయం నియోజకవర్గానికి రెండు కళ్ళు అన్నారు. రెండు శాఖలు సమన్వయంతో పని చేస్తే తనకు, ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనం వద్ద వేదపండితులు, అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి భరత మాత చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరించారు. కాగా పట్టణంలోని జామీయా మస్‌జిద్ వద్ద ముస్లింలు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఇక్కడ పలు మసీదులకు చెందిన మత గురువులు కలసి జాతీయ జెండాను ఎగురవేసి డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగానికి సంబంధించి వివరించారు. శ్రీకాళహస్తి కి చెందిన ముఫ్తీ నయిం సాహెబ్ ,ఖాజీ మున్నా, మసీదు ఉపాధ్యక్షుడుఖలీల్ హుసేని, మౌలానా రేహాన్, మహాబూబ్‌బాషా, మీర్జా, ఉమర్, అబ్దుల్ కలాం, నాసిర్, ఇస్మాయిల్, షాహి తదితరుల సారధ్యంలో గణతంత్ర దినోత్సవంను కన్నుల పండువగా నిర్వహించారు.

# దుర్గమ్మ ఆలయ ఇఓకు ఉత్తమ ప్రతిభా పురస్కారం

## - పలువురు ఆలయ అధికారులకు ప్రశంసాపత్రాలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 26, ప్రభాతువార్త’:** దుర్గమ్మ ఆలయంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పురస్కారాలను అందజేశారు. శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఇంజనీరింగ్ విభాగంలో కార్యనిర్వహఖ ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, అలాగే ఏఇఓలు పి చంద్రశేఖర్, ఎన్ రమేష్, బి వెంకటరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ డివివిజికె ప్రసాద్, ఐటికోఆర్డినేటర్ హరీష్ తదితరులకు జిల్లా కలెక్టర్ ఎన్ ఢిల్లీరావు ప్రశంసా పత్రాలను అందజేశారు.



- దుర్గమ్మ సేవలో హైకోరు ట న్యాయమూర్తి జస్టిస్ ఏవి శేషసాయి :

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవి శేషసాయి శుక్రవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మ ప్రసాదం, మెమొంటో, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన బి వివేకానంద శుక్రవారం రు.1,00,116ల విరాళాన్ని చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి దుర్గమ్మ దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మ ప్రసాదం, మెమొంటో, శేషవస్త్రాలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:

దుర్గమ్మ ఆలయంలో నిత్యం నిర్వహించే ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలువురు కళాకారులు తమ గాత్రంతో దుర్గమ్మను కీర్తిస్తూ సాగిన కీర్తనలు భక్తులను అలరించాయి.

# టిడిపి, జనసేన పొత్తుపై వైఎస్సార్సీకి వచ్చిన నష్టమేమిటి

## పొలిట్ బ్యూరోసభ్యుడు బొండా ఉమా



**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన-టిడిపి పొత్తులపై అధికార పార్టీ మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, మా రెండు పార్టీల అంతర్గత వ్యవహారాలపై మాట్లాడే హక్కు అధికార పార్టీ నేతలకు ఎక్కడిదని, వారికి ఇంత ఉబలాటం ఎందుకని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు నిలదీశారు.. టిడిపి-జనసేన పొత్తు , సీట్ల సర్దుబాటుపై వైకాపాకు ఏంటి బాధ? అని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన ఇక్కడి పార్టీ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. రెండు పార్టీలను విడదీయటానికి వైకాపా నేతలు, కొందరు మంత్రులు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.. పొత్తులో భాగంగా ముందు అనుకున్న సీట్లకే నేడు పవన్‌కళ్యాణ్ అభ్యర్థుల్ని ప్రకటించారని అన్నారు.. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావుడిలా వైకాపా నేతలు, మంత్రులు, ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. జగన్ అనే పిశాచిని రాష్ట్రం నుంచి తరిమికొట్టటానికి చంద్రబాబు-పవన్ ఒక్కటయ్యారని తెలిపారు. రాష్ట్రప్రయోజనాలు, ప్రజా సంక్షేమానికే తెలుగుదేశం-జనసేనపొత్తు పెట్టుకున్నాయన్నారు. రెండుపార్టీల మధ్య పొత్తు పవిత్రమైందని, పారదర్శకమైందని అన్నారు.. టిడిపి-జనసేన పొత్తులపై మాట్లాడుతున్న వైకాపా కాపు నేతలు, ఆ వర్గం మంత్రులు జగన్‌రెడ్డి తమవర్గానికి చేసినఅన్యాయంపై ఎందుకు మాట్లాడరు? అని ప్రశ్నించారు.. చంద్రబాబు కాపులకు ఇచ్చిన 5శాతం రిజర్వేషన్లను ఎందుకు తీసేశారని జగన్‌రెడ్డిని ప్రశ్నించే దమ్ము, ధైర్యం కాపు మంత్రులకు ఉన్నాయా? బొండా నిలదీశారు.. ఏదో జరిగిపోతోందని, వైకాపా నేతలుఎందుకు కిందా మీద పడుతున్నారని అన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ రాజోలు, రాజానగరం నియోజకవర్గాలకు తన పార్టీ తరపున అభ్యర్థుల్ని ప్రకటించారని, దానిలో తప్పేమిటి? అని అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా పొత్తులో భాగంగానేన ఆయన రెండు నియోజకవర్గాలకు అభ్యర్థుల్ని ప్రకటిస్తే.. దానికి వైకాపా నేతలకు ఏంటి సంబంధం? అని నిలదీశారు.. టిడిపి ఒక్కస్థానానికి అభ్యర్థిని ప్రకటిస్తే జనసేన రెండుస్థానాలకు ప్రకటించిందన్నారు.. ఎపుడెపుడు టిడిపి-జనసేన పొత్తుని చెడగొడదామా ? అని కొందరు వైకాపా నేతలు ఎదురుచూస్తున్నారని అన్నారు. జనసేన-టిడిపి పొత్తుతో వారికి 20కు మించి స్థానాలు రావని అర్ధమైపోయిందని, దాంతోనే వైకాపా నేతలు ప్యాంట్లు తడపుకుంటుంటే కొందరు మంత్రులు, ఏకంగా కార్లలోడ్రైపర్లు పెట్టుకుని తిరుగుతున్నారని వ్యాఖ్యానించారు. టిడిపి-జనసేన పొత్తులో ఎలాంటికల్మషాలు, అభిప్రాయ బేధాలకు తావులేదని బొండాఉమా స్పష్టం చేశారు. రెండు పార్టీల పొత్తు పారదర్శకమని, చంద్రబాబు-పవన్ జగన్‌రెడ్డి అనే పిశాచిని రాష్ట్రం నుంచి తరిమికొట్టటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. వైకాపా నేతలు, మంత్రులు ఎంతగా గొంతు చించుకున్నా తెలుగుదేశం-జనసేనకు వచ్చిన నష్టమేమీ లేదన్నారు. శుక్రవారం పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. తనుక కూడ ఒత్తిడి ఉంది కాబట్టి, రెండుస్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటిస్తున్నానని ఆయన చెప్పారన్నారు. ఆయన ప్రకటించిన రెండు స్థానాలు ముందుగా అనుకున్నవే అని తెలిపారు.

ఆ రెండు స్థానాలపై తమకుఎలాంటి అభ్యంతరం, బాధ లేదన్నారు.

సోషల్‌మీడియా ద్వారా అభ్యర్థుల్ని ప్రకటించాల్సిన అవసరం మా పార్టీకి లేదన్నారు. మీడియా ద్వారానే టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటన ఉంటుందన్నారు. వైకాపా దాని అనుబంధం

# వెంకయ్యనాయుడు, చిరంజీవికి పవన్ అభినందన

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత చలనచిత్ర సీమంలో తనదైన ప్రత్యేక స్థానాన్ని స్వయం కృషితో సాధించుకున్న అన్నయ్య చిరంజీవికి‘ పద్మవిభూషణ్’ పురస్కారం వరించటం ఎనలేని సంతోషాన్ని కల్గించిందని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. నటనలోకి ఎంతో తనపతో అడుగుపెట్టిన అన్నయ్య తనకు వచ్చిన ప్రతిపాత్రను, చిత్రాన్నీ మనసుపెట్టి చేశారన్నారు. కాబట్టి ప్రేక్షక హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అగ్రశ్రేణి కథానాయకుడిగా సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. సామాజిక సేవా రంగంలో అన్నయ్య చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలిచాయన్నారు.

పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా అన్నయ్యకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపిక కావటం ముదావహం అన్నారు.

విద్యార్థి నాయకుడు దశ నుంచి ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన వెంకయ్యనాయుడు సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో ఉన్నారన్నారు.. ఆయన వాగ్ధాటి, తెలుగు భాషపై ఉన్న పట్టు అసమాన్యమైనవని అన్నారు.

రాజకీయ ప్రస్థానంతోపాటు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల నుంచి కళా, సాహిత్యరంగాల్లో పలువురు పద్మశ్రీ పురస్కారాలకు ఎంపిక కావటం సంతోషకరమన్నారు.

# చంద్రబాబు పొత్తు ధర్మం పాటించలేదు

## అందుకే పొత్తు సంబంధం లేకుండా ఇద్దరు అభ్యర్థులను ప్రకటించాం

### టిడిపి వ్యవహారసరళిపై పవన్ కల్యాణ్ సంచలన ప్రకటన



**విజయవాడ.జనవరి 26,ప్రభాతవార్త ప్రతినిధి**జనసేన.టీడీపీ పొత్తుపై జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ సంచలన ప్రకటన చేశారు.అసెంబ్లీ ఎన్నికల కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఏకపక్షంగా అభ్యర్థుల్ని ప్రకటించుకుంటూ పోవడాన్ని పవన్ కల్యాణ్ తీవ్రంగా తప్పుబట్టారు.పోటీగా..రెండు స్థానాల్లో జనసేన పోటీ చేయనుందని ఆయన ప్రకటించారు.ఈ క్రమంలో టీడీపీ పొత్తు ధర్మం పై పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు.టీడీపీ అభ్యర్థుల ప్రకటనతో చంద్రబాబు పొత్తు ధర్మం పాటించలేదని జనసేనాని అసంత ప్తి బహిరంగంగానే వ్యక్తం చేశారు.శుక్రవారం జనసేన కార్యాలయంలో జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.పొత్తులో ఉన్నప్పుడు ధర్మం పాటించాలి.కానీ,టీడీపీ అది విస్మరించి ఏకపక్షంగా అభ్యర్థుల్ని ప్రకటించింది.ఇది పొత్తు ధర్మం కాదు.ఇప్పుడు ఏకపక్షంగా వాళ్ల రెండు సీట్లు ప్రకటిస్తాం.కాబట్టి మేం రెండు సీట్లు ప్రకటిస్తాం.రాజోలు, రాజానగరంలో జనసేన పోటీ చేస్తోంది.చంద్రబాబుకు ఉన్నట్లే..నాకు మా పార్టీలో ఒత్తిడి ఉంది.అందుకే ప్రత్యేక పరిస్థితుల్లోనే మేమూ రెండు సీట్లు అనౌన్స్ చేస్తున్నాం.అర్థం చేసుకుంటారని అనుకుంటున్నా, అని పవన్ పేర్కొన్నారు.అయితే పార్టీలో అంతా కలిసి ముందుకు వెళ్తేనే బలమైన నిర్మాణం చేసుకోవచ్చు.జనసేన నుంచి బలం ఇచ్చేవాళ్లం అవుతున్నాంగానీ.. తీసుకునే వాళ్లం కాలేకపోతున్నాం.ఒక మాట అటున్నా.. ఇటున్నా కలిసే వెళ్తున్నాం.టీడీపీ-జనసేన పొత్తులకు ఇబ్బందులు కలిగేలా కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.నన్ను వీధి కుక్క అని తిట్టినా భరించా.లోకేష్ సిఎం పదవిపై మాట్లాడినా మౌనంగా ఉన్నా.టిడిపి అభ్యర్థులను ప్రకటించడం పొత్తు ధర్మం ఏమాత్రం కాదు.అభ్యర్థుల ప్రకటనలో జనసేనతో ఆందోళన చెలరేగింది. దీనిపై నన్ను అడిగి మా పార్టీ నేతలకు క్షమాపణలు.ఐదేళ్లలో జనసేన సమర్థవంతంగానే పని చేసింది. ఈ ఐదేళ్ల పోరాటం 2024లో రాజకీయ బలం కావాలి. పోటీ కోసం 50-70 స్థానాలు తీసుకోవాలని నాకు తెలియనివి కావు. ఒంటరిగా పోటీ చేస్తే కొన్ని సీట్లే వస్తాయి కాని అధికారం లోకి వస్తామో రామో తెలీదు. పవన్ జనంలో తిరగడని వాస్తవాలు తెలియని కొందరంటునానరు. తెలియకపోతే రాజకీయాల్లో ఎలా వస్తాను?ఇద్దరు వ్యక్తులను కలపడం కష్టం.విడదీయడం తేలిక.అందుకే నాకు నిర్మించడం ఇష్టం.ఆటుపోట్లు ఎదురవుతాయి. కొన్ని సార్లు తప్పవు.పొత్తులో భాగంగా మనం మూడో వంతు సీట్లు తీసుకుంటున్నాం.అసెంబ్లీ ఎన్నికలతో ఆగిపోవడం లేదు. భవిష్యత్తులో కూడ పొత్తు కొనసాగుతుంది..అంటూ వ్యాఖ్యానించారు.జనసేనతో పొత్తు ఉన్నప్పటికీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని మండపేట అభ్యర్థిగా వేగుళ్ళ జోగేశ్వరరావు పేరును చంద్రబాబు ఏకపక్షంగా ప్రకటించారు. అలాగే అరకు అభ్యర్థిని చంద్రబాబు ప్రకటంచారు. మరి కొన్ని చోట్ల కూడ అభ్యర్థుల ప్రకటనకు ఆయన సిద్దమయ్యారు.

ఏకపక్షంగా తీసుకుంటున్న ఈ నిర్ణయాన్నే పవన్ ఇప్పుడు వ్యతిరేకించారు. పొత్తులో భాగంగా కనీసం 175 నియోజకవర్గాలో మూడో వంతు సీట్లలో జనసేన పోటీ చేయాలని జనసేన ఆలోచిస్తోంది.మొదట టీడీపీ విధానాలను టిడిపి అభ్యర్థుల ప్రకటనతో పవన్ తీవ్ర అసంతృప్తి చెందారంటున్నారు. అందుకే జనసేనాని సంచలన ప్రకటన,వ్యాఖ్యలు చేసారు.

చంద్రబాబు పొత్తు ధర్మం పాటించలేదన్నారు. మాకు చెప్పకుండానే రెండు సీట్లు ప్రకటించారు.దీనిపై నన్ను నిలదీసిన పార్టీ నేతలకు క్షమాపణలు చెబుతున్నాని పవన్ వ్యాఖ్యానించం తీవ్ర సంచలనంగా మారింది.



జయహో బిసి వేదికపై బిసిలతో కలిసి సంఘటిత ఐక్యభావాన్ని చాటుతున్న ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి బిసి నాయకులు.

# టిడిపి బిసిలకు పుట్టినిల్లు

## -విజయవంతమైన జయహో బిసి సభ

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వెనుకబడిన వర్గాలకు (బిసిలకు) పుట్టినిల్లు అని, బిసిలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించిందే తమ పార్టీ అని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు పాలశీతల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జయహో బిసి సభను పార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా విచ్చేసిన నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ బిసిలకు తెలుగుదేశం పార్టీలో ఇస్తున్న ప్రాధాన్యత, అధికార భాగస్వామ్యం గురించి వివరించారు. బిసిలు శ్రమజీవులని, చారిత్రంగా గాని, వారసత్వపరంగా గాని ఆర్థిక వనరులు ఏక కుల వ్యవస్థవల్ల వారు అణచివేతకు గురయ్యారని అన్నారు. ప్రజల కోసం పోరాడిన జ్యోతిరావుపూలే స్ఫూర్తితో తమతోనే ప్రగతి సాధ్యమని బిసిల ఎదుగుదలే పార్టీ భావజాలంగ నాడు నందమూరి తారక రామారావు నుండి నేటి నారా చంద్రబాబునాయుడు వరకు గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కృషి కొనసాగిస్తుందన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా బిసిలకు రక్షణ చట్టం తెచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటూ, అండగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీ నిశ్చయించుకుందన్నారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలను అన్ని విధాలుగా అణచివేతకు గురిచేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గత 25 ఏండ్లుగా 34 శాతంగావున్న బిసిల రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించి 16,800ల రాజ్యాంగబద్ధ పదవులను బిసిలకు రద్దుచేశారని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో 75 మందికి పైగా బిసి నాయకులు హత్యలకు గురయ్యారని, 2540 మంది దాడులకు గురికాగా, 26 వేల మంది బిసిలపై అక్రమ కేసులు నమోదుచేశారని ధ్వజమెత్తారు. ఇంకా ప్రభుత్వం బిసిలపట్ల వ్యవహరిస్తున్న తీరు, నిరంకుశ ధోరణులపై నేతలు ప్రసంగించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దొంతు చిన్న, ఆవుల రామారావు, తాళ్ళూరు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు-కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి మ్మ, కర్రి శేషగిరిరావు, గడ్డం హుస్సేన్, యలగాల నూకాలమ్మ, కన్నెబోయిన రామలక్ష్మి మ్మ, పేరం సైదేశ్వరరావు, బాడిస మురళీకృష్ణ, చెన్నుబోయిన చిట్టిబాబు, వల్లూరి మధుసూదనరావు, జి నరసింహారావు, పి తిరుపతిరావు, పి శశిరమేష్, ఎనికే గోపి, షేక్ సుభాని, గొట్టె నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారవు, దర్శి నరసింహారావు, వల్లపు శివరామ్, నాయని రజిని, యామర్తి బోసుయాదవ్, పునుగుపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో చంద్రయాన్-3 ప్రత్యేక ఆకర్షణ

## - ఢిల్లీ కర్తవ్యపథ్‌లో సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యాలు
## - 200 మంది మహిళా శాస్త్రవేత్తలు హాజరు

**శ్రీహరికోట (తడ), జనవరి 26 ప్రభాతవార్త** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3 మరోసారి వెలిగిపోయింది. ఢిల్లీ కర్తవ్యపథ్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో ఇస్రో శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శుక్రవారం ఈ శకటం ఆహుతులను ఆశ్చర్యపరచడం కాకుండా చప్పట్లతో స్వాగతించేలా చేసింది. చంద్రయాన్-3ని మోసుకెళ్లిన ఎల్‌వీఎం-3 రాకెట్ నమూనాతో పాటు చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ దృశ్యం అచ్చెరువుగొలిపేలా ఈ శకటంలో ప్రవేశపెట్టారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసి చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3లో కీలక భాగాలను ఇందులో ప్రదర్శించారు. భూమి నుంచి చంద్రయాన్-3 ప్రయాణించిన తీరు, శివశక్తి పాయింట్ వద్ద విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్‌గా దిగిన వైనంలో ఈ శకటం ఆకట్టుకుంది. భవిష్యత్‌లో భారత వ్యోమగాములు చంద్రుడిపై కాలుమోపుతారని కూడా ఈ శకటం సూచించింది. ఇదిలావుంటే చంద్రయాన్-3 ప్రయోగాన్ని దేశంలోని అత్యున్నత వ్యక్తులు కూడా రిపబ్లిక్ డే వేడుకల్లో మరోసారి గుర్తు చేసుకున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన ప్రసంగంలో చంద్రయాన్-3 దేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. శుక్రవారం ఇస్రోకు చెందిన వివిధ కేంద్రాల నుంచి 200 మంది మహిళా శాస్త్రవేత్తలు ఢిల్లీలోని కర్తవ్యపథ్ వేడుకలకు వెళ్లారు. ఈ గణతంత్ర వేడుకల్లో మహిళా ప్రాధాన్యతను ఇస్రో మరోసారి చాటిచెప్పినట్లయింది. వివిధ విభాగాలలో పనిచేస్తున్న 18 శాస్త్రవేత్తలో ఉన్నారు.



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీ కర్తవ్యపథ్‌లో చంద్రయాన్ శకటం

# అన్నప్రసాద విభాగం పునర్వ్యవస్థీకరణ

## - మరింత రుచికరంగా అన్నప్రసాదాలు తయారీ:-టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల.జనవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలలనుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు మరింత రుచికరంగా, నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు అన్నప్రసాద విభాగాన్ని పునర్వ్యవస్థీకరించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితెలిపారు. వృత్తి నైపుణ్యం పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇప్పటికే అన్నప్రసాదాల నాణ్యత మెరుగైందని, రానున్న రోజుల్లో మరింత నాణ్యమైన అన్నప్రసాదాలను భక్తులకు అందించగలమన్నారు. శుక్రవారం తిరుమలలోని గోకులం విశ్రాంతి గృహంలో ఉన్న అదనపు ఇఒ క్యాంపు కార్యాలయంలో గణతంత్రదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో గత ఏడాది డిసెంబర్‌లో భారీ వర్షాలు కురవడంతో తిరుమలలోని అన్ని జలాశయాలు నిండాయన్నారు. రానున్న రెండేళ్ళు తిరుమలకు నీటికొరత లేదని తెలిపారు. గత ఆగస్టు నుండి ఆరునెలల వ్యవధిలో మెరుగైన వసతి, అన్నప్రసాదాలతో బాటు రెండు బ్రహ్మోత్సవలు, వైకుంఠద్వార దర్శనం, తిరుమల ఎస్వీఉన్నత పాఠశాలలో విద్యాప్రమాణాలు పెంపు తదితర ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. టిటిడి ఉద్యోగులతోబాటు నిఘా,భద్రత సిబ్బంది,పోలీసులు అంకితభావంతో పనిచేసి భక్తుల సేవలో పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా మీ జీవితాలను ధన్యం చేసుకోవాలని కోరారు. టిటిడి నిర్వహిస్తున్న హిందూ ధార్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో మీడియా కీలక పాత్రపోషిస్తోందని ఇఒ అభినందించారు. అనంతరం విద్యార్థినీవిద్యార్థులకు, టిటిడి ఉద్యోగులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విఎస్ఒ నందకిశోర్, డిప్యూటీ ఇఒలు లోకనాథం, హరీంద్రనాథ్, భాస్కర్, శెల్వం, పిఆర్ఒ నీలిమా, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కర్నూలు ఎంపి అభ్యర్థిగా బివై రామయ్య

## అధికారికంగా ప్రకటించనున్న వైయస్సార్సీపి



**కర్నూలు, జనవరి 26, ప్రభాత వార్త :** కర్నూలు నగర మేయర్ బీవై రామయ్య వైఎస్సార్సీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. ఆ మేరకు వైఎస్ఆర్సిపి అధిష్టానం ఎంపీ క్యాండెట్‌గా నిర్ణయించింది. ఆయనకు ఎంపీ సీటు ఇచ్చారని తెలియగానే కర్నూలు జిల్లాలోని వైయస్సార్సీపి శ్రేణులు హర్షం వెలిబుచ్చాయి. అదే క్రమంలో బీసీ సామాజిక వర్గాల నేతలు సంబరాలు చేసుకున్నారు. మేయర్‌గా ఆయన చేసిన ప్రజాసేవ ఆయనను ఎంపీగా గెలిపిస్తుందని ఆయన అభిమానులు చెబుతున్నారు. మొత్తానికి వైఎస్ఆర్సిపి పార్టీ కర్నూలు ఎంపీ అభ్యర్థి రామయ్య కర్నూలు ఎంపీగా గెలుపు సాధిస్తారని స్థానికులు అంటున్నారు. వైయస్సార్సీపి కర్నూలు పార్లమెంట్ స్థానానికి సంబంధించి ఈ మధ్యకాలంలో పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కర్నూలు సిట్టింగ్ ఎంపీగా డాక్టర్ సంజీవ్ కుమార్ ఉన్నారు. ఆయన వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా ఎంపీగా గెలుపొందారు. అయితే మొట్టమొదటిసారి రాజకీయ ప్రవేశం, ఎంపీగా గెలవడంతో ఆయన ప్రజలతో పెద్దగా కలవలేకపోయారని విమర్శ ఉంది. అదే క్రమంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన గెలవలేడని ఆ పార్టీ సర్వేలు స్పష్టం చేశాయి. దీంతో వైఎస్ఆర్సిపి అధిష్టానం ఆయనను పక్కన పెట్టింది. ఆ మేరకు సంజీవ్ కుమార్ కూడా పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థిగా మరొకరిని ఎంపిక చేయాల్సిన అవసరం వచ్చింది. వైసీపీ మంత్రి గుమ్మనూరు జయరాంను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది. వాస్తవానికి మంత్రి గుమ్మనూరు పట్ల పార్టీలో ఇప్పటికే వ్యతిరేకత ఉంది. ఆయన సిట్టింగ్ స్థానమైన ఆలూరు ఎమ్మెల్యే స్థానాన్ని నిరాకరించారు. ఆయన వ్యతిరేక వర్గంలో ఉన్న విరూపాక్షిని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా అంటే... దాదాపుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో గుమ్మనూరు అసంతృప్తికి లోనయ్యారు. ఎంపీగా పోటీ చేసే ఉద్దేశం అసలు లేదని తేల్చి చెప్పారు. చివరకు చర్చలలో తన కుమారునికి ఆలూరు ఎంపీ సీటు ఇస్తే తాను ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు సిద్ధమేనని పార్టీ పెద్దలకు చెప్పినట్లు సమాచారం. అందుకు పార్టీ నుంచి వ్యతిరేకత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి గుమ్మనూరు ఎంపీ స్థానానికి పోటీ చేయడానికి స్పష్టమైనది.

దీంతో ఎంపీ స్థానానికి సరైన క్యాండిడేట్ ఎవరు అన్న కోణంలో పార్టీ చర్చించి కర్నూలు నగర మేయర్ బీవై రామయ్యను కర్నూలు ఎంపీ అభ్యర్థిగా నిర్ణయించింది. ఇప్పటికే ఆయన ఆ పార్టీలో జిల్లా అధ్యక్షులుగా ఉంటూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో పార్టీ కాడర్‌తో సంబంధాలు కలిగి ఉన్నారు. అంతేకాక బీసీ సామాజిక వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగి ఉన్నారు. దీంతో ఆయన కర్నూలు ఎంపీగా గెలవడం తథ్యమని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ప్రత్యర్థి పార్టీ అయినా తెలుగుదేశం నుండి ఎంపీ అభ్యర్థిగా ఎవరు బరిలోకి దిగుతారు అనే విషయం కూడా ఆయనకు అనుకూలించాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా బీవై రామయ్యకు వ్యక్తిగతంగా ఉన్న గుర్తింపుతో పాటు పార్టీ ఇమేజ్ కలిసి కలిస్తే ఆయన కర్నూలు ఎంపీగా గెలవడం జరుగుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 26, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని భావోద్వేగానికి గురయ్యి మృతిచెందిన కుటుంబాలను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించి బాధితులను ఓదార్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక భావోద్వేగానికి గురై గుండెపోటుతో ఏడుగురు కార్యకర్తలు మరణించగా, మరణించిన వారి చిత్ర పటాలకు నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏడు కుటుంబాలను పరామర్శించారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు గ్రామానికి చెందిన రావణమ్మ కుటుంబాన్ని, నిడదవోలు నియోజకవర్గం కల్వచర్ల గ్రామంలో మన్యం శ్రీనివాసరావు కుటుంబాన్ని, నిడదవోలు నియోజకవర్గం పందలపర్రు గ్రామంలో భోగిరెడ్డి సత్యనారాయణ కుటుంబాన్ని, నిడదవోలు నియోజకవర్గం తిమ్మరాజుపాలెం గ్రామంలో కుసుమే వెంకటలక్ష్మి కుటుంబాన్ని, రాజానగరం నియోజకవర్గంలో దాసరి హరిప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించి బాధిత కుటుంబాలకు మూడు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మొదటిరోజు పెద్దాపురం, తుని, కాకినాడ నియోజకవర్గాల్లోనూ రెండవ రోజు పి.గన్నవరం, అమలాపురం, రాజోలు,మండపేట నియోజకవర్గం మూడవ రోజు అనపర్తి, నిడదవోలు, కొవ్వూరు, రాజానగరం నియోజకవర్గంలోని భువనేశ్వరి పర్యటించారు. మూడు రోజుల పర్యటన పూర్తి చేసుకుని రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ నుంచి హైదరాబాద్కు తిరుగు ప్రయాణమయ్యారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రులు పార్టీ అధికార ప్రతినిధులు పలు నియోజకవర్గాల ఇంచార్జులు విమానాశ్రయం వద్ద వీడ్కోలు పలికారు.

# ఎన్నికల వేళ కులగణన ఎందుకు?

## - ఉపకులం, ఆదాయం, భూమి, కోళ్లు, మేకల వివరాలెందుకు?
## - సిఎం జగన్‌కు పవన్ కళ్యాణ్ ప్రశ్నావళి

**అమరావతి, జనవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం ఎన్నికలు రానున్న వేళ 'కులగణన' ఉద్దేశనం మీకు ఎన్నికలముందే ఎందుకు వచ్చిందని సిఎం జగన్‌ను జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రశ్నించారు. ఈమేరకు శుక్రవారం ఒకప్రకటన విడుదల చేశారు.. కులగణన కారణాలు వివరిస్తూ మీరు ఎందుకు ఏవిధమైన ప్రభుత్వ పరమైన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయలేదని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగం మా అందరికీ ఆర్టికల్ 21 ప్రకారం చెప్పిన వ్యక్తిత గోప్యత, భద్రతా, స్వేచ్ఛ హరించటంకాదా? అని ప్రశ్నించారు.. కులగణన మీ ఉద్దేశ్యమైతే,, మరి మీకు ఉపకులం, ఆదాయం, భూమి యాజమాన్యం వివరాలు, కోళ్లు, మేకలు, అవులు, గేదెల ఇవన్నీ ఎందుకు అని నిలదీశారు.. బీహార ప్రభుత్వం చేసిన కులగణన సుప్రీం కోర్టులోఉన్న నేపథ్యంలో, గౌరవ సుప్రీం కోర్టు తన తీర్పుని ప్రకటించకముందే మీరు మీ స్వీయ ప్రయోజనాలకు ఎందుకు ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు? అని ప్రశ్నించారు. జనగణన ఒక సంక్షిప్తమైన ప్రక్రియ అని, ఇది ఎంతో మంది నిపుణులతో చేయాల్సిన ప్రక్రియ అని పేర్కొంటూ, మీ వలంటీర్లకు ఆ అర్హత , సామర్థ్యాలు ఎలా ఉన్నాయ్ అని నిర్ధారించారని సూటి ప్రశ్న వేశారు.. ఇలాంటి డేటా సేకరణ ప్రక్రియ గతంలో కేంబ్రిడ్జ్ అనలిటిక చేసినపుడు అది ఏవిధంగా సమాజంలో అశాంతిని, అల్లర్లకు ప్రేరేపించాయి.. అనే విషయం మీకు తెలియదా? అని పేర్కొన్నారు. వాటిని ఎన్నికల కోసం స్వీయ ప్రయోజనాలకు మీరుఎలా వాడుకున్నారోమాకు తెలియదు అనకుంటున్నారా? అని ప్రశ్నించారు. ప్రజల నుంచి డేటా సమ్మతి అనేది మీరు ఎలా తీసుకుంటున్నారని, అందరూ మీ నియంతృత్వానికి తలవంచుతారని అనుకుంటున్నారా? అని పేర్కొన్నారు. వలంటీర్లు ద్వారా వైకాపా ప్రభుత్వం సేకరిస్తున్న కులగణన, ఇతర వివరాలను ఏ కంపెనీ భద్రపరుస్తారు అనే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. జగన్‌రెడ్డి వైకాపా ప్రభుత్వంచేస్తున్న రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలపై రాజకీయంగానే న్యాయపరమైన మార్గాలను కూడ విశ్లేషించే దిశగా ఆలోచిస్తామని పవన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోంది

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జనవరి 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమర్థత వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు గ్రామ జంగాల కాలనీలో రూ.18 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైన్లు, రూ.83 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్‌లను శుక్రవారం రాత్రి ఉదయభాను ప్రారంభించారు.



ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విపత్కర సమయంలో కూడా రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా కొనసాగాయని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా గడప వద్దకే పాలన చేరువైందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం ఇంటి వద్దనే అందిస్తున్న ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. కాగా సభలో వైఎస్ఆర్‌సిపి నాయకులు మండవ శ్రీనివాసగౌడ్, సంపతి విజిత తదితర నాయకులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసింది నేనేనని, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య ఎటువంటి పనులు చేయలేదని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. తాను అభివృద్ధి పనులు నిర్వహిస్తుంటే ఎక్కడ మంచి పేరు వస్తుందోనని ఓర్వలేక కోర్టులో కేసులు వేయిస్తూ అభివృద్ధికి విఘాతం కల్పిస్తున్నారని ఆరోపించారు. శ్రీరాం తాతయ్య తన హయాంలో చేసిన అభివృద్ధి ఏమిటో నిరూపించుకోవాలని సవాల్ చేశారు.

# ప్రతిఒక్కరూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఎస్ డా కెఎస్ జవహార్ రెడ్డి

**విజయవాడ జనవరి 26 ప్రభాతవార్త :** సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ వారి విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్విహించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడినడ పిలుపునిచ్చారు. 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర సచివాలయం మొదటి భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎస మాట్లాడుతూ దేశం 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికీ శుభాభినందనలు తెలిపారు. భారత గణతంత్ర దినోత్సవ వేళ సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ వారివారి విద్యుక్త ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పునరుద్ఘాటించారు. 1947లో దేశానికి స్వాతంత్రం వచ్చినా అప్పటికి మనకు రాజ్యాంగం లేక 1935 నాటి బ్రిటీష్ చట్టాన్ని అనుసరించాల్సి వచ్చిందని గుర్తు చేస్తూ 1947 ఆగష్టు 29న రాజ్యాంగం నిర్మాణం కోసం డా బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. 1947 నవంబరు 4న కానిస్టిట్యుయెన్స్ అసెంబ్లీని ఏర్పాటు చేయగా 24 నెలల్లో రాజ్యాంగ ముసాయిదాను రూపొందించగా అది ఆమోదం పొంది 1950 జనవరి 26 నుండి భారత దేశం గణతంత్ర దేశంగా ప్రకటించబడి ఆనాటి నుండి మన భారత రాజ్యాంగం అమలు లోకి సిఎస్ జవహర్ రెడ్డి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా గుర్తు అంతేగాక 1950 జనవరి 24న మన జాతీయ గీతాన్ని ఆమోదించడం జరిగిందని అదే విధంగా 1950 జనవరి 25న భారత ఎన్నికల కమీషన్ ఏరానపటు అయిందని అందుకే ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందని సిఎస్ జవహర్ రెడ్డి పేర్కొన్నారు.నేడు ప్రపంచంలోనే అతిపెద్ద లిఃత రాజ్యాంగ గానే కాకుండా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం వెలుగొందుతోందని, మన రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా జవహర్ రెడ్డి పేర్కొన్నారు. రిపబ్లిక్ అంటే మనల్ని మనం పరిపాలించుకునే వ్యవస్థని, ప్రతిపౌరుడు తన ఓటు హక్కును వనియోగించు కోవడం ద్వారా తనకు నచ్చిన వారిని ఎన్నుకునే స్వేచ్ఛ స్వాతంత్యాన్ని రాజ్యాంగం కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో పనిచేసే ప్రతి ఉద్యోగి మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేసి ప్రజలకు మెరుగైన రీతిలో పనిచేసి ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాల పేదలందరికీ సక్రమంగా అందేలా అన్ని విధాలా కృషి చేయాలని సిఎస్ జవహర్ రెడినడ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ముఖ్య భద్రతాధికారి కె కృష్ణమూర్తి, జిఏడి ఉప కార్యదర్శి రామసుబ్బయ్య, శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వెంకటరామి రెడ్డి, ఎస్పిఎఫ్ ఇన్స్పెక్టర్లు ఎం వెంకటేశ్వర్లు, డా కుమార్, పలువురు అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.



# పద్మ విభూషణుడు మెగాస్టార్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏటా ప్రకటించే పద్మ పురస్కారాల్లో తెలుగువారికిఎంతో ఆనందం కల్గించే విషయాలు చోటుచేసుకున్నాయి. సినిమా రంగం నుంచి మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ అవార్డును కేంద్రం ప్రకటించింది..మెగాస్టార్ కళా రంగాఇకి చేనిస విశేష సేవలకుగాఊ ఈ అవార్డును ప్రకటించారు. వెండితెరపై తన విశ్వరూపం చూపించినచిరంజీవి 1978లోతన సినీ ప్రస్థానాన్ని స్టార్ట్‌చేశారు.. ఆయన తొలిసినిమా పునాదిరాళ్లు.. అయితే మొదటగా రిలీజ్ అయిన సినిమా ప్రాణం ఖరీదు.. ఆ తర్వాత ఆయనకు తొలి బ్రేక్ వచ్చి స్టార్‌డమ్ తెచ్చిన సినిమా ఖైదీ... 1983లోరిలీజ్ అయ్యింది. నాటి నుంచి ఆయన వెనక్కి తిరిగి చూడలేదు.. మెగాస్టార్‌గా ఆయనమూడు దశాబ్దాల క్రితమే సూపర్ స్టార్‌డమ్ సాధించారు.. 155 సినిమాలకు పైగా చేశారు.. చిరంజీవి చారిటబుల్ ట్రస్టును స్థాపించి ఎన్నో సేవాకార్యక్రమాలు చేశారు.. నటుడుగా, ప్రజా సేవకుడిగా మరోవైపు రాజకీయాల్లో కొన్నాళ్లపాటు రాణించి, కేంద్రమంత్రిగా పనిచేశారు.. మెగాస్టార్‌కు పద్మవిభూషణ్ అవార్డు దక్కటం పట్ల తెలుగుప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. చిరంజీవితోపాటు 132 మందికి పద్మ అవారులను ప్రకటించటంతో సర్వత్రా ఆనందం వ్యక్తంచేస్తు న్నారు.. నటుడిగానే కాకుండా ప్రజాబాహుళనయంలో విశిష్ట సేవలకు ప్రదానం చేసిన రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో దీంతో పద్మవిభూషణుడుగా పద్మభూషణుడుగా దేశంలోనే అరుదైన గౌరవం అందుకున్న వ్యక్తిగా చిరంజీవి రికార్డుల్లోకి ఎక్కారు. 2006లో భారతీయ సినిమాకు ఆయన చేసినసేవలకు గానూ భారత దేశం మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌తో సత్కరించారు.







మెగాస్టార్ చిరంజీవిని కలిసి అభినందనలుతెలియజేస్తున్న సినీప్రముఖులు



## ఈ రిపబ్లిక్‌డే నాకెంతో ప్రత్యేకం: చిరంజీవి....

చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రిపబ్లిక్‌డే వేడుకలను ఘనంగా జరిగాయి... ఈవేడుకల్లో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, హీరో వరుణ్‌తేజ్, సుష్మిత కొణిదెల, చిరంజీవి మనుమరాల్లు నవిష్క, సమరలతో పాటు అభిమానులు పాల్గొన్నారు. చిరంజీవికి ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించటంతో ఈ వేడుకలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి.. జాతీయ జెండా



వందనం చేసిన అనంతరం చిరంజీవి మాట్లాడారు.. మహానుభావుల త్యాగఫలమే ఈ స్వేచ్ఛ అనాననరు. నా 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో నేను ఈసినీ కళామతల్లికి సేవ చేసుకున్నానని అన్నారు. అలాగే కళాకారులకు సామాజిక బాధ్యత కూడ ఉందని అనేదాన్నినా బాధ్యతగా భావించానని అన్నారు. అందులో భాగంగానే బ్లడ్‌బ్యాంకును స్థాపించామనాననరు.. ఇది ఎందరికో స్ఫూర్తినిచ్చిం దన్నారు. పాతకేళ్ల ముందు రక్తం కొరతతో ప్రాణాలను కోల్పోతున్నారు అనే మాట నుంచి ఇపుడు అలాంటి ప్రస్థావన రాలేదంటే నేను తీసుకున్న నిర్ణయం పట్ల గర్వపడుతున్నానని మెగాస్టార్ అన్నారు. దానికి ప్రధానకారణం నా అభిమానుల అన్నారు. తన సేవలను గుర్తించి 2006లో పద్మభూషణ్ అవార్డు ఇచ్చారని, అదేఎక్కువ ప్రోత్సాహాన్నిచ్చిందన్నారు. అయితే ఇపుడు పద్మ విభూషణ్‌ను తాను ఊహించలేదన్నారు.. 2024లో నా కళ, సామాజిక సేవలను గుర్తించి పద్మవిభూషణ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం అనేది ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. దీనికి కారణమైన ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## రవితేజ బర్త్‌డే స్పెషల్ పోస్టర్

గణతంత్ర దినోత్సవంతోపాటు మాస్ మహారాజా రవితేజ పుట్టినరోజు .. ఈ ప్రత్యేక సందర్భంలో రవితేజ హీరోగా బ్లాక్‌బస్టర్ హరీశ్‌శంకర్ దర్శకత్వంలో టాప్ ప్రొడక్షన్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రూపొందుతున్న మిస్టర్ బచ్చన్ నుంచి రవితేజను వింటేజ్ మాస్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు.. యాక్షన్ సీక్వెన్స్‌లో గూండాలు నేలపై పడిఉండటం చూడొచ్చు... కాగా రవితేజ తదితరులు పాల్గొంటున్న కొత్త షూటింగ్ కారంపూడిలో జరుగుతోంది.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. పనోరమా స్టూడియోస్, టిసిరీస్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. మిక్కీజె. మేయర్ సంగీతం అందిస్తున్నారు.



## 'ఈగల్' నుంచి పాట రిలీజ్

రవితేజ, కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లోభారీ అంచనాలున్న యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్.. రిలీజ్ డేట్ దగ్గరపడుతోంది. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈచిత్రం ఫిబ్రవరి 9న విడుదల కానుంది.. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా రవితేజ పుట్టినరోజు, గణతంత్ర దినోత్సవం సందర్భంగా మేకర్స్ రాకింగ్ నంబర్ ఈగల్స్ ఆన్ హిస్ వే.. ను విడుదల చేశారు.. రవితేజపోషించిన సహదేవ్ ఆకా ఈగల్ పాత్ర వైల్డ్‌నేచర్‌ను తెలియజేస్తోంది. విజువల్స్ రవితేజను కిల్లర్ అవతార్‌లో చూపిస్తున్నారు. ఈచిత్రంలో ఆయన మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో కన్పిస్తున్నారు. అనుపరమ పరమేశ్వరన్ హీరోయిన్.. కావ్యాథాపర్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. అన్ని సౌత్ ఇండియన్ భాషలతోపాటు హిందీలో కూడ గ్రాండ్‌గా విడుదలకానుందఇ.



## 'ఉత్సవం' ఫస్ట్‌లుక్ పోస్టర్

దిలీప్ ప్రకాష్, రెజీనా కసాంద్రా ప్రధాన పాత్రలు పోషిసునతన్న ఇంపాక్ట్‌ఫుల్ తెలుగు డ్రామా ఉత్సవం.. అర్జున్‌సాయి దర్శకత్వం వహిస్తున్నారు. హార్న్ బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదలచేశారు.. హీరో పాత్ర పోషపించిన దిలీప్ ప్రకాష్ ఒక చేతిలో నటరాజ విగ్రమం, మరోచేతిలో కిరీటం పట్టుకుని నేలపై కూర్చునట్టుకన్పించారు.. తనచుట్టూ నాటక ప్రదర్శనలో వాడే వస్తువలు ఉన్నాయి. అతని



ముఖంలోని చిరునవ్వు కళ పట్ల అతని అభిరుచి, ఉత్సాహాన్ని సూచిస్తోంది. ఫస్ట్‌లుక్ ఆకట్టుకుంది.. టీజర్‌ను జనవరి 28న విడుదల చేయనున్నట్టు తెలిపారు. లవ్, ఎమోషన్స్ భావోద్వేగాలు వినోదంతో కూడిన కంప్లీట్ ఫ్యామిటీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. నాజర్,రాజేంద్రప్రసాదన, బ్రహ్మానందం , ఆలీ, ప్రేమ తదితరులు నటిస్తున్నారు.

## 'టిల్లు స్క్వేర్' రిలీజ్ డేట్

స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ తన డిజె టిల్లు సినిమాతో టిల్లుగా ప్రేక్షకులపై పెద్ద ప్రభావాన్ని కల్గించారు. బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన ఈచిత్రం ప్రేక్షకులను ఎంతగానో అలరించి, కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా పేరొందంది.. కాగా టిల్లు స్క్వేర్ లోసిద్ధు జొన్నలగడ్డను మరోసారి బిగ్‌స్క్రీన్‌పై



టిల్లుగా చూడటానికి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈ విషయాన్ని రుజువు చేస్తూ, టిల్లు స్క్వేర్ కోసం రామ్ మిరియాల స్వరపరిచిన ఆల్బమ్‌లోని టికెట్టే కొనకుండా.. రాధిక వంటి పాటలు ఇప్పటికే వైరల్ అయ్యాయి.. మేకర్స్ నాణ్యత విషయంలోఏమాత్రంరాజీ పడకుండా ఒరిజినల్‌కు మించిన సీక్వెల్ చేయటానికి తగినంత సమయం తీసుకున్నారు.. కొన్ని అనుకోని కారణాలవల్ల ఫిబ్రవరి 9న అనుకున్న విడుదల తేదీని వాయిదా వేయాల్సి వచ్చింది.. ఇపుడు మేకర్స్ వేసవి శెలవులను దృష్టిలో పెట్టుకుని చిత్రాన్ని మార్చి 29న విడుదల చేయాలని నిర్ణయించారు. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సినిమాలోని ఆమె కిల్లర్ లుక్స్ ఇప్పటికే బాగా పాపులర్ అయ్యాయి. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలోసితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు.

## వెంకయ్యనాయుడు సినీ ప్రముఖుల అభినందన

భారత మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించటం పట్ల ఎఫ్ఎన్‌సిసి అధ్యక్షుడు జి.ఆదిశేషగిరిరావు, ఉపాధ్యక్షుడు టి.రంగారావు, సెక్రటరీ



ముళ్లపూడి మోహన్, జాయింట్‌సెక్రటరీ వివిఎస్ఎస్ పెద్దిరాజు, ట్రెజరర్ బి.రాశేఖరరెడ్డి,కమిటీ సభ్యులు కాజా సూర్యనారాయణ, జె.బాలరాజు,ఏ.గోపాలరావు అభినందనలు తెలిపారు..

## బోయపాటి, అల్లు అరవింద్ కాంబినేషన్‌లో

ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను, అగ్ర నిర్మాత అల్లు అరవింద్ కాంబినేషన్‌కు మంచి పేరుంది.. 2016లో వీరిద్దరి కలయికలో అల్లు అర్జున్ హీరోగా సరైనోడు చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే.. ఈచిత్రం మాసివ్ బ్లాక్‌బస్టర్ చిత్రంగా నిలిచి అత్యధిక



వసూళ్లు రాబట్టుకుంది.. తాజాగా ఈ బ్లాక్‌బస్టర్ కలయికలో మరోభారీ ఎంటర్‌టైనర్ రాబోతోంది.. భద్ర, తులసి, సింహా, లెజెండ్, సరైనోడు, అఖండ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన బోయపాటి శ్రీనుతో గీతా ఆర్ట్స్ చిత్రం అంటే మంచి క్రేజ్ ఏర్పడింది.. త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించనున్నారు.

## 'రాబిన్‌హుడ్' టైటిల్ ఫిక్స్

హీరో నితిన్, దర్శకుడు వెంకీ కుడుముల , ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ భారీస్థాయిలో రూపొందిస్తున్న ప్రాజెక్టు కోసం రెండోసారి చేతులు కలిపారు. బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్టు అనౌన్స్‌మెంట్ రోజు నుంచే అందరి దృష్టిని ఆకర్షించింది. రిపబ్లిక్‌డే సందర్భంగా టైటిల్‌ను రివీల్ చేశారు. ఈచిత్రానికి రాబిన్ హుడ్ అనే టైటిల్‌పెట్టారు.. నితిన్ పాత్రను పరిచయం చేస్తూ రివీల్ చేసిన టైటిల్ గ్లింప్స్ చాలా ఆసక్తికరంగా ఉంది. నితిన్ గెటప్,యాక్షన్ చాలా ఎంటర్‌టైనింగ్‌గా ఉన్నాయి.. దర్శకుడు వెంకీ కుడుముల సీనియస్ సన్నివేశాన్ని తనదైన శైలిలో వినోదాత్మకంగా చిత్రీకరించారు.. తన మొదటి రెండు సినిమాల్లో రెండు విభిన్నమైన సబ్జెక్టులను ప్రయత్నించిన వెంకీ మరోసారి ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుతో వస్తున్నారు. టైటిల్ టీజర్ కట్‌లో తన మార్క్‌చూపించారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.



# విన్యాసాలతో అదరగొట్టిన నారీమణులు

మువ్వన్నెల జెండా ముచ్చటపడేలా.. ఎర్రకోట గర్వించేలా.. గణతంత్ర దినోత్సవ వేడుకలో.. త్రివిధ దళాలనూ మహిళలే ముందుండి నడిపిచ్చారు. గగుర్పొడిచే యుద్ధ విన్యాసాలతో.. రోమాలు నిక్కబోడుచుకునే కవాతుతో.. ప్రపంచ దేశాలకు భారత్‌ను అమే శక్తిగా చాటుతున్నారు ! దేశ భద్రతలో మేమేం తక్కువ కాదంటూ భారతీయులంతా ఉప్పొంగేలా చేస్తున్నారు..

**త్రివిధ దళాలతో...** కర్తవ్యపథ్‌లో త్రివిధ దళాలు వేర్వేరుగా కవాతు చేయడం మనకు తెలిసిందే. కానీ ఈసారి మూడు దళాలూ కవాతు చేస్తున్నాయి. 144 మంది మహిళా బృందం ఒకేసారి మార్చ్ ఫాస్ట్‌కు సిద్ధమైంది. ఒక్కో దళంలో 48 మంది మహిళలున్నారు. ఈ త్రివిధ దళానికి 26 ఏళ్ల కెప్టెన్ సంధ్య నాయకత్వం వహిస్తున్నారు.



2017 రిపబ్లిక్ డే పరేడ్ లో ఢిల్లీ డైరెక్టరేట్ నుంచి ఎన్‌సిసి క్యాడెట్‌గా పాల్గొన్న సంధ్య.. అదే ఆత్మవిశ్వాసంతో మూడుదళాలనీ నడిపించడానికి సిద్ధమవుతోంది. ఇందులో ఆర్మీ విభాగాన్ని నడిపిస్తున్న కెప్టెన్ శరణ్యారావు కర్ణాటక ప్రాంతంలోని కొడగు ప్రాంతం నుంచకి వచ్చారు. తల్లి లెక్చరర్. క్రీడల్లోనూ ముందుండే శరణ్య ఆల్‌రౌండర్.

**వాయుసేనతో....** స్క్వాడ్రన్ లీడర్ రష్మీఠాకూర్ నేతృత్వంలోని వైమానికదళం.. ప్రపంచ దేశాలకు భారత వైమానిక శక్తి సామర్థ్యాలనే కాదు మహిళాశక్తినీ చాటే ప్రయత్నం చేస్తోంది. స్క్వాడ్రస్ లీడర్ సుమితాయాదవ్. ప్రతీతి అహ్లూవాలియా, కీర్తిరోహిల్ వంటి నిపుణులైన 15 మంది మహిళా పైలట్లు ఆకాశ విన్యాసాలు చేయనున్నారు. వీరంతా.. 29 ఫైటర్, 8 ట్రాన్స్ పోర్ట్, 13 హెలీకాప్టర్‌స, ఒక హెరిటేజ్ విమానాన్ని ప్రదర్శించనున్నారు. వీరంతా.. 29 ఫైటర్, 8 ట్రాన్స్ పోర్ట్, 13 హెలీకాప్టర్స్, ఒక హెరిటేజ్ విమానాన్ని ప్రదర్శించనున్నారు. 1971లో.. తూర్పు పాకిస్థాన్‌లో వేలాదిగా ఉల్కల్లాంటివి ఆకాశం నుంచి రాలడాన్ని అక్కడి సైనికులు గమనించారు. అవి గ్రహాంతరవాసులు ప్రయాణించే యూఎఫ్‌వోలు అయి ఉండొచ్చని కాసేపు భ్రమపడ్డారు. వాళ్లని అలా గందరగోళానికి గురిచేయడమే మన వైమానికదళం లక్ష్యం కూడా. అవి యూఎఫ్‌వోలు కాదు. పారాచూట్ల సాయంతో దిగిన మన సైనికులు. భారత్ నిర్వహించిన గొప్ప సైనిక ఆపరేషన్లలో ఇదీ ఒకటి. దీన్నే టాంగైల్ డ్రాప్ ఆపరేషన్ అంటారు. ఆనాటి ఆ విన్యాసాన్ని తిరిగి మన వాయుసైన్యం ప్రదర్శిస్తోంది.



**నౌకా దళంతో....** స్మగ్లింగ్, తీవ్రవాదుల చొరబాట్లకు అడ్డుకట్ట వేయడం, జాలర్ల భద్రత, సముద్ర జలాల పరిరక్షణ.. లాంటి ఎన్నో విధులు నిర్వర్తిస్తుంది. మన కోస్టగార్డ్ బృందం. ఆ భద్రతా బాధ్యతల్లో మహిళల పాత్రా కీలకమే. ఈసారి ఈ బృందాన్ని ముందుండి నడిపిస్తున్నారు అసిస్టెంట్ కమాండెంట్ చునౌతి శర్మ. గతంలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి)లో భాగంగా కవాతు చేసిన ఈమె ఈసారి నాయకత్వ బాధ్యతలను చేపట్టారు. ఈ సారి ఈ పరేడ్ నాకు మరింత ప్రత్యేకం. ఒకప్పుడు సభ్యురాలిగా పాల్గొన్న చోటే సేనలను నడిపిస్తున్నా. మహిళా శక్తిని చాటడానికి ఇది మాకు మంచి అవకాశం. మావారు మేజర్ సరబ్‌జీత్ సింగ్.. ఇండియన్ ఆర్మీ సిక్కు దళానికి నేతృత్వం వహిస్తున్నారు. ఇలా ఇద్దరం నాయకత్వం వహిస్తుండటం గర్వంగానూ ఉంది అంటారు చునౌతి.



**బ్యాండ్‌లో శంఖం, నాదస్వరం...** రోమాలు నిక్కబోడుచుకునేలా మోగే మిలిటరీ బ్యాండ్, దానికి అనుగుణంగా సాగే కవాతు.. సాధారణంగా గణతంత్ర వేడుకల్లో కనిపించే దృశ్యమే ఇది! శంఖం, నాదస్వరం, నగాడా, డప్పు మొదలైన వాద్యాలతో పరేడ్ సాగింది. భారత చరిత్రలోనే తొలిసారిగా వీటిని మహిళలే వాయిస్తు న్నారు. దేశవ్యాప్తంగా వంద మంది మహిళా కళాకారులు ఈ బాధ్యతను తీసుకోవడమే కాదు. ఎముకలు కొరికే చలిలో సాధన చేశారు. మరో ప్రత్యేకత ఏంటంటే.. ఎన్‌సిసి రిపబ్లిక్ డే క్యాంప్‌నకూ తొలిసారిగా ఈశాన్య రాష్ట్రాల నుంచి ఆల్ గర్ల్ బ్యాండ్ పాల్గొననుంది. 15 ఏళ్లలోపు 45 మంది అమ్మాయిలు తమ సంప్రదాయ సంగీతం, నృత్యాలను ప్రదర్శిస్తూ, ఈశాన్య రాష్ట్రాల ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలను పరిచయం చేయడం వీరి ఉద్దేశం.



**కవాతులో జంటగా...** కుటుంబం నుంచి ఒక్కరు ఆ ఎర్రకోట ముందు నిలబడితేనే ఎంతో గర్వపడతారు. అలాంటిది భార్యాభర్తలిద్దరికీ ఆ అవకాశం వస్తే.. మేజర్ జెర్రీ బ్లైజ్, కెప్టెన్ సుప్రీతలు కర్తవ్యపథ్‌లో వేరువేరు దళాల తరపున ఒకేసారి చవాతులో పాల్గొంటున్నారు. గత జూన్‌లోనే వీరిద్దరికీ వివాహమైంది. ఈ ఏడాది మాకు దక్కిన గొప్ప అవకాశమిది. కలలో కూడా ఊహించలే'దని చెబుతున్న సుప్రీతది కర్ణాటకలోని మైసూరు. తండ్రి తిరుమలేశ్ ఇన్‌స్పెక్టరు. ఎల్‌ఎల్‌బి చేసి ఎన్‌సిసిలో చేరిన ఈమె తండ్రి అందించిన స్ఫూర్తితో 2021లో భారత సైన్యంలో చేరారు. ప్రస్తుతం ఎయిర్‌ఫోర్స్ లో పనిచేస్తున్నారు.



**వైద్య బృందంతో...** రక్షణ బాధ్యతను సక్రమంగా నిర్వహించే క్రమంలో గాయాల పాలయ్యే జవానులెందరో! వారు కోలుకునేలా చేయడంలో మిలిటరీ వైద్య బృందం పడే శ్రమా ఎక్కువే. వారి కృషికీ ఈ గణతంత్ర వేడుకల్లో ప్రాధాన్యం దక్కింది. నర్సులు, వైద్యాధికారులు పాల్గొంటున్న వైద్య బృందానికి మేజర్ సృష్టి ఖుల్లర్ నేతృత్వం వహిస్తున్నారు. ఈవి పారాట్రూపర్, ఐ సర్జన్. సర్జికల్ పరికరాలను పట్టుకొనే చేత్తో ఈ సారి ఖడ్గాన్ని పట్టుకొని సేనలను నడపడం సవాలుతో కూడిన ఒక కొత్త అనుభూతి. నారీ శక్తిని చాటే అవకాశంగానూ భావిస్తున్నానంటారు సృష్టి. ❑





# ముఖానికి వ్యాయామం..

ముప్పయ్యో పడిలోకి అడుగుపెట్టామో లేదో.. ముడతలు, వృద్ధాప్యఛాయలంటూ కంగారుపడే అమ్మాయిలెందరో. అందుకే క్రీములకు తెగ ఖర్చు పెట్టేస్తుంటాం. పూర్తిగా వాటిపైనే ఆధారపడక ఈ ఫేస్ ఎక్సర్‌సైజ్‌లనూ ప్రయత్నించమంటున్నారు నిపుణులు.

- మెడ దగ్గర చర్మం ముడతలు పడినట్లు అనిపిస్తోందా? నెమ్మదిగా అది డబుల్ చికేకీ దారి తీయొచ్చు. అలాంటప్పుడు.. నిటారుడగా నిల్చొని తలను వీలైనంత వెనక్కి వంచండి. నాలుకను పై పెదవికి ఆన్చి కొద్దిసేపు అలాగే ఉంచండి. మెడ నొప్పి అనిపించగానే యధాస్థితికి వచ్చేయాలి. ఇలారోజూ ఐదు సార్లు చేస్తే సరి.
- నుదుటిమీద గీతల్ని తగ్గించు కోవాలా? అయితే ఆశ్చర్యపోండి. ఏం లేదూ.. కళ్లను వీలైనంత పెద్దగా చేసి,వీలైనంత సేపు ఉంచండి. ఇలా రోజుకు 8-10 సార్లు చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.
- ఉబ్బిన కళ్లు, కంటి చివరన గీతలు.. వృద్ధా ప్యఛాయలకు సంకేతాలే. వీటిని తగ్గించాలంటే, మధ్య వేళ్లను కనుబొమ్మల వద్ద ఉంచి రెండు చూపుడు వేళ్లతో కను కొనలవద్ద ఒత్తినట్లుగా ఉంచాలి. తలను నిటారుగా ఉంచి, పైకి చూడటం, గట్టిగా కళ్లు మూయడం లాంటివి చేయాలి. ఇలా 6-10 సార్లు చేసి చూడండి. ఫలితం కనిపిస్తుంది.
- నోరు తెరచి పెదాలను లోపలికి ముడవాలి. తలను పైకెత్తి గడ్డం దగ్గర వేలితో గట్టిగా లాగి పట్టి ఉంచాలి. నెమ్మదిగా నోరు మూయడం తెరవడం చేయాలి. ఇలా అయిదుసార్లు చేశాక పళ్లు కనిపించకుండా నవ్వినట్లుగా చేయాలి. దీన్ని రోజూ అయిదారుసార్లు చేస్తే సరి. బుగ్గల దగ్గర సాగినట్లుగా తయారవుతున్న చర్మానికి చెక్ పెట్టేయొచ్చు. ❑

**చెలి చిట్కా**

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నిద్ర రుగ్మతలు -2



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

**కాంప్లికేషన్స్ :** ఒంటరి తనాన్ని ఇష్టపడడం, అనవసరంగా బాధపడడం, నల్గురిలో వెళ్లాంటే భయం, గాయపడతామన్న భయంతో ఆడుకోలేకపోవడం, ఎప్పుడూ టెన్షన్‌గా, కోపంగా ఉండడం, చిరాకు, అలసట, నిస్సత్తువ, జీర్ణకోశ సమస్యలు.ఆకలి సరిగా లేకపోవం వంటి కాంప్లికేషన్స్ ఉంటాయి. ఇవేగాక ఏకాగ్రత లేకపోవడం, చదువులో వెనుకబడిపోవడం, తెలివితేటలు తగ్గడం ఉంటుంది.

**నిర్ధారణ :** ఇఇజి పాలి సోమ్నాగ్రఫీ, మల్టీపుల్ స్లీప్ లాటెన్సీ టెస్ట్, యాక్టిగ్రఫీ, రక్తపరీక్షల ద్వారా నిద్ర రుగ్మతల్ని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు చికిత్స :** స్థిరమైన నిద్ర, ఆహారపు అలవాట్లను అనుసరించాలి. ఐరన్, ఫోలిక్ ఆసిడ్, విటమిన్ల లోపం లేకుండా చూడాలి. పిల్లల్లో భయాందోళనలు లేకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలి. బెడ్‌రూమ్ చీకటిగా ఉంచకుండా రాత్రిళ్లు బెడ్‌లైట్ ప్రక్కన సపోర్ట్ కోసం దిండు లేదా టెడ్డీబెర్ బొమ్మ ఉంచాలి. 10-30 నిమిషాలు నిద్రపోయే ముందు పిల్లలకి కేటాయించాలి. బెడ్ సౌకర్యవంతంగా ఉండాలి. రాత్రిళ్లు టి.వి. వీడియోగేమ్స్ సెల్ చూడకుండా వారికి మంచి కథలు, మంచి పద్ధతులు నేర్పించాలి. రాత్రిళ్ళు అధిక భోజనం, కాఫీ, టీలు, త్రాగించరాదు. వెచ్చని స్నానం, గ్లాసు గోరువెచ్చని పాలు త్రాగించాలి. ఎలర్జీ చికిత్స, సైకో సోమాటిక్ మానసిక చికిత్స, రిలాక్సేషన్ పద్ధతి, స్టిమ్యులస్ కంట్రోల్ థిరపీ, ఎక్సర్‌సైజ్‌లు చేయించడం మంచిది. నిద్రా సమస్యలు నెలపైన ఉంటే జాగ్రత్తగా గమనించి కారణాన్ని బట్టి సరిదిద్దవచ్చు. వారిలో ఆత్మ స్థైర్యాన్ని కల్గించి ఒత్తిడిని తగ్గించాలి. నిద్రపోయే అలవాట్లు ఒకరిలో ఉన్నట్లు మరొకరిలో ఉండవు కాబట్టి తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి.



**హోమియో చికిత్స:** బెల్లడోనా : చిన్న శబ్దాలకు కూడా మెలకువ వస్తుంది. అర్ధరాత్రి ముందు నిద్ర సరిగా పట్టదు. ఆటలాడి అలిసిపోయినా నిద్రపట్టదు. కలవరింతలతో లేచి ఏడుస్తుంటారు. నిద్రలో మూలుగుతుంటారు. కాళ్ళు చేతులు అదురుతుంటాయి. నిద్రలో చెమటలు నుదటి మీద పడతాయి. నిద్రలో కదలడం, పళ్ళు నూరడం, గురక పెట్టడం ఉంటుంది.

**ఆర్స్ ఆల్బ్ :** భయాందోళనలు, అశాంతి, అస్థిమితం, నిద్రలో మాట్లాడడం, కాళ్ళు చేతులు ఆడించడం, ఒంటరిగా ఉండలేక అరవడం, బెడ్ వెట్టింగ్, గొణగడం, నిద్రలో నడవడం, లేచి కూర్చోవడం ఉంటుంది. తల్లి పక్కలో పడుకుంటేనే నిశ్చింతగా ఉంటారు. తల మీద చేతులు పెట్టుకొని నిద్రపోతుంటారు.

**బైరాటాకార్బ్ :** టాన్సిల్స్, ఎడినాయిడ్, సమస్యల వల్ల నిద్రపట్టక బాధపడుతుంటారు. నిద్రలో మాట్లాడడం, నవ్వడం, అరవడం ఉంటుంది. కండరాలు అదరడం,బిడియం, భయం, అశాంతితో అర్ధరాత్రి వరకు నిద్ర పట్టిక దొర్లుతుంటారు. చదువు వంటపట్టదు. ఎవ్వరితో కలవరు. నిస్సత్తువుగా మొండిగా ఉంటారు. ఏదో ఒకటి తింటుంటే హాయిగా ఉండే పిల్లలకిది మంచి మందు.

**లైకోపోడియం :** పగలు ఎక్కువగా నిద్రపోయి రాత్రి నిద్రపోకుండా విసిగిస్తారు. వెల్లకిలా పడుకోబెడితేనే నిద్రరాదు. కలల్లో రక్తం మంటలు, నల్లని ఆకారాలు కన్పించి, తల్లిని, లేదా పక్కనున్న వారిని కాళ్లతో, చేతులతో తన్నడం, నిద్రలో ఉలిక్కిపడి ఏడ్వవడం, ఆకలి కావడం ఉంటుంది.

**ఫాస్ఫరస్ :..** వెలుతురు లేని గదిలో పడుకోలేరు. అటు ఇటు కదులుతుంటారు. తల ఆడిస్తూంటారు. ఆలస్యంగా నిద్రపోయి తెల్లవారే లేస్తారు. పగలు నిద్ర మత్తుగా ఉంటుంది. మధ్య మధ్య నిద్ర పట్టినా మెలకువ వస్తుంటుంది. నిద్రలో లేచి నడవడం మాట్లాడడం, భయాందోళనలు, ఉరుములు, చీకటిలో బెడ్ వెట్టంగ్, శ్వాసకోశ సమస్యలతో బాధపడే పిల్లలకిది ఇవ్వదగ్గ మందు.

ఇవేగాక నిద్ర రుగ్మతల్ని, లక్షణాల్ని బట్టి కాష్టికం, మూరియాటిక్ ఆసిడ్ కాలీఫాస్, ఫెర్రంమెట్, ఇగ్నేషియా, కాఫీ, ఆర్నికా, మాగ్ కార్బ్ మందుల్ని వాడుకోవచ్చు. ❑

# మురిపించే ముత్యాల నగలు



వెన్నెల కాంతుల్ని మురిపించే ముత్యాలంటే మనసు పడని మగువలుండరు. సాధారణంగా గుండ్రంగా, బియ్యపు గింజను పోలినవే మనకి ఎక్కువగా కనిపిస్తాయి. అయితే, ఇందుకు భిన్నంగా ఎన్నెన్నో ఆకృతులూ, రంగుల్లో కేశీ ముత్యాలు దొరుకుతాయి. ఇవి కూడా ఆల్చిప్పల్లోనే ముత్యంతో పాటూ రూపుదిద్దుకుంటాయట. ఇప్పుడు వీటిదే హవా. చవిపోగులూ, హారాలూ, బ్రేస్‌లెట్‌లూ.. ఒకటేమిటి అన్ని రకాల నగల్లోనూ ఇమిడిపోయి సందడి చేస్తున్నాయి. ఆధునిక యువతుల్ని మెప్పిస్తున్నాయి. వాటినోసారి మీరూ చూసేయండి.



















# చెక్క గరిటెలు వాసనొస్తుంటే.



చెక్క గరిటెలు చూడ్డానికి బాగుంటాయి. తేలిగ్గానూ ఉంటాయి. కానీ వాటి శుభ్రత విషయంలో కొన్ని అదనపు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకపోతే అవి వాసన వచ్చే అవకాశం ఉంది.

- ❖ పనయ్యాక చెక్క గరిటెల న్నింటినీ వేడినీటిలో వేసేయండి. అలాగే నాలుగైదు చుక్కల లిక్విడ్‌సోప్‌ని కూడా వేయండి. ఇలా చేయడం వల్ల కలప అదనపు నీటిని గ్రహించకుండా.. పట్టిఉన్న ఆహారపదార్థాలను కూడా సులభంగా వదిలిస్తుంది.
- ❖ చెక్క గరిటెలకు పట్టిఉన్న మొండిమరకలను వాసనను తొలగించడానికి, నిమ్మచెక్కతో బాగా రుద్దికడగాలి. బేకింగ్ సోడాలో కొద్దిగా నీటిని కలిపి పేస్టులా చేసి.. మరకలున్న చోట స్క్రబ్బర్‌తో లేదా మెత్తని స్పాంజ్‌తో రుద్ది గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే మరి.
- ❖. చెక్క గరిటెలను ఎక్కువ సేపు నానబెడితే.. పగలిపోతాయి. కడిగి.. నీడలో పొడిగా ఉన్న ప్రాంతంలో ఆరనివ్వాలి. తర్వాత మినరల్ ఆయిల్ లేదా ఫుడ్ గ్రేడ్ బీస్‌వాక్స్ కండిషన్ చేయాలి. ఇవి చెక్క తేమను కోల్పోకుండా కాపాడతాయి. ❑

# పంచముఖ ఆంజనేయస్వామి



శ్రీరామభక్తుడైన ఆంజనేయ స్వామిని స్మరిస్తే సకల భూత, ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. స్వామివారి ఆరాధనలో పంచముఖ ఆంజనేయస్వామి ప్రార్థనకు విశిష్టత వుంది. శ్రీ హనుమాన్ మాలా మంత్రాన్ని జనిస్తే అన్ని వ్యాధులు, పీడలు తొలగిపోతాయని పరాశర సంహతలోని ఆంజనేయచరిత్ర వివరిస్తోంది. ఐదు ముఖాల తో వుండే స్వామివారి ఒక్కొక్క ముఖానికి ఒక్కో గుణముంది. హనుమాన్ ప్రధానముఖంగా వుంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్టసిద్ధి కలుగుతుంది. నారసింహునికి అభీష్టసిద్ధి, గరుడునికి సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి వుంటుంది. కుడివైపు చివరన వుండు వరాహ ముఖం దానప్రపత్తిని ఎడమవైపు చివరన వుండే హయగ్రీవ ముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకనే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. తుంగభద్ర నదీతీరంలో స్వామి వారి కోసం తపస్సు ఆచరించిన శ్రీరాఘవేంద్రస్వామికి ఆంజనేయస్వామి పంచముఖ ఆంజనేయులుగా ప్రత్యక్షమైనట్టు తెలుస్తోంది. పంచముఖ హనుమాన్‌కు వున్న పదిచేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చేవిపత్తులనుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. ❑

ఆధ్యాత్మికం

# ఇవి ఆరోగ్య సిరి



రేగు పళ్లలో పోషకాలు, ఔషధ గుణాలు ఎక్కువ. వీటిలో విటమిన్ సి,కె, పొటాషియం అధికం. వీటితో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటివి దూరమవుతాయి. ఒత్తిడిగా ఉన్నప్పుడు నాలుగు పండ్లు తింటే ఫలితం ఉంటుంది. రేగులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపుతాయి. కాలేయం పని తీరును మెరుగుపరుస్తుంది. మనికి అవసరమయ్యే 24 రకాల అమైనో ఆమ్లాలలో 18 రేగులో లభిస్తాయట. వీటిల్లోని సుగుణాలు.. చర్మానికి మేలు చేస్తాయి. జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. మలబద్ధకం ఉండదు. ఆకలిని పెంచుతుంది. నీరసంగా ఉన్నప్పుడు కొన్ని రేగు పళ్లు తిని చూడండి. వీటిల్లోని ఎనర్జీ బూస్టర్లు తక్షణ శక్తినిస్తాయి. పిల్లలకు చాలా మంచివి. మందమతులుగా ఉన్న పిల్లలచేత రోజూ కాసిన్ని రేగపండ్లు తినిపిస్తే బుద్ధి వికసిస్తుందట. ఈ చెట్టు ఆకులు, బెరడు, గింజల్లో కూడా ఔషధ గుణాలున్నాయి. ఆకు పసరును పండ్లకి పై పూతగా వాడితే త్వరగా తగ్గుతాయి. వీటిఓల్నిఇ క్యాల్షియం పొటాషియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు కండరాలనూ, దంతాలనూఐ, ఎముకల్నీ దృఢంగా మారుస్తాయి. రక్తం శుద్ధి అవుతుంది. గొంతునొప్పిని, ఆస్తమా, కండరాల నొప్పిని తగ్గించే గుణం వీటిలో ఉంది. రేగు గింజలను పొడి చేసి నూనెతో కలిపి రాసుకుంటే కీళ్ల నొప్పులు తగ్గుతాయి.



**చెరకు గడలు...** దీనిలో గ్లూకోజ్ శాతం ఎక్కువ. శరీరంలో తేమ కోల్పోయినప్పుడు డీ హైడ్రేట్ అవుతుంది. ఈ గడల్లో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఇనుము, మాంగనీసు ఉంటాయి. ప్రొటీన్లూ ఎక్కువే. మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లూ, మంట, నొప్పి వంటి సమస్యలతో బాదపడేవారు గ్లాసు చెరకు రసంలో కొద్దిగా నిమ్మరసం, కొబ్బరి నీళ్లూ కలిపి తీసుకోవడం మంచిది. ఇవి శరీరంలోని రకరకాల ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. రోగనిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ కూడా శుభ్రపడుతుంది. ❑

# రెండోరోజు చెలరేగిన రోహిత్‌సేన




## ఆటముగిసే సమయానికి 421/7

## 175 పరుగుల ఆధిక్యంలో భారత్

**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లండ్‌తోజరుగుతున్న తొలిటెస్టులో భారత్ పట్టుబిగించింది. రెండోరోజు ఆటపూర్తయ్యేసరికే ఏడు వికెట్ల నష్టానికి 421 పరుగులుచేసిన భారత్ స్పష్టమైన ఆధిక్యం సాధించింది. మొత్తంగా తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది మంది బ్యాటింగ్‌చేయగా అందులో అశ్విన్‌మినహా మిగతా వారంతా రెండంకెల స్కోరుచేసారు. ముగ్గురు బ్యాటర్లు 80కిపైగా రన్స్‌చేసారు. భారత పిచ్‌లపై సత్తాచాటే లక్ష్యంతో ఏకంగా ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లను బరిలోకి దించిన ఇంగ్లీష్‌జట్టు రెండోరోజు పూర్తిగా తేలిపోయింది. పార్ట్‌టైమ్ స్పిన్నర్ జోరూట్ ఆజట్టుకు ప్రధాన బౌలర్‌గా మారాడు. యశస్విజైస్వాల్, శ్రీకర్‌భరత్‌ను ఔట్‌చేసాడు. మిగిలిన బౌలర్లు వికెట్లకోసం తీవ్రంగాశ్రమించారు. తామ్ హార్ట్లీ 25 ఓవర్లలో 131 పరుగులు సమర్పించుకున్నాడు. రెహాన్ అహ్మద్ 23 ఓవర్లలో 105 పరుగులు ఇచ్చాడు. ఓవర్‌నైట్ స్కోరు 119/1తో రెండో రోజు ఆటప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది.

వన్డే తరహాలో బ్యాటింగ్‌చేస్తున్న యశస్విజైస్వాల్ 80 పరుగులుచేసాడు. మరొక నాలుగు పరుగులు మాత్రమే జోడించి రూట్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు వెళ్లాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెఎల్ రాహుల్ ఆచితూచి ఆడాడు. క్రీజులో ఉన్నంతసేపూ గిల్ పేలవమైన ఫామ్ కొనసాగించాడు. 66 బంతుల్లో 23పరుగులుచేసి ఔట్ అయ్యాడు. తర్వాత రాహుల్,శ్రేయస్ అయ్యర్, ఇంగ్లండ్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. అయితే లంచ్‌నుంచి వచ్చిన కాసేపటికే భారత్‌కు మరోషాక్ తగిలింది. భారీషాట్‌కు యత్నించి అయ్యర్ 35 పరుగులకు ఔట్ అయ్యాడు. తర్వాత రవీంద్ర జడేజా వీలుచిక్కినపుడల్లా బౌండరీలు కొడుతూ స్కోరు బోర్డు పరుగులు పెట్టించాడు. టీబ్రేక్‌కంటే ముందే భారత్ ఇంగ్లండ్ స్కోరును దాటేసి ఆధిక్యంలోకి వచ్చింది. టీబ్రేక్‌కు ముందు రాహుల్ 86 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. భారత్ 309/5 తో నిలిచింది.

ఈస్థితిలో జాగ్రత్తగా బ్యాటింగ్‌చేసిన రవీంద్రజడేజా శ్రీకర్‌భరత్ 41తో కలిసి ఆధిక్యం మరింత పెంచాడు. ఈక్రమంలోనే జడ్డూభయ్యా అర్ధశతకం చేసాడు. స్వల్ప వ్యవధిలోనే భరత్, అశ్విన్ రనౌట్ కావడంతో భారత్ ఒకదశలో ఏడు వికెట్లనష్టానికి 358 పరుగులుచేసింది. ఇక జడేజాకు తోడయిన అక్షర్‌పటేల్ ఇంగ్లీష్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఇద్దరూ8వ వికెట్‌కు అజేయంగా 63 పరకుగులుజోడించారు.

దీనితో భారత్ రెండోరోజు ఆటముగిసేసమయానికి 421/7తో నిలిచింది. క్రీజులో రవీంద్రజడేజా 81, అక్షర్ పటేల్35 పరుగులతో ఉన్నారు. ప్రస్తుతం భారత్‌జట్టు 175 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్ హార్ట్లీ రెండు, జోరూట్ రెండు, జాక్ లీచ్‌ఒకటి, రెహాన్ అహ్మద్ ఒకటి వికెట్లుతీసారు.

## షోయబ్ మాలిక్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు!




**కరాచి:** పాకిస్థాన్‌మాజీ క్రికెటర్ షోయబ్‌మాలిక్ వివాదాల్లో చిక్కుకుంటున్నాడు. మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణలతో బంగ్లాదేశ్ ప్రీమియర్‌లీగ్ కాంట్రాక్టును నష్టపోయాడు. షోయబ్‌మాలిక్‌తో ఒప్పందాన్ని రద్దుచేసుకుంటున్నట్లు ఫ్రాంచైజీ ఫార్చ్యూన్ బరిషల్‌ప్రకటించింది. బంగ్లా లీగ్‌లో బరిషల్ ఫ్రాంచైజీ తరపున మాలిక్‌ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఖుల్నా రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో షోయబ్ మాలిక్ ఆటపై తీవ్ర విమర్శలు వచ్చాయి. స్పిన్ బౌలింగ్‌లో ఆతడు ఒకే ఓవర్‌లో మూడు నోబాల్స్ వేశాడు. దీనితో ఆతడు మ్యాచ్‌ఫిక్సింగ్‌తో ఇలాచేసి ఉంటాడనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. సాధారణంగా స్పిన్నర్లు నోబాల్స్ వేయడం చాలా అరుదుగా ఉంటుంది. కానీ ఒకే ఓవర్‌లోమూడు నోబాల్స్ వేయడం బంగ్లా ప్రీమియర్‌లీగ్‌లో కలకలం సృష్టించింది. నోబాల్స్ వివాదం నడుస్తున్న సమయంలో షోయబ్‌మాలిక్‌మెల్లగా జారుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో తప్పుకుంటున్నట్లు ప్రకటించి దుబాయ్‌కు వెళ్లిపోయాడని చెపుతున్నారు. మరోవైపు ఫార్చ్యూన్ ఆతడి కాంట్రాక్టును రద్దుచేసింది. షోయబ్ మాలిక్ ఆటపరంగానే కాకుండా వ్యక్తిగత నిర్ణయాలతోనూ విమర్శల పాలయ్యాడు. ఇటీవల మాలిక్ మూడో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సానియా మీర్జాను 2010లో ప్రేమించి పెళ్లిచేసుకున్న షోయబ్‌కు అప్పటికే రెండో వివాహం. తొలిభార్య ఆయేషా సిద్దికీతో విడాకుల తర్వాత సానియాను పెళ్లిచేసుకున్నాడు. ఇపుడు మళ్లీ పాక్‌ప్రముఖనటి సనాజావేద్‌ను మాలిక్ పెళ్లిచేసుకున్నాడు. ఆమెకు సైతం ఇది రెండో వివాహం కావడం గమనార్హం.




## వెస్టిండీస్ వుమన్ క్రికెటర్లకు ఫీజులు పెంపు!

**పోర్ట్ ఆఫ్ ప్రిన్స్:** వెస్టిండీస్‌క్రికెట్‌లో కొత్తశకం మొదలయింది. ఇకపై మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్‌ఫీజు చెల్లిస్తారు. శుక్రవారం వెస్టిండీస్‌క్రికెట్‌బోర్డు, వెస్టిండీస్‌ప్లేయర్లఅసోసియేషన్ చరిత్రాత్మక ఒపనపందంచేసుకున్నాయి. రానున్న నాలుగేళ్లలో ఇరువురికీ సమానంగా సొమ్ములు చెల్లించేందుకు వెస్టిండీస్ బోర్డు సిద్ధమైంది. 2023 అక్టోబరు ఒకటినుంచి 2027 సెప్టెంబరు 30వరకూ ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. జాతీయ అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడే మహిళా క్రికెటర్లకు ఇకపై సమాన ఫీజు చెల్లిస్తాం. కెప్టెన్లకు ఇతర సౌకర్యాలు కల్పిస్తాం. అంతర్జాతీయ వేదికలపై గెలిచిన ప్రైజ్‌మనీ, ప్రాంతీయ టోర్నీల్లో వచ్చిన నగదు బహుమతికి కూడా ఈ నియమం వర్తిస్తుంది. విండీస్ క్రికెట్‌లో ఇది చరిత్రాత్మకరోజు అని క్రికెట్‌పురోగతి దిశగా కీలకమైన అడుగు వేసామని, ఇకపై పురుష క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ఒకే ఫీజు అమలుచేస్తామని, విండీస్‌బోర్డు అధ్యక్షుడు కిశోర్ షాల్లో అన్నాడు. భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్‌బోర్డులు ఈక్వల్ పే రూల్‌ను అమలుచేస్తున్నాయి.



## సెమీస్‌లో జకోవిచ్‌కు షాక్

### ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ గెలుపు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరోసంచలనం నమోదయింది. ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌కు ఊహించని షాక్ తగిలింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో ఇటలీ కెరటం జన్నిక్ సిన్నర్ చేతిలో డిఫెండింగ్ ఛాంపియన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. మెల్‌బోర్న్ పార్కులో జరిగిన హోరాహోరీపోరులో ఇటలీ యువకెరటం జన్నిక్‌సిన్నర్ చేతిలో ఓటమి చెందాడు. 6-1, 6-2, 6-7 స్కోరుతో సిన్నర్ గెలుపొందాడు. దాంతో ఈగ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెర్బియా స్టార్ జైత్రయాత్రకు బ్రేక్‌పడింది. సిన్నర్ దెబ్బతో 2195 రోజుల తర్వాత జకో తొలి ఓటమి ఎదుర్కొన్నాడు. పదిసార్లు ఛాంపియన్ అయిన జకోవిచ్ ఆస్ట్రేలియన్ ఓ పెన్ ఆటగాడిగా 22 ఏళ్ల సిన్నర్ చరిత్ర సృష్టించాడు. రెండో సెమీఫైనల్ డానిల్ మెద్వెవేద్ అలెగ్జాండర్ జ్వెరేవ్‌లు తలపడతారు. ఈ మ్యాచ్ విజేతతో సిన్నర్ టైటిల్‌పోరులో తలపడతాడు. దాంతో ఈసారి కొత్త ఛాంపియన్‌ట్రోఫీ తీసుకోవడం ఖాయమయిపోయింది. ప్రతిష్టాత్మక డేవిస్‌కప్ టోర్నీలో కూడా సిన్నర్ జకోవిచ్‌కు ముచ్చెమటలు పట్టించాడు. అప్పుడుకూడా సెమీస్‌లోనే నంబర్‌వన్ నొవాక్ జకోవిచ్‌ను ఈస్టార్‌ప్లేయర్ ఓడించాడు. తద్వారా ఐటిపి ఫైనల్స్‌లో జకోచేతిలో ఎదురయిన ఓటమికి సిన్నర్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఫైనల్‌లో ఇటలీని విజేతగా నిలిపాడు. దాంతో నలభై ఏండ్ల తర్వాత ఇటలీ డేవిస్‌కప్ ఛాంపియన్‌గా అవతరించింది.

## సంతోషంతో కెవిన్ సింక్లెయిర్ గాల్లో పల్టీలు!



**బ్రిస్బేన్:** అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం మ్యాచ్ అంటే ఎవరికైనా స్పెషల్. బ్యాటర్ అయినా, బౌలర్ అయినా అందరికి మంచి ఉత్తేజం ఇస్తుంది. అర్ధసెంచరీ కొడితే హిటు. బౌలర్ అయితే వికెట్‌పడితే పట్టలేనంత సంతోషంతో ఉంటాడు. వెస్టిండీస్ బౌలర్లు అయితే తమదయిన స్టైల్‌లో సెలబ్రేట్ చేసుకుంటారు. తాజాగా కరీబియన్ యువ స్పిన్నర్ కెవిన్ సింక్లెయిర్ అచ్చం అదేచేసాడు. ఉస్మాన్ ఖవాజాను టెస్టుల్లో తొలివికెట్‌గా ఔట్‌చేసాడు. సంతోషంతో గాల్లో రెండు పల్టీలు కొటి సంబరాలుచేసుకున్నాడు. అర్థసెంచరీతో జోరుమీదున్న ఖవాజా 75 పరుగులవదనద కెవిన్ బౌలింగ్‌లో స్లిప్‌లో అలిక్ అథనాజే చేతికి చిక్కాడు. ఆక్షణం కెవిన్ గాల్లో తేలిపోయాడు.మైదానంలో పల్టీలు కొడుతూ సెలబ్రేట్‌చేసుకోవడం కెమేరాలో రికార్డయింది. ఆసీస్ గడ్డపై జరుగుతున్న తొలి టెస్టులో చిత్తుగా ఓడిన వెస్టిండీస్ రెండో టెస్టులో పోరాటంచేస్తోంది. రెండో ఇన్నింగ్స్‌లో విండీస్ ఓపెనర్లు క్రెగ్ బ్రాత్‌వైట్, నరైన్‌చందర్‌పాల్‌లు ఆచితూచి ఆడుతున్నారు. ఒకరు మూడు మరొకరు నాలుగుపరుగులేచేసారు. ప్రస్తుతం విండీస్ 35 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ ఆధిక్యానికి మరో 22 పరుగులమొందే తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసాడు. రెండోరోజు మూడో సెషన్‌లో 289 పరుగులవదనద నాథన్ లియాన్ తొమ్మిదవ ఇకెట్‌గా వెనుదిరగ్గానే ఆతడు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేస్తున్నట్లు తెలిపాడు. ఇంకా 14 ఓవర్ల ఆట ఉన్నందున రెండుమూడు వికెట్లుతీసి విండీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని కమిన్స్ ఆలోచన. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 311 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే.

# పన్నుపరిమితి ఐదు లక్షలకు పెంచాలన్న డిమాండ్

### కొత్తబడ్జెట్‌లో నిర్మలమ్మ తాయిలాలపై ఆశలు

**న్యూఢిల్లీ, జనవరి 26:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ 2024-25ను సమర్పించనున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్రం ఈ సారి మధ్యంతర బడ్జెట్‌పై ఆచితూచి వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించడంతో పాటు పన్ను ప్రయోజనాల రూపంలో కొంత ఉపశమనాన్ని ప్రకటించాలని ప్రజలు భావిస్తున్నారు. ద్రవ్యలోటు, ద్రవ్యోల్బణాన్ని ఎలా నియంత్రిస్తారు అనే దానిపై అందరి దృష్టి ఉంది. ఈ సారి బడ్జెట్‌లో వీటిపై నిర్ణయాలు తీసుకుంటే సామాన్యులకు మేలు జరుగుతుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు అవేంటో చూద్దాం. ప్రస్తుత పన్ను శ్లాబ్‌లో వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు రూ.3 లక్షల ప్రాథమిక మినహాయింపు పరిమితి ఉంది. దీని అర్థం ఈ పరిమితి కంటే తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయవలసిన అవసరం లేదు. రాబోయే బడ్జెట్‌లో ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని కేంద్రం రూ.5 లక్షలకు పెంచాలని కోరుతున్నారు. ప్రభుత్వం స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.50వేలనుంచి రూ.లక్ష వరకు రెట్టింపు చేయాలని పన్ను చెల్లింపుదారులు భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, పెరుగుతున్న జీవన వ్యయం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కోసం ప్రామాణిక మినహాయింపు పరిమితిని రెట్టింపు చేయాలని వాదన కూడా ఉంది. భారత్ తన ఆర్థిక లోటు లక్ష్యాన్ని 50.7 బేసిస్ పాయింట్ల మేర అంటే దాదాపు రూ.9.07 లక్షల కోట్లు తగ్గించుకోవచ్చని అంచనా. కేంద్ర ప్రభుత్వం మూలధన వ్యయాన్ని కొనసాగిస్తూ సంక్షేమ వ్యయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ఉపాధి, గృహనిర్మాణంపై దృష్టిపెట్టే అవకాశం ఉన్నట్లు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. అయితే ఈ సారి మధ్యంతర బడ్జెట్ కావడంతో ఈ మేరకు నిర్ణయాలపై కొంత సందిగ్ధం ఏర్పడనుందని కొందరు చెబుతున్నారు.




## 40శాతం వాటా సాధించిన బైజూస్ రంజన్..

**ముంబై, జనవరి 26:** బైజూస్‌కు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో పాటు చట్టపరమైన చర్యలు కంపెనీ విలువను మాత్రం వెనక పడింది. దీంతో వేల సంఖ్యలో ఉద్యోగులను కూడా తొలగించిన విషయంవిదితమే. కొన్ని నెలల కిందట ఉద్యోగుల వేతనాలు చెల్లించేందుకు వ్యవస్థాపకుడు ఏకంగా తన సొంత ఆస్తులను బ్యాంకుల్లో తాకట్టు పెట్టాల్సిన పరిస్థితికి కంపెనీ దిగజారింది. కంపెనీ వ్యాపారాన్ని నడిపించేందుకు అవసరమైన ఫండ్స్ లభించకపోవడంతో బైజూస్ అమాంతం పాతాళానికి తీసుకొచ్చాయి. కరోనా కాలంలో స్కూళ్ల మూతపడడం అల్లాడిపోతోంది. ఈ వారం కంపెనీ తన 2022 ఆర్థిక ఫలితాలను అత్యంత జాప్యం తర్వాత ప్రకటించింది. వేగంగా విస్తరించాలని, మార్కెట్ విలువను పెంచుకోవాలని చేసిన అడ్వర్టైజింగ్, ప్రమోషన్ ఖర్చులు కంపెనీ వద్ద ఉన్న నగదు నిల్వలను వేగంగా కరిగించేశాయి. ఇలాంటి క్రమంలోనే మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్‌గ్రూప్ చైర్మన్ రంజన్‌భాయ్ రంగంలోకి దిగారు. వివాదంలో ఉన్న యుఎస్ ఆధారిత డేవిడ్‌సన్ కెంప్‌నర్ కేపిటల్ మేనేజ్‌మెంట్ ఆకాష్ ఎడ్యుకేషన్‌లో కలిగి ఉన్న నాన్-పెర్ఫార్మింగ్ బాండ్‌లను కొనుగోలు చేయడానికి బైజూస్ 2023లో దాదాపు రూ.1,400 కోట్లు పెట్టుబడిగా పెట్టారు. ఈ పెట్టుబడి ద్వారా ఆకాష్ షేర్లలో రంజన్ భాయ్ 40 శాతం పెద్ద వ్యాపార అవకాశాన్ని కల్పించడంతో కంపెనీ విపరీతంగా కొత్త కొనుగోళ్లకు దిగింది. విదేశాలకు కూడా విస్తరించిన వేళ కంపెనీ లాభదాయకతను అందుకోవడంలో వాటాను పొందారు. ప్రస్తు తం బైజూస్ క్యాష్ కౌ అయిన ఆకాష్ కంపెనీలో కీలక వాటాదారుగా మారడం మణిపాల్ సంస్థకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. వాస్తవానికి 2021లో ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌ని బైజూస్‌కు చెందిన బైజు రవీంద్రన్ 950మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. కానీ ఇప్పుడు రంజన్ భాయ్‌తో 750 మిలియన్ డాలర్ల విలువ అంచనా విలువతో షేర్ల మార్పిడి జరిపారు. ప్రస్తుతం రంజన్‌భాయ్ ఆకాష్ ఇన్‌స్టిట్యూట్‌లో 40శాతం వాటాతో అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉన్నారు.




## వంటనూనె ధరలు తగ్గింపు దిశగా కేంద్రం..

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఉక్రెయిన్-రష్యా యుద్ధం తర్వాత పెరిగిన వంటనూనె ధరలు ఇప్పటికీ అధికంగానే కొనసాగుతున్నాయి. దేశ ప్రజలపై ధరల భారాన్ని తగ్గించేందుకు కేంద్రం రంగంలోకి దిగింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా కుక్కింగ్ ఆయిల్స్ రేట్ల తగ్గుదలకు అనుగుణంగా తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాలని భారత ప్రభుత్వం వంట నూనె తయారీ సంస్థలను ఆదేశించింది. అయితే ఇది వెంటనే సాధ్యం కాదని వంట నూనెల కంపెనీలు ప్రభుత్వానికి వెల్లడించినట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. ఆవాల పంట కోతలు ప్రారంభమయ్యే మార్చి వరకు చిల్లర ధరల తగ్గింపు సాధ్యం కాదని పరిశ్రమల నిర్వాహ కులు పేర్కొన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యధికంగా వెజిటబుల్ ఆయిల్స్ దిగుమతి చేసుకునే దేశం భారత్ కావడం విశేషం. శుద్ధి చేసిన సోయాబీన్ ఆయిల్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని గతేడాది జూన్‌లో 17.5శాతం నుంచి 12.5శాతానికి తగ్గించారు. ఇండియా ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటుంది. అర్జెంటీనా నుంచి సోయాబీన్‌తో సహా తక్కువమొత్తంలో క్రూడ్ సాఫ్ట్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుంది. అలాగే దేశం ఉక్రెయిన్, రష్యా నుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. సోయాబీన్, సన్‌ఫ్లవర్, పామాయిల్ వంటి నూనెలపై ఎంఆర్‌పిని అంతర్జాతీయంగా ధరలు తగ్గినంతగా తగ్గించలేదని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# వాణిజ్యం

## విద్యుత్ వాహన రంగంపైనే చైనా కంపెనీల ఫోకస్: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 26:** అంతర్జాతీయ వాణిజ్యంపై నియంత్రణలు లేకపోతే, చైనా వాహన తయారీ సంస్థలు ఇతర దేశాల వ్యాపారాన్ని పూర్తిగా కొల్లగొడతాయని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. పరోక్షంగా విద్యుత్ వాహన రంగంలో బివైడి వంటిచైనా సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు బివైడి ప్రణాళికలు రచిస్తున్న తరుణంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. టెస్లాతో పోలిస్తే బివైడి తక్కువ ధరకే విద్యుత్ కార్లను తీసుకొస్తోంది. గత త్రైమాసికంలో టెస్లాను అధిగమించి అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించిన సంస్థగా నిలిచింది. పోటీని తట్టుకునేందుకు టెస్లా భారీస్థాయిలో ధరల్ని తగ్గించినప్పటికీ, అగ్రస్థానాన్ని నిలబెట్టుకోలేకపోయింది. చైనా కార్ల కంపెనీలు ఆ దేశం వెలువల మంచి విజయాన్ని అందుకుంటాయని అనలిస్టులతో జరిగిన సమావేశంలో మస్క్ అన్నారు. అంతర్జాతీయంగా వాణిజ్య నియంత్రణలు లేకపోతే ప్రపంచవ్యాప్తంగా ఇతర కంపెనీల వ్యాపారాన్ని అవి పూర్తిగా కొల్లగొడతాయని అభిప్రాయపడ్డారు. ఇతర సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునేందుకు ఇప్పటికీ తమకు ఎలాంటి అవకాశాలు కనిపించడం లేదని మస్క్ అన్నారు. తమ సూపర్‌ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ఇతర కంపెనీలతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తిస్థాయి సెల్ఫ్ డ్రైవింగ్ టెక్నాలజీని సైతం ఆఫర్ చేయడానికి సుముఖంగా ఉన్నామన్నారు. తమకు మాత్రమే ప్రత్యేకమైన ఇతర సాంకేతికతల లైసెన్స్ ఇవ్వడానికీ వెనుకాడబోమని స్పష్టం చేశారు. స్వచ్ఛ ఇంధన విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కావాల్సిన సహకారం అందిస్తామన్నారు. టెస్లా కార్లకు చైనాలో క్రమంలో గిరాకీ క్షీణిస్తోంది. నాయకులు, అధికారులు ఈ కార్లను వాడడంపై ప్రభుత్వం ఆంక్షలు విధించడమే అందుకు కారణం. ఫలితంగా టెస్లా పలు దఫాల్లో ధరల్ని గణనీయంగా తగ్గించింది. అయినప్పటికీ బివైడి నుంచి ఎదురవుతున్న పోటీని మాత్రం అధిగమించలేకపోయింది. ఐరోపా దేశాల్లోనూ ధరల్ని కుదించాల్సి వచ్చింది.




## లక్ష అమ్మకాలు దాటిన 'మారుతి ఫ్రాంక్స్'

**ముంబై, జనవరి 26:** దేశీయ దిగ్గజ ఆటోమొబైల్ తయారీ కంపెనీ మారుతి సుజుకి ఇండియా తన ఫ్రాంక్స్ మోడల్ అమ్మకాలలో కీలక మైలు రాయికి చేరుకుంది. ఫ్రాంక్‌మోడల్ విడుదల చేసిన 10 నెలల కాలంలో రికార్డు స్థాయిలో దాదాపు ఒక లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను నమోదు చేసినట్లు తాజాగా ప్రకటించింది. ఈ మోడల్‌ను కంపెనీ ఏప్రిల్ 24, 2023న ఇండియా మార్కెట్లోకి విడుదల చేసింది. కేవలం 10నెలల్లో లక్ష కంటే ఎక్కువ అమ్మకాలను జరిపి ఇండస్ట్రీ రికార్డుగా నిలిచిందని అధికారులు తెలిపారు. సెమీ కండక్టర్ కొరత ఉన్నప్పటికీ కూడా కస్టమర్లకు సమయానికి డెలివరీ చేశామని, ఈ మోడల్ కస్టమర్లలో ఎక్కువగా 35యేళ్ల లోపు వారే ఎక్కువగా ఉన్నారని కంపెనీ తెలిపింది. ఫ్రాంక్ ప్రస్తుతం ఎస్‌యువి మార్కెట్లో 12శాతం వాటాను కలిగిఉంది. ప్రారంభంలో మార్కెట్ వాటా 17 ఉండగా, ఇది 30 శాతానికి చేరుకుంది. ఇప్పటి వరకు కంపెనీ దాదాపు 9వేల యూనిట్ల ఫ్రాంక్ మోడళ్లను లాటిన్ అమెరికన్, ఆఫ్రికన్ మార్కెట్లకు ఎగుమతి చేసింది. అలాగే బాలెనో మోడల్‌అమ్మకాలు కూడా ఐదు శాతానికిపైగా పెరిగాయని అధికారులు పేర్కొన్నారు.




## అదానీపై హిండెన్‌బర్గ్ ఆరోపణలకు యేడాది

**ముంబై, జనవరి 26:** అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతోందంటూ అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి యేడాది గడిచింది. దేశ స్టాక్ మార్కెట్‌లో తీవ్ర కుదుపునకు కారణమైన ఈ ఉదంతంతో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు భారీ పతనాన్ని చవిచూశాయి. పదింటిలో ఇప్పటికీ ఏడు సంస్థల షేర్లు మునుపటితో పోలిస్తే దిగువనే ట్రేడవుతున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల డేటా ప్రకారం, హిండెన్‌బర్గ్ ఆరోపణలకు ముందు రూ.19.23 లక్షలకోట్ల వద్ద అదానీ గ్రూప్ మార్కెట్ విలువ రికార్డు గరిష్టానికి చేరింది. 2024 జనవరి 24న స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి ఈ విలువ రూ.14.52 లక్షల కోట్లుగా ఉంది. అంటే గరిష్టం నుంచి ఇంకా 24 శాతం పుంజుకోవాల్సి ఉంది. అదానీ గ్రూప్‌లోని మొత్తం పది నమోదిత సంస్థల్లో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ పవర్, అంబుజా సిమెంట్స్ షేర్ల ధరలు మాత్రమే మునుపటి స్థాయికి చేరాయి. గత యేడాది వ్యవధిలో అదానీ పవర్ 89శాతం, అదానీ పోర్ట్స్ 47శాతం, అంబుజా సిమెంట్స్ షేర్లు 5శాతం రాణించాయి. మిగిలిన కంపెనీల షేర్లన్నీ ఇంకా దిగువ స్థాయిల్లోనే ట్రేడవుతున్నాయి. 2024 జనవరి 24 ముగింపు ధరలను పరిగణనలోకి తీసుకుంటే అదానీ టోటల్ గ్యాస్ షేర్లు 74శాతం, అదానీ విల్మర్ 38శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 15శాతంచ అదానీ గ్రీన్ ఎనర్జీ 14శాతం, ఎన్‌డిటివి 6శాతం, ఎసిసి 4శాతం మేర పుంజుకోవాల్సి ఉంది. హిండెన్‌బర్గ్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన అదానీ గ్రూప్, ఇన్వెస్టర్లలో విశ్వాసం నింపడం కోసం పలు చర్యలు చేపట్టింది. రుణ వాయిదాలను ముందస్తుగానే చెల్లించింది. కొత్తగా నిధులను సమీకరించుకుంది. మరోవైపు హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబి దర్యాప్తు, ఆరోపణలపై ఇతర సంస్థల విచారణ అవసరం లేదంటూ ఇటీవల సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల వంటి పరిణామాలూ షేర్లు కనిష్టాల నుంచి పుంజుకోవడానికి దోహదం చేశాయి. హిండెన్‌బర్గ్ ఆరోపణలు గత యేడది వ్యవధిలో తమని మరింత దృఢంగా మార్చాయని అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఈ అనుభవం తమకు విలువైన పాఠాలు నేర్పిందని తాజాగా ఒక నివేదిక పేర్కొన్నారు. సాధారణంగా షార్ట్ సెల్లర్ల ఆరోపణలు కేవలం ఫైనాన్షియల్ మార్కెట్లకు మాత్రమే పరిమితమవుతాయన్నారు. కానీ అదానీ గ్రూపుపై వచ్చినవి మాత్రం రాజకీయ రంగు కూడా పులుముకున్నాయని ఆరోపించారు. నిరాధార ఆరోపణల వల్ల వేలాదిమంది రిటైల్ ఇన్వెస్టర్లు నష్టపోవడం తనను తీవ్రంగా బాధించిందని గౌతమ్ అదానీ అన్నారు. తమపై ఆరోపణలు గుప్పించిన వారి ప్రణాళికలు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేదన్నారు. లేదంటే దేశంలో చాలా కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, విద్యుత్ ప్రాజెక్టులపై పెను ప్రభావం ఉండేదని వ్యాఖ్యానించారు. ఇలాంటి దాడులు తమకు కొత్త కాదని, ఇకపై ఆగుతాయన్న భ్రమలోనూ లేమని చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526.?RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *responsible for selection of news under the PRBAct. Regd.: No.H/SD/337/12-14